పేజీలు :12
వెల :5/-

# మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com

మన మీడియా - మన సమాజం


N 24 NEWS | AWJA NEWS | MEDIA TODAY

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 69 బుధవారం 10-6-2026 పేజీలు 12 వెల 5/-

# మహిళల రాజ్యమిది

**ప్రభుత్వ సరఫరా వ్యవస్థలన్నీ ఆడబిడ్డల చేతికే!**
**కోటిమంది మహిళల్ని కోటీశ్వరులను చేస్తాం**
**పంట మార్పిడిపై ఆడబిడ్డలే అవగాహన కల్పించాలి**
**మహిళలతో పెట్టుకున్నోడు అధికారంలో ఉండలేడు**
**మహిళకు ఓటు హక్కు ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమే**
**మహిళకు తొలి అవకాశం ఇచ్చింది కాంగ్రెస్ పార్టీయే**
**మహిళా శక్తి సభలో ముఖ్యమంత్రి రేవంత్ వ్యాఖ్యలు**
**553 బస్సులు మహిళా సంఘాలకు అందజేత**



**హైదరాబాద్ సిటీ, జూన్ 9**
కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేసేంత వరకు తమ ప్రభుత్వం విశ్రమించేది లేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. మహిళలు ఏది కోరుకున్నా నెరవేర్చడానికి సోదరుడిగా ముఖ్యమంత్రి హోదాలో ఉన్నానని తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రతీ లోక్‌సభ నియోజకవర్గానికి వస్తానని, మహిళలంతా తమకు అనువైన వ్యాపార ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ సరఫరా వ్యవస్థ మొత్తాన్ని మహిళలకు అప్పగిస్తామని ప్రకటించారు. వాటిల్లో పాగా వేసిన దళారులు, కమీషన్ ఏజెంట్లు, తెలంగాణ వ్యతిరేక శక్తులను ఏరివేస్తామని చెప్పారు. స్వయం సహాయక బృందాలకు 553 ఆర్టీసీ బస్సులు అప్పగింత సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో మంగళవారం మహిళాశక్తి సభ నిర్వహించారు. మంత్రులు సీతక్క, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు. భారీ వర్షం మధ్య జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ, ఎవరెన్ని అడ్డు పుల్లలు వేసినా ఇప్పటి వరకు స్వశక్తి సంఘాలకు 61 వేల కోట్ల బ్యాంకు లింకేజీ ఇచ్చామని చెప్పారు. మహిళల రుణాలకు సంబంధించి సున్నా వడ్డీ పథకం అమల్లో భాగంగా రూ.2 వేల కోట్లు వడ్డీ కింద ప్రభుత్వం చెల్లించిందన్నారు. జీరో వడ్డీ రుణ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచామని చెప్పారు. వడ్ల కొనుగోలును మహిళా సంఘాలు విజయవంతం చేశాయని, ఇప్పుడు పంట మార్పిడిని ప్రోత్సహించే బాధ్యత కూడా మహిళలే తీసుకోవాలని పిలుపునిచ్చారు. కందులు, పప్పులు, మినుములు, ఇతర పప్పు ధాన్యాల పంటల అవసరంపై రైతు వేదికలు కేంద్రంగా రైతుల్ని చైతన్యపరచాలని కోరారు. అందుకు అవసరమైన నిధులను మహిళా సంఘాలకు ఇస్తామన్నారు. మహిళలకు సున్నా వడ్డీ పథకం కింద ఇవ్వాల్సిన రూ.4 వేల కోట్లను గత ప్రభుత్వం పెండింగ్‌లో పెడితే మహిళలంతా కర్రుగాల్చి వాత పెట్టారని, దాంతో కేసీఆర్ అధికారం పోయి ఫామ్ హౌస్‌లో పడుకున్నారని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. రాష్ట్ర మహిళలు పైసా చెల్లించాల్సిన పనిలేకుండా ప్రయాణం చేస్తుంటే కొంతమంది నేతలు విషం కక్కుతూ ఆటో డ్రైవర్లను రెచ్చగొడుతున్నారని అన్నారు. ఉచిత బస్సులపై ధర్నా చేసే వాళ్లను అక్కలంతా జుట్టు పట్టుకొని కొట్టే పరిస్థితి వచ్చిందని, రెచ్చగొట్టిన నాయులు తేలుకుట్టిన దొంగల మంచం కింద దాచుకున్నారని విమర్శించారు. భారత్‌కు స్వాతంత్ర్యం రాగానే మహిళలకు ఓటు హక్కు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని చెప్పారు. రాష్ట్రపతిగా, ముఖ్యమంత్రిగా, ప్రధాన న్యాయమూర్తిగా, పార్టీ అధ్యక్షుడులుగా మొదట మహిళకు అవకాశం కల్పించింది కాంగ్రెసేనని అన్నారు. కేంద్రంలో ప్రస్తుతం అధికారంలో ఉన్న పార్టీలో ఒక్క మహిళనైనా అధ్యక్షురాలిగా నియమించారా? అని ప్రశ్నించారు. కనీసం ఆ ఆలోచన వచ్చిందా? అని అడిగారు. రాష్ట్రంలో పదేళ్లు అధికారంలో ఉన్న పార్టీ అయిదేళ్లు క్యాబినెట్లో మహిళకు అవకాశం ఇవ్వలేదన్నారు. తమ ప్రభుత్వం ఏర్పడిన మొదటి రోజే కొండాసురేఖ, సీతక్కలను మంత్రులు చేశామని గుర్తు చేశారు. నేడు సర్పంచిగా, మున్సిపల్ చైర్మన్‌గా, మేయర్‌గా స్థానిక సంస్థల్లో 50 శాతం మహిళలు రాణిస్తున్నారంటే రాజీవ్ గాంధీ రిజర్వేషన్ ఇవ్వడం వల్లే సాధ్యం అయ్యిందన్నారు. చట్టసభల్లో ఎమ్మెల్యేలుగా, ఎంపీలుగా మహిళలు రాణించడానికి 2013 లోనే సోనియాగాంధీ రాజ్యసభలో బిల్లు ఆమోదింపజేశారని గుర్తు చేశారు. మహిళా పొదుపు సంఘాలు పీవీ నర్సింహారావు హయాంలో మొదలు అయ్యాయని, ఆ సంఘాలే ఎదుగుతూ రాష్ట్రంలో 67 లక్షల మంది మహిళలు వివిధ సంస్థల కింద ఎదుగుతున్నారన్నారు. సెర్ప్, మెప్మాలను కలిపి, కోటి మంది మహిళలతో వాటిని మరింత అభివృద్ధి చేస్తామన్నారు. కోటి మందిమహిళలకు గత ఏడాది పాలపిట్ట చీరలు ఇచ్చామని, ఈసారి చిలకపచ్చ చీరలిస్తామని తెలిపారు. గతంలో బతుకమ్మ చీరలని ఇస్తే ఏనాడైనా కట్టుకున్నారా? అని ప్రశ్నించారు. ఉచిత బస్సు వల్ల పాఠశాలల్లో ఆడపిల్లల డ్రాప్‌అవుట్స్ తగ్గాయని తెలిపారు. రాష్ట్రంలో 8 వేల మహిళా శక్తి భవనాలతో పాటు జిల్లా మహిళ శక్తి భవనాలను కార్పొరేట్ ఆఫీసులకు పోటీపడే విధంగా నిర్మించబోతున్నట్లు చెప్పారు. హైటెక్ సిటీ పక్కన రూ.వెయ్యి కోట్ల భూమిని మహిళా సంఘాలకు ఇచ్చామని, 106 స్టాల్స్ ద్వారా రాష్ట్రంలో మహిళల ఉత్పత్తులను ప్రపంచానికి ప్రదర్శిస్తున్నారని తెలిపారు. ఆస్తి ఏది ఉన్నా ఆడబిడ్డల పేరు మీద ఉండేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. "పొదుపు సంఘాల్లో ఆడబిడ్డలతో పాటు సభ్యుడుగా వరుణదేవుడు చేరిండు. ఎల్ నినో ఉంది వానలు రావన్నారు. మంచి కార్యక్రమాన్ని పసుపు కుంకుమలతో ప్రారంభించి ఆడబిడ్డలు టెంకాయ కొట్టగానే, సీతక్క జెండా ఊపగానే బస్సుల కదలికతో పాటు కుంభవర్షం కురిసింది. వరుణ దేవుడి కటాక్షం లభించింది" అని సీఎం చమత్కరించారు. మహిళల ఆశీర్వాదంతో 2034 వరకు ప్రభుత్వాన్ని నడిపిస్తామని, మూడు వేల బస్సులకు మహిళలను యజమానులను చేస్తామని ముఖ్యమంత్రి చెప్పారు. "మూడు వేల బస్సులను ఆర్టీసీలో పెట్టుకోవడానికి మంత్రి పొన్నం ప్రభాకర్ సమ్మతిస్తారా? ఆయన చప్పట్లు కొట్టడం లేదు" అని రవాణా మంత్రిని చూసి ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. దాంతో వేదిక మీద ఉన్న పొన్నం లేని చప్పట్లు కొట్టారు. మండల, గ్రామ సమాఖ్యలు బస్సులను కొనుకుంటే ఆర్టీసీలో కిరాయికి పెట్టించే బాధ్యత తనదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. "మీకు ఎవ్వరూ అడ్డం వచ్చినా ఆర్టీసీ బస్సుతో తొక్కుకుంటా పొండి, ఆడబిడ్డలతో పెట్టుకున్నోడు ఎవ్వడూ బాగుపడలేదు" అన్నారు.

# పుష్కర ప్రధాని..

**నెహ్రూ 12 ఏళ్ల రికార్డును అధిగమించిన మోదీ**



**న్యూఢిల్లీ, జూన్ 9:**
నరేంద్ర మోదీ భారత ప్రధానిగా పగ్గాలు చేపట్టి బుధవారంతో 12 ఏళ్లు పూర్తవుతున్నాయి. అలాగే అత్యధిక కాలం ప్రధానిగా కొనసాగిన అరుదైన రికార్డును కూడా ఆయన సొంతం చేసుకోనున్నారు. ఇప్పటివరకు ఈ రికార్డు నెహ్రూ పేరు మీద ఉంది. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చాక జరిగిన తొలి ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచాక 1952 మే 13న ఆయన ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. 1964 మే 27న మరణించేదాకా 4,398 రోజులపాటు నిరంతరాయంగా ఆ పదవిలో కొనసాగారు. కాంగ్రెసేతర పార్టీ తరఫున రెండు సార్లు పూర్తికాలపు ప్రధానిగా (పదేళ్లు) పనిచేసి రికార్డు సాధించిన మోదీ.. ఎన్నికైన ప్రధానిగా నెహ్రూ రికార్డును అధిగమించనున్నారు. 2014 మే 26న ప్రధాని పగ్గాలు చేపట్టిన ఆయన.. బుధవారంతో ఆ పదవిలో నిరాటంకంగా 4,399 రోజులు పూర్తిచేసుకోనున్నారు. తద్వారా దీర్ఘకాలం ప్రధానిగా కొనసాగిన అరుదైన రికార్డును సొంతం చేసుకోనున్నారు.

**ప్రధాని ఆధ్వర్యంలో నేడు ఎన్‌డీఏ భేటీ**
కేంద్రంలో తన సారథ్యంలో ఎన్‌డీఏ ప్రభుత్వం ఏర్పడి 12 ఏళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా ప్రధాని మోదీ అధ్యక్షతన ఢిల్లీలో బుధవారం ఎన్‌డీఏ కీలక సమావేశం జరుగనుంది. 22 ఎన్‌డీఏ పాలిత రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ముఖ్యమంత్రులు, ఉపముఖ్య మంత్రులు, ఎన్‌డీఏ భాగస్వామ్యపక్షాల నేతలు, బీజేపీ సీనియర్ నేతలు దీనికి హాజరు కానున్నారు. ప్రధానంగా ప్రభుత్వ పథకాలు, భారత ఆర్థిక వ్యవస్థ, చమురు, వంటగ్యాస్ ధరలు, కేంద్రప్రభుత్వ వికసిత్ భారత్ రోడ్‌మ్యాప్‌పై సమీక్షిస్తారు. రాజకీయంగా ఇది కీలక సమావేశం కానుందని విశ్లేషకులు అంటున్నారు. ఎన్‌డీఏ భేటీ తర్వాత ప్రధాని నీతి ఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశంలో పాల్గొంటారు. కాగా.. కేంద్ర క్యాబినెట్ పునర్వ్యవస్థీకరణ, బీజేపీలో సంస్థాగత మార్పులు త్వరలోనే జరుగుతాయని ప్రచారం జరుగుతోంది. ఎన్‌డీఏ, నీతి ఆయోగ్ సమావేశాలు ముగిసినా ఢిల్లీలోనే ఉండాలని కేంద్ర మంత్రులకు ఆదేశాలు అందినట్లు తెలుస్తోంది. 12 ఏళ్లలో తన ప్రభుత్వ విజయాలు, చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు, మహిళా సాధికారత, మౌలిక వసతుల కల్పన, మధ్యతరగతికి పన్ను మినహాయింపుల గురించి మంగళవారం ప్రధాని 'ఎక్స్'లో వివరించారు. భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మలచాలన్న లక్ష్యాన్ని సాధించడంలో భాగంగా.. 'సేవ.. సత్పరిపాలన.. పురోగమనం'పై ప్రత్యేక దృష్టితో తమ ప్రయాణం కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. అభివృద్ధి, సాంస్కృతిక వారసత్వ పరిరక్షణ మధ్య సమతుల్యం సాధిస్తూ సాగుతున్నామన్నారు. ప్రధానంగా వివిధ సంక్షేమ పథకాల కింద 81 కోట్ల మంది ఉచిత రేషన్ అందిస్తున్నామని చెప్పారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పీఎంఏవై) కింద పేదలకు 4 కోట్లకుపైగా ఇళ్లు నిర్మించామన్నారు.

# ఈ జడ్జీలు.. దేశాన్ని దెబ్బతీస్తున్నారు


**హెచ్-1బీ వీసా ఫీజు పెంపును కొట్టివేయడంపై ట్రంప్**



**వాషింగ్టన్, జూన్ 9:**
హెచ్–1బీ వీసా ఫీజును లక్ష డాలర్లకు పెంచడం చట్టవిరుద్ధమంటూ, ఆ నిర్ణయాన్ని కొట్టేస్తూ యూఎస్ ఫెడరల్ కోర్టు ఇచ్చిన తీర్పును అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీవ్రంగా విమర్శించారు. ఇలాంటి చర్యలు దేశాన్ని తీవ్రంగా దెబ్బతీస్తున్నాయని ఆయన మండిపడ్డారు. "ఈ న్యాయమూర్తులు నిజంగా మాకు చాలా కష్టాలు తెచ్చిపెడుతున్నారు. దేశాన్ని తీవ్రంగా దెబ్బతీస్తున్నారు. ఇది నిజంగా పిచ్చితనం" అని ఆయన వ్యాఖ్యానించారు. అయితే.. కోర్టు తీర్పుతో తాము తగ్గేది లేదని వైట్‌హౌస్ యంత్రాంగం స్పష్టం చేస్తోంది. హెచ్1బీ వీసా ఫీజు పెంపును కొట్టేస్తూ కోర్టు ఇచ్చిన ఈ తీర్పును అప్పిలేట్ కోర్టులో సవాల్ చేస్తామని అమెరికా అధ్యక్ష భవన అధికార ప్రతినిధి టేలర్ రోగర్స్ తెలిపారు. హెచ్1బీ వీసా ఫీజును లక్ష డాలర్లకు పెంచేస్తూ ట్రంప్ తీసుకున్న నిర్ణయం చట్టవిరుద్ధమంటూ కోర్టు కొట్టేయడంపై అమెరికా చట్టసభల సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. వారిలో కొందరు రిపబ్లికన్ సభ్యులు కూడా ఉండడం గమనార్హం. అయితే, వారి ఆందోళన హెచ్1బీ వీసాలను ఎక్కువగా పొందే ఐటీ రంగం గురించి కాదు. వీసా ఫీజు పెంపు కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సంరక్షణ కార్యకర్తలు, ఉపాధ్యాయుల కొరత ఏర్పడుతుందని వారు పేర్కొంటున్నారు. కోర్టు తీర్పును పలు ప్రవాస భారతీయ సంఘాలు, సంస్థలు కూడా స్వాగతించాయి. వీసా ఇంటర్వ్యూల కోసం చెల్లించే 185 డాలర్లకు అదనంగా 750 డాలర్లు చెల్లించిన వారికి.. వీసా ఇంటర్వ్యూలను పదిరోజుల్లోనే నిర్వహించేందుకు ట్రంప్ సర్కారు సిద్ధమైంది. జూలై 1 నుంచి డిసెంబరు 31 నడుమ దీన్ని పైలట్ ప్రోగ్రామ్ కింద ఎంపిక చేసిన ఎంబసీలు, కాన్సులేట్లలో నిర్వహించనున్నారు. ఏయే ఎంబసీల్లో ఈ ప్రీమియం సేవ అందుబాటులోకి వచ్చేదీ జూలై 1కి ముందు వెల్లడిస్తారు.

# యూనిట్ రూ.1.50 కే!

**ఆక్వా రైతులందరికీ విద్యుత్ రాయితీ**
**ముఖ్యమంత్రి చంద్రబాబు ఆమోదం**
**ఒకట్రెండు రోజుల్లో ఉత్తర్వులు!**
**ప్రభుత్వంపై రూ.1,100 కోట్ల భారం**
**జగన్ హయాంలో ఈ సబ్సిడీకి తిలోదకాలు**
**ఆక్వా, నాన్ ఆక్వాగా విభజన**
**నాన్ ఆక్వాజోన్‌లో యూనిట్ ధర 3.85**
**30 వేల కరెంటు బిల్లు 80-90 వేలకు చేరిన వైనం**
**సీఎం తాజా నిర్ణయంతో రైతులకు ఉపశమనం**





**కైకలూరు, జూన్ 9**
కష్టకాలంలో ఉన్న ఆక్వా రైతులను ఆదుకునేందుకు.. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీని అమలు చేసేందుకు కూటమి ప్రభుత్వం మరో నిర్ణయం తీసుకుంది. అధికారంలోకి వస్తే ఆక్వా రంగానికి జోన్‌తో నిమిత్తం లేకుండా యూనిట్ విద్యుత్ రూ.1.50కే అందిస్తామన్న హామీ అమలుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆమోదముద్ర వేశారు. రైతులందరికీ దీనిని అమలు చేస్తారు. ఒకట్రెండు రోజుల్లో ఉత్తర్వులు జారీకానున్నాయి. దీనివల్ల ప్రభుత్వంపై రూ.1100 కోట్ల భారం పడనుంది. రాష్ట్ర విభజన అనంతరం టీడీపీ ప్రభుత్వం ఆక్వా రైతులను ఆదుకునేందుకు యూనిట్ విద్యుత్‌ను రూ.1.50కే అందించింది. తర్వాత వచ్చిన జగన్ ప్రభుత్వం దీనిని తుంగలో తొక్కింది. ఆక్వా, నాన్ ఆక్వా జోన్‌లుగా విడదీసి పది ఎకరాలలోపు ఉన్న రైతులకు మాత్రమే సబ్సిడీ వర్తించేలా చేసింది. నాన్ ఆక్వా జోన్‌లో ఉన్న రైతులు యూనిట్‌కు రూ.3.85 చెల్లించాల్సి వచ్చేది. రూ.30 వేలు వచ్చే కరెంటు బిల్లు.. రూ.80–.90 వేలకు చేరింది. ఉచితంగా ఇచ్చే విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను సైతం గత ప్రభుత్వం ఎత్తివేసింది. తాజాగా అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో ఇప్పటికే అనేక రకాలుగా ఆక్వా రంగం ఒడిదొడుకులను ఎదుర్కొంటోంది. ఓ వైపు మేతల ధరలు పెరగడం, మరోవైపు నాణ్యమైన సీడ్ దొరక్కపోవడం.. కౌంటు దశకు చేరుకున్న రొయ్యల ధరల పతనం ..ఇలాంటి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇటీవల విజయవాడలో వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు, ఫిషరీస్ కమిషనర్ రాంశంకర్ నాయక్, ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్.. రైతు సంఘాలు, రైతులు, మేతల కంపెనీల యజమానులతో సమావేశం నిర్వహించారు. సబ్సిడీపై యూనిట్ విద్యుత్ రూ.1.50కు ఇచ్చేందుకు ప్రభుత్వం ఈ సందర్భంగా ఆమోదం తెలిపింది. ఆక్వా, నాన్ ఆక్వా జోన్ పరిధి లేకుండా ఆక్వా రంగం మొత్తాన్నీ ఆక్వా జోన్‌లోకి తీసుకుని 12 వేల అదనపు కనెక్షన్లకు కూడా రూ.1.50కే యూనిట్ విద్యుత్‌ను అందించాలని నిర్ణయించారు. రెండ్రోజుల క్రితమే సీఎం చంద్రబాబు ఆమోదముద్ర వేశారు. దీనిపై రైతులు హర్షం వ్యక్తంచేస్తున్నారు. 2 లక్షల మంది రైతులకు రూ.కోట్లలో ఖర్చు తగ్గుతుందని అంటున్నారు. ఇప్పటికే నాణ్యమైన విద్యుత్‌ను అందించేందుకు గ్రామాల్లో ప్రభుత్వం నూతన విద్యుత్ సబ్‌స్టేషన్లను నిర్మిస్తున్నారు. అవి పూర్తయితే మరింత నాణ్యమైన విద్యుత్ సరఫరాకు వీలవుతుంది. కైకలూరు మండలం గోపవరంలో 220/33 కేవీ సబ్‌స్టేషన్‌ను రూ.32 కోట్లతో నిర్మిస్తున్నారు. మరో నెల రోజుల్లో పనులు పూర్తయి విద్యుత్ సరఫరా అయ్యేలా చర్యలు తీసుకుంటున్నారు.

# మమత నివాసంలో సీఐడీ తనిఖీలు..

**అభిషేక్ బెనర్జీ ఆఫీసులో కూడా..**



కోల్‌కతా, జూన్ 9: ఎమ్మెల్యేల ఫోర్జరీ సంతకాల కేసు దర్యాప్తులో భాగంగా పశ్చిమ బెంగాల్ సీఐడీ పోలీసులు ఆ రాష్ట్ర మాజీ సీఎం, తృణమూల్ కాంగ్రెస్ అధినాయకురాలు మమతా బెనర్జీ నివాసంలో మంగళవారం తనిఖీలు జరిపారు. ఆ సమయంలో మమత.. నివాసంలో లేరు. ఇండియా కూటమి సమావేశానికి హాజరుకావటం కోసం సోమవారం ఢిల్లీకి వెళ్లిన మమత, ఆమె మేనల్లుడు అభిషేక్ బెనర్జీ అక్కడి నుంచి తిరిగి రాకముందే ఈ తనిఖీలు జరగటం గమనార్హం. కోల్‌కతాలోని కాళీఘాట్‌లో ఉన్న మమత నివాసంలోనే తృణమూల్ ప్రధాన కార్యాలయం కొనసాగుతోంది. స్థానిక పోలీసులతో కలిసి సీఐడీ బృందం ఉదయం అక్కడికి చేరుకున్నట్లు తెలియగానే తృణమూల్ నేతలు, కొందరు ఎమ్మెల్యేలు తరలివచ్చారు. కార్యాలయంలో ఉన్న భద్రతా సిబ్బందితో కలిసి సీఐడీ బృందాన్ని అడ్డుకున్నారు. పార్టీ ఎంపీ, న్యాయవాది కల్యాణ్ బెనర్జీ పోలీసులతో వాగ్వాదానికి దిగారు. ఇదంతా సీఎం సువేందు అధికారి ప్రతీకార రాజకీయాలని, మమత లేనప్పుడు తనిఖీలు ఎలా చేస్తారని నిలదీశారు. మధ్యాహ్నం సీఐడీ మరోసారి భారీగా పోలీసు బలగాలతో వచ్చింది. ఈసారి కూడా వారిని అడ్డుకునే ప్రయత్నాలు జరిగినా.. పోలీసుల హెచ్చరికతో తృణమూల్ శ్రేణులు వెనక్కి తగ్గారు. దీంతో సీఐడీ బృందం ఆ నివాసం, కార్యాలయం ఆవరణలోకి ప్రవేశించి తనిఖీలు జరిపింది. ఇదే సమయంలో కోల్‌కతాలోనే మరో ప్రాంతంలో ఉన్న అభిషేక్ బెనర్జీ కార్యాలయంలో కూడా మరో సీఐడీ బృందం తనిఖీలు చేపట్టింది. ఫోర్జరీ సంతకాల కేసులో అభిషేక్ బెనర్జీకి ఇప్పటికే నోటీసులు జారీ చేశామని, ఆయన ఇచ్చిన వివరణ నేపథ్యంలోనే ఈ తనిఖీలు జరిపినట్లుగా సీఐడీ అధికారులు వెల్లడించారు. మంగళవారం సాయంత్రం 5 గంటలకు తమ ఎదుట హాజరుకావాలని అభిషేక్‌కు మరోసారి నోటీసులు జారీ చేశారు. ఆయనకు ఇది మూడో నోటీసు. ఇంతకుముందు నోటీసులు ఇచ్చినప్పుడు.. ఆరోగ్య కారణాలు, కోల్‌కతా హైకోర్టు ఎదుట కేసు విచారణ పెండింగ్‌లో ఉందని చెప్పి హాజరుకాలేదు. ఇటీవల ముగిసిన అసెంబ్లీ ఎన్నికల అనంతరం.. పార్టీ శాసనసభాపక్ష నేతగా సీనియర్ ఎమ్మెల్యే సోవన్‌దేబ్ చటోపాధ్యాయ పేరును ఖరారు చేస్తూ స్పీకర్‌కు తృణమూల్ కాంగ్రెస్ ఒక లేఖ పంపింది. అయితే, ఈ లేఖ మీద ఉన్న తమ సంతకాలు తాము చేసినవి కావని, వాటిని ఫోర్జరీ చేశారంటూ పలువురు ఎమ్మెల్యేలు ఆరోపించారు. పార్టీ నిర్ణయాన్ని కాదని, మమత పార్టీ నుంచి బహిష్కరించిన ఎమ్మెల్యే రితబ్రత బెనర్జీని శాసనసభాపక్ష నేతగా ఎన్నుకున్నారు. మొత్తం 80 మంది ఎమ్మెల్యేల్లో 58 మంది రితబ్రతకు మద్దతు తెలిపారు. స్పీకర్ కూడా ఆయననే తృణమూల్ శాసనసభాపక్ష నేతగా గుర్తించారు. సంతకాలు ఫోర్జరీ చేశారన్న ఎమ్మెల్యేల ఆరోపణలపై సీఐడీ దర్యాప్తు ప్రారంభించింది.

# తెలంగాణ ప్రజలకు అండ

**- తెలంగాణ రక్షణ సేన జెండా -గద్వాలలో ఘనంగా (తెలంగాణ రక్షణ సేన) టిఆర్ఎస్ పార్టీ జెండాం ఆవిష్కరణ...**

**-ముఖ్యఅతిథిగా హాజరై టిఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించిన టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర పరిశీలకుడు ఆర్.వి.ఆర్.ప్రసాద్**

**- (తెలంగాణ రక్షణ సేన) టిఆర్ఎస్ పార్టీ గద్వాల జిల్లా ఇంచార్జి గొంగళ్ళ రంజిత్ కుమార్**



**జోగులాంబ గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి (జూన్ 9)** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని తెలంగాణ రక్షణ సేన పార్టీ జెండా పండుగ సందర్భంగా గద్వాల నియోజకవర్గంలోని తెలంగాణ రక్షణ సేన జెండా పండుగను పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రక్షణ టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర పరిశీలకుడు ఆర్.వి.ఆర్ ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై గద్వాలలో ఏర్పాటుచేసిన టిఆర్ఎస్ పార్టీ జెండాను టిఆర్ఎస్ పార్టీ జోగులాంబ గద్వాల జిల్లా ఇంచార్జి గొంగళ్ళ రంజిత్ కుమార్ తో కలిసి ఆవిష్కరించారు టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర పరిశీలకుడు ఆర్. వి.ఆర్.ప్రసాద్ కి గొంగళ్ళ రంజిత్ కుమార్ పుష్పగుచ్ఛం అందజేసి పార్టీ నాయకులతో కలిసి ఘన స్వాగతం పలికారు. అనంతరం మహానీయులు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, మహాత్మ జ్యోతిరావు పూలే, ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర పరిశీలకుడు ఆర్.వి.ఆర్ ప్రసాద్ మాట్లాడుతూ కల్వకుంట్ల కవిత తెలంగాణ రక్షణ సేన పార్టీ అధికారంలోకి రాగానే విద్య వైద్యం, ఉపాధి అనేక హామీలను నెరవేర్చేందుకు టిఆర్ఎస్ పార్టీ ముందుంటుందని, స్వచ్ఛమైన ఆత్మహత్యలు లేని తెలంగాణ ను చూడాలని, సామాజిక న్యాయమే లక్ష్యంగా అన్ని వర్గాల ప్రజలకు ప్రతి ఒక్కరికి ఆకాంక్ష ప్రతి ఫలాలు అందేందుకు కలకుంట్ల కవిత కృషి చేస్తారని అన్నారు. గద్వాల జిల్లా ఇంచార్జి గొంగళ్ళ రంజిత్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ ప్రజల కోసం, తెలంగాణ అస్తిత్వం కోసం, కొట్లాడి సాధించుకున్న తెలంగాణ అమరవీరులు ఉద్యమకారుల ఆశయాలు నెరవేర్చే ఉద్యమ పార్టీగా తెలంగాణ రక్షణ సేన పార్టీ ఏర్పాటు అయిందని అన్నారు సామాజిక తెలంగాణనే లక్ష్యంగా (తెలంగాణ రక్షణ సేన) టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రశ్నించే గొంతుగా ఉద్యమ పాటిగా టిఆర్ఎస్ పార్టీ ముందుండి సమస్యలపై కొట్లాడుతుందని, టిఆర్ఎస్ పార్టీ చీఫ్ కల్వకుంట్ల కవిత ప్రకటించిన పాంచజన్యంలో విద్య,వైద్యం ఉపాధి, వ్యవసాయం సామాజిక తెలంగాణకై రాబోయే రోజుల్లో తెలంగాణ రక్షణ సేనకు ప్రజలు బ్రహ్మరథం పడతారని, తెలంగాణ రక్షణ సేన పార్టీ జెండా అట్టడుగు వర్గాల ప్రజలకు గుండెల్లో ఉంటుందని, అన్నారు ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ పేద వర్గాలు యువత, రైతుల కోసం, సామాజిక తెలంగాణ కోసం టిఆర్ఎస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందనరూ.ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన టిఆర్ఎస్ పార్టీ నాయకులు గద్వాల జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, మల్దకల్,గట్టు మండలాల అధ్యక్షులు విష్ణు,బలరాం నాయుడు, పార్టీ సీనియర్ నాయకులు వెంకట్రాములు, అడవి రావులచెరువు గ్రామ సర్పంచ్ కృష్ణ, ఉప సర్పంచ్ గుండన్న,గోపాల్,మీసాల కిష్టన్న,ఆశన్న,నేతన్న,అడవి ఆంజనేయులు, మల్దకల్, మునెప్ప, కార్తీక్,ఇంతియాజ్, నాగరాజు,వీరన్న,గోపాల్,ప్రేమ్ రాజు,దయాకర్, రాము రామాంజి, అంజి, గొర్ల తిమ్మప్ప,మహాలింగప్ప, ఆంజనేయులు, అన్ని మండలాల ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ / మీడియా టుడే,జూన్ 9, 2026:** ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ప్రభుత్వం చేపట్టిన నిర్మాణాభివృద్ధి పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని బెల్లంపల్లి పట్టణంలో రాంనగర్ ప్రాంతంలో చేపట్టిన పట్టణ ప్రాథమిక పాఠశాల నిర్మాణ పనులను ఆకస్మికంగా తనిఖీ చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ అనేక కార్యక్రమాలు చేపడుతుందని, సకల సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అల్పాహారం, మధ్యాహ్న భోజనం పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. బెల్లంపల్లి మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి భోజనశాల నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. నియోజకవర్గానికి ఒకటి చొప్పున మంజూరైన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల లో భాగంగా బెల్లంపల్లిలో చేపట్టిన పాఠశాల పనులను పరిశీలించారు. కన్నెపల్లి మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి వార్డులు, మందుల నిల్వలు, పరిసరాలను పరిశీలించారు. వైద్య రంగాన్ని అభివృద్ధి చేస్తూ ప్రజలకు మెరుగైన, వేగవంతమైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుం టుందని తెలిపారు. ఆసు పత్రికి వచ్చే ప్రజలతో మర్యాదగా వ్యవహరించాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయ పాలన పాటించాలని తెలిపారు. వర్షాకాలం సమీపిస్తున్నందున అంటు వ్యాధులు ప్రబలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు వివరించాలని తెలిపారు. మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి పాఠశాలలో కొనసాగుతున్న భోజనశాల, ప్రహరీ గోడ నిర్మాణ పనులను పరిశీలించి పనులు వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం నెన్నెల మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి భోజనశాల, అదనపు గదుల నిర్మాణాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు, గర్భిణులకు పెట్టే భోజనం కలుషితానికి తావు లేకుండా చూడాలి

**పిల్లలకు చిన్నప్పటి నుంచే పరిశుభ్రత పై అవగాహన కల్పించాలి - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**




**వనపర్తి జిల్లా తేది: 9-6-2026** అంగన్వాడీ కేంద్రాల్లో చిన్న పిల్లలు, గర్భిణులు భోజనం చేస్తారని అందువల్ల అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు వారి భోజనం విషయంలో పరిశు భ్రతలు పాటించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మంగళవారం ఐ.డి. ఒ సి సమావేశ మందిరంలో ప్రపంచ ఆహార భద్రత శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, సూపర్వడిజర్లు, సి.డి.పి. ఒ లు పాల్గొనగా నవీన్ ఆహార భద్రత, పరిశుభ్రత పై శిక్షణ ఇచ్చారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో పరిశుభ్రతలు పాటించాలని, వంట చేసే ఆయాలు పరిశుభ్రంగా ఉండడం, చేతులు బాగా కడుక్కుని వంట సామానులు, ఆహార పదార్థాలు ముట్టుకోవడం వంటివి చేయాలని సూచించారు. కూరగాయలు బాగా కడిగిన అనంతరం వాటిని వాడటం, పాత్రలు సబ్బుతో కడిగి వేడి నీళ్లతో శుభ్రం చేసుకోవడం, స్టోర్ రూమ్ కు మంచి గాలి, వెలుతురు ఉండే విధంగా చూసుకోవడం వంటి జాగ్రత్తలు పాటించాలని సూచించారు. సరిగ్గా ఉడకని చికెన్ ఒక గర్భిణి తింటే గర్భిణితో పాటు కడుపులో ఉన్న శిశువు సైతం అనారోగ్యానికి గురవుతుందని ఉదాహరణగా చెప్పారు. అదేవిధంగా చిన్న పిల్లలు తినేటప్పుడు చేతులు శుబ్రంగా కడుక్కోవడం వంటి విషయాలు చిన్నప్పటి నుంచే నేర్పించాలని చెప్పారు. జిల్లా సంక్షేమ అధికారి సుధారాణి, జిల్లా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ కరుణాకర్, డి.సి.పి.ఓ రాంబాబు, సి.డి.పి. ఒ లు, సూపర్వైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.జిల్లా పౌర సంబంధాల అధికారి వనపర్తి ద్వారా జారీ

# ధన్నారం గ్రామం చారిత్రాత్మక నిర్ణయం

**మద్యపాన నిషేధంతో సామాజిక మార్పుకు నాంది**

**ధన్నారం ఆదర్శాన్ని అనుసరించాలి.. గ్రామాభివృద్ధికి ప్రజల ఐక్యతే బలం**

**వికారాబాద్ మీడియా టుడే జూన్ 9:-**

వికారాబాద్ మున్సిపాలిటీ 2వ వార్డు పరిధిలోని ధన్నారం గ్రామ ప్రజలు సమాజ శ్రేయస్సు, యువత భవిష్యత్తు మరియు కుటుంబాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని తీసుకున్న సంపూర్ణ మద్యపాన నిషేధ నిర్ణయం అభినందనీయమైనదిగా నిలిచింది. గ్రామ సభలో ఏకగ్రీవంగా తీర్మానం చేసి, గ్రామంలో మద్యం, గుట్కా మరియు ఇతర మత్తు పదార్థాల అమ్మకాలు, కొనుగోళ్లు, వినియోగాన్ని పూర్తిగా నిషేధించడం ద్వారా ధన్నారం గ్రామ ప్రజలు సమాజానికి ఆదర్శప్రాయమైన సందేశాన్ని అందించారు.మత్తు పదార్థాల వల్ల అనేక కుటుంబాలు ఆర్థిక, సామాజిక సమస్యలను ఎదుర్కొంటున్నాయి. ముఖ్యంగా యువత చెడు అలవాట్లకు బానిసై తమ భవిష్యత్తును కోల్పోతున్న పరిస్థితుల్లో, ధన్నారం గ్రామ ప్రజలు తీసుకున్న ఈ నిర్ణయం గ్రామాభివృద్ధికి ఒక కీలక మైలురాయిగా నిలవనుంది. గ్రామంలో శాంతి భద్రతలు మెరుగుపడటంతో పాటు కుటుంబాల్లో సంతోషం, ఆరోగ్యం మరియు ఆర్థిక స్థిరత్వం పెరిగే అవకాశాలు ఉన్నాయి.గ్రామ ప్రజలంతా కలిసి ప్రత్యేకంగా “మద్య నిషేధ అమలు కమిటీ”ని ఏర్పాటు చేసి, నిబంధనల అమలుపై 24 గంటల పర్యవేక్షణ చేపట్టడం వారి సామాజిక బాధ్యతను చాటుతోంది. గ్రామ అభివృద్ధి కోసం ప్రజలు ఐక్యంగా ముందుకు వస్తే ఎలాంటి మార్పునైనా సాధించవచ్చని ధన్నారం గ్రామం నిరూపించింది. ధన్నారం గ్రామం చూపిన ఈ మార్గాన్ని ఇతర గ్రామాల ప్రజలు, యువజన సంఘాలు, మహిళా సంఘాలు, ప్రజాప్రతినిధులు మరియు సామాజిక సంస్థలు ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఉంది. గ్రామాల్లో మద్యపానం, గుట్కా మరియు ఇతర మత్తు పదార్థాల వినియోగాన్ని అరికట్టేందుకు ప్రజలే ముందుకు వచ్చి సామూహిక నిర్ణయాలు తీసుకున్నప్పుడే ఆరోగ్యవంతమైన, అభివృద్ధి చెందిన సమాజ నిర్మాణం సాధ్యమవుతుంది .ప్రతి గ్రామం ధన్నారం గ్రామం మాదిరిగా సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చి మత్తు పదార్థాల నిర్మూలనకు కృషి చేస్తే, యువతకు ఉజ్వల భవిష్యత్తు, కుటుంబాలకు సంతోషకరమైన జీవనం, గ్రామాలకు సుస్థిర అభివృద్ధి సాధ్యమవుతుందని పలువురు సామాజికవేత్తలు అభిప్రాయపడుతున్నారు. ధన్నారం గ్రామ ప్రజల ఈ చారిత్రాత్మక నిర్ణయం రాష్ట్రవ్యాప్తంగా ఆదర్శంగా నిలిచి మరెన్నో గ్రామాలకు స్ఫూర్తినివ్వాలని ఆకాంక్షిస్తున్నారు.



## పట్వారి తులసిని సన్మానించిన ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి

**మీడియా టుడే ప్రతినిధి**



**నిజామాబాద్ జిల్లా జూన్ 9 :** ఆర్మూర్ పట్టణంలో సామాజిక సేవకులు జాతీయ అవార్డు గ్రహీత పట్వారి తులసి కుమార్ ఇటీవల మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ చేతుల మీదుగా జాతీయ అవార్డు పర్యావరణ మిత్ర అవార్డు అందుకున్న సందర్భంగా ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి వారి నివాసంలో పట్వారీ తులసి ని శాలువ తో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి మాట్లాడుతూ పట్వారి తులసి సేవలు అత్యున్నత జాతీయ పురస్కారం అందుకోవడం జిల్లా కి గర్వకారణమని ఇతని సేవలు, జీవన విధానం నేటి యువతరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. వారికి ఎల్లప్పుడూ పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు.

## గోదాములు, మిల్లుల వద్ద వరి ధాన్యాన్ని ఎలాంటి ఆలస్యం లేకుండా త్వరగా అన్‌లోడ్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి( జూన్ 9) రమేష్ రెడ్డి** వనపర్తి జిల్లా కలెక్టర్ శ్రీరంగాపురం మండలం పరిధిలోని లక్ష్మి వారహి ఇండస్ట్రీ, పెబ్బేరు పరిధిలో రాధాకృష్ణ ఇండస్ట్రీస్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయా మిల్లుల గోదాముల వద్ద ధాన్యం అన్‌లోడింగ్ ప్రక్రియను ఆయన స్వయంగా పరిశీలించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గోదాములు, మిల్లుల వద్ద వరి ధాన్యాన్ని ఎలాంటి ఆలస్యం లేకుండా త్వరగా అన్‌లోడ్ చేసుకోవాలని ఆదేశించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని మిల్లుల్లో వేగంగా దించుకోవాలని స్పష్టం చేశారు. లారీలలో ఉన్న ధాన్యం పై టార్పాలిన్లు కప్పి ఉంచాలన్నారు.మిల్లుల వద్ద లారీలను ఎక్కువ సమయం వేచి ఉంచకుండా తగ్గించేందుకు గాను హమాలీల (కార్మికుల) సంఖ్యను పెంచుకోవాలని మిల్లర్లకు చెప్పారు. మిల్లుకు వచ్చిన ధాన్యం లారీలను ఎప్పటికప్పుడు అన్‌లోడ్ చేస్తూ రోజువారీ అన్లోడ్ సామర్థ్యాన్ని పెంచాలని, ఎక్కడా లారీలు ఎక్కువ సమయం వేచి ఉండకుండా చూడాలని అధికారులను, మిల్లర్లను ఆదేశించారు. ఇంకా ధాన్యం నిల్వ చేయడానికి గోదాములను సిద్ధం చేయాలని పౌర సరఫరాల అధికారికి సూచించారు.

**జిల్లా పౌర సరఫరాల అధికారి కాశీ విశ్వనాథ్, రెవెన్యూ అధికారులు, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు**

**నియంత్రణ లేని ఫీజుల్లో వసూలు..**

**ప్రవేట్ పాఠశాల యజమాన్యాల వైట్ కలర్ దోపిడి..**

**సమర్పించేందుకు (ఫీజుల చెల్లింపుకు) సిద్ధం కానున్న విద్యార్థుల తల్లిదండ్రులు..**

**గతంలో కరువైన అధికారుల పర్యవేక్షణ..**

**ఈసారైనా పోషకులపై అధికారుల కరుణ ఉంటుందా..?**

**ప్రభుత్వం ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి**



వేసవి కాలం ముగియనున్న నేపథ్యంలో ఈ నెల 15వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలు పున :ప్రారంభం కానున్నాయి.. అన్ని దానాల కన్నా విద్యా దానం గొప్పది అని అంటుంటారు..కానీ ఈ రోజుల్లో మనం పరిశీలించినట్లయితే విద్య అనేది చాలా ఖరీదైనదిగా మారింది..ప్రభుత్వం ఎన్ని పాఠశాలలను ఏర్పాటు చేసిన చాలామంది ప్రైవేట్ పాఠశాలల వైపే మొగ్గు చూపుతున్నారు..ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన బోధకులు ఉన్న అన్ని రకాల వసతులు సమకూర్చుతున్న కూడా ప్రైవేట్ పాఠశాలల ఉచ్చులో విద్యార్థుల తల్లిదండ్రులు పడుతున్నారు.. ఇందులో ప్రభుత్వ ఉద్యోగులు కూడా ఉండడం గమనించాల్సిన అంశం..నర్సరీ నుండి వేళ్ళలో ఫీజులు ఉన్నా కూడా మరు మాట్లాడకుండా ఫీజులు దర్జాగా ప్రవేట్ పాఠశాలలు వసూలు చేస్తున్నాయి.. అసలు ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం ప్రైవేటు పాఠశాలలు ఏ తరగతికి ఎంత మొత్తంలో ఫీజులు వసూలు చేయాలి .. వాటన్నిటిని తూచా తప్పకుండా పాటిస్తున్నాయా..? లేదా అనేది పర్యవేక్షించాల్సిన విద్యాశాఖ అధికారులు చేష్టలూడి చూస్తున్నారు..ఈసారైనా అధికారుల పర్యవేక్షణ ఉంటుందా. .?గతంలో ప్రైవేట్ పాఠశాల ల ఫీజుల వసూళ్లపై విద్యా శాఖ అధికారుల నియంత్రణ మరియు పర్యవేక్షణ అనేది ఎన్నడు ఉన్నట్టుగా కనిపించలేదు. .ఈసారైనా సంబంధిత శాఖ అధికారులు ఆ పద్ధతికి స్వస్తి పలికి జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల వసూలు పై నియంత్రణ కలిగి ఉంటారా..?లేక గతంలో మాదిరి మాకెందుకులే అని నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తారా..?అసలు ఎందుకు విద్యాశాఖ అధికారులు ప్రైవేట్ పాఠశాలల ఫీజు వసూళ్లపై కొరడా జులిపించడం లేదు వారికే తెలియాలి..ఇకనైనా ప్రైవేట్ పాఠశాలలు అడ్డగోలుగా వసూలు చేస్తున్న ఫీజుల ను విద్యాశాఖ అధికారులు నియంత్రించాలని అందుకోసం ప్రభుత్వం ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని జిల్లా వ్యాప్తంగా ప్రజలు కోరుతున్నారు..

## అంకాపూర్ లో మహావిష్ణు యజ్ఞంలో పాల్గొన్న కవులు



**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూన్ 9 :**
ఆర్మూర్ మండలంలోని అంకాపూర్ వైదిక ధ్యానయోగ ఆశ్రమంలో జేష్ఠ అధికమాసం సందర్భంగా ఆశ్రమ వ్యవస్థాపకులు, వేద పండితులు, వైదిక పురోహితులు, నిత్యాగ్నిహోత్రులు ఆచార్య శ్రీధరానంద భారతి స్వామి, ఆచార్య వేద పునీతానంద భారతి స్వామి ఆధ్వర్యంలో సమస్త మానవాళి శ్రేయస్సు, లోక కళ్యాణం ఆధ్యాత్మిక ప్రశాంతత కోసం గాయత్రీ, మృత్యుంజయ మహా మంత్ర సహిత శ్రీ విష్ణు యజ్ఞం వైదిక విష్ణు సూక్తం 14 రోజుల పర్యంతంలో భాగంగా మంగళవారం 9వ రోజు విష్ణు యజ్ఞాన్ని ఘనంగా నిర్వహించారు. యజ్ఞానంతరం సామూహికంగా విష్ణు సహస్రనామ పారాయణం చేశారు. ధార్మికులను ఉద్దేశించి ఆచార్య శ్రీధరానంద భారతి స్వామి ప్రవచనం చేస్తూ యజ్ఞ కార్యంలో పాల్గొనడం వలన భౌతిక సుఖాలు, మానసిక ప్రశాంతత, ఆధ్యాత్మిక ఉన్నతి లభిస్తాయి. కుటుంబంలో శాంతి, సంపద ఆరోగ్యం భగవదనుగ్రహం ద్వారా వ్యాపారంలో విజయం, అడ్డంకులు తొలగిపోవడం, మానసిక ప్రశాంతత లభిస్తుంది. వాతావరణం శుద్ధి అవుతుంది. ఒత్తిడి, ఆందోళనలు తగ్గి శారీరక, మానసిక రుగ్మతలు తొలగిపోతాయి. సకల దుష్టశక్తుల నుండి, ప్రతికూల ఆలోచనల నుండి పరిపూర్ణమైన రక్షణ లభిస్తుంది. గత, వర్తమాన కర్మల ప్రభావం తగ్గి అంతిమంగా మోక్షం లభించే మార్గం సుగమవుతుందని అన్నారు. ఈ మహా యజ్ఞంలో ఇందూరు జిల్లా కేంద్రానికి చెందిన తెలంగాణ రచయితల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, ప్రముఖ కవులు ఘనపురం లావణ్య దేవేందర్ దంపతులు, వైదిక పురోహితులు తిరుమల శ్రీనివాస్ ఆర్య ఆర్ష కవి కంకణాల రాజేశ్వర్ ప్రముఖ కవి,భీంగల్ అంకాపూర్ కు చెందిన బద్దం నరెడ్ల రాజూభాయి నర్సారెడ్డి దంపతులు, మారా నడిపి భాజన్న, పుష్ప క్రాంతి కుమార్ దంపతులు మాజీ సర్పంచ్ అంకాపూర్ సల్ల రాజవ్వ, శిడ్డేటి చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఆదిలాబాద్ జిల్లాల రాష్ట్ర డిజిపి సివి ఆనంద్ పర్యటన

**-భాద్యతలు చెపట్టిన తోలిసారి జిల్లాకు డిజిపి**

**- జిల్లా పోలీసు శాఖ పనితిరుపై సమీక్ష**



**మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాలాబాద్ జూన్09**
భాధ్యతలు చెపట్టిన మొట్ట మొదటి సారిగా ఆదిలాబాద్ జిల్లాలో రాష్ట్ర డిజిపి సివి ఆనంద్ అదిలాలాబాద్ జిల్లాలో బుదవారం పర్యటన చేయానున్నారు. ఈ సందర్భంగా జిల్లా. పోలీసు శాఖా భారి బందోబస్త్ ఎర్పాటు చెశారు. డిజిపి పర్యాటన వరాల ప్రకారం ఉదయం 9:30 గంటలకు జిల్లా పోలీస్ అధికారులతో క్రైమ్ రివ్యూ సమావేశం. నిర్వాహిస్తారు. 11:30 గంటల వరకు. 11:30 గంటలకు ఏ ఆర్ హెడ్ క్వార్టర్స్ ఎం టి సెక్షన్ లో నూతనంగా హైడ్రాలిక్స్ ప్రారంభం చేష్టారు. 11:40 గంటలకు చిల్డ్రన్ పార్క్ ప్రారంభం, పోలీసు ఫ్యామిలీ క్వార్టర్స్. 11:45 గంటలకు ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ప్రారంభం, డిపిఓ కార్యాలయం ఎదురుగా. 12 గంటలకు కలెక్టర్ చౌరస్తా నందు ట్రాఫిక్ సిగ్నల్స్ ప్రారంభం. 12:05 గంటలకు గుడిహత్నూర్ మండలం తోషం గ్రామం కి బయల్దేరి, ప్రజా పాలనలో భాగంగా నిర్వహించే గ్రామసభ లో పాల్గొననున్నారు. తోషం గ్రామంలో అరైవ్ అలైవ్ కార్యక్రమం. యువతకు హెల్మెట్స్, వాలీబాల్ కిట్లు పంపిణీ. డ్రైవింగ్ లైసెన్స్ మేళా లో యువతకి లర్నింగ్ లైసెన్స్ అందజేత. రానున్న వర్షాకాలం దృష్ట్యా జిల్లా విపత్తు నిర్వహణ కు సంబంధించిన నూతన పరికరాల అందజేత. మహిళలకు ముగ్గుల పోటీలు. ప్రజలకు కంటి వైద్య పరీక్షలు, కంటి అద్దాల అందజేత. ప్రమాదాలు జరిగిన సందర్భంలో అత్యవసర పరిస్థితుల్లో జరిపే సిపిఆర్ పై శిక్షణ. ఆటో డ్రైవర్లకు ప్రథమ చికిత్స కిట్స్ అందజేత. మధ్యాహ్నం 1:10 గంటలకు తిరిగి ఆదిలాబాద్ హెడ్ క్వార్టర్స్ మీడియా సమావేశం రాష్ట్ర డిజిపి గారిది. 1:30 గంటలకు స్థానిక పోలీస్ ఏఆర్ హెడ్ క్వార్టర్స్ సమావేశ మందిరం నందు మీడియా సమావేశం నిర్వాహిస్తారు.

## మహిళలకు ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం :సర్పంచ్ దున్నా శ్రీనివాస్



**నడిగూడెం, జూన్ 10(మీడియా టుడే)-:**
తెలంగాణ రాష్ట్రంలో మహిళలు ఆర్థికంగా బలోపేతం చేసేందుకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని సర్పంచ్ దున్నా శ్రీనివాస్ అన్నారు. మంగళవారం నడిగూడెం మండల కేంద్రం నుండి హైదరాబాదు పరేడు గ్రౌండ్ లో జరిగే సీఎం సభకు మహిళా సమైక్య సభ్యులతో బయలు దేరుతున్న బస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళా సమాఖ్య సభ్యులకు రాష్ట్రంలో 533 బస్సులను పంపిణీ చేస్తుందని అన్నారు. మహిళా సంఘాలకు పెట్రోల్ బంకులను కేటాయించడం ద్వారా వారిని వ్యాపారంగలో రాణించాలని మహిళలను శక్తిమంతులుగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఒక మహిళగా నియోజకవర్గంలో మహిళల సమస్యల పట్ల వెంటనే స్పందిస్తూ వారి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని తెలిపారు. సభకు తరలిన వారిలో ఏపీఎం దుర్గాప్రసాద్,సిసీ శ్రీనివాసరావు,వివోలు,మహిళా సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు..

# అర్హులైన ప్రతి పేదవానికీ ఇందిరమ్మ ఇళ్లు అందిస్తాం

**ప్రత్యామ్నాయ పంటలపై దుష్టి సారించాలి - పేదల పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది**


**ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, 09(మీడియా టుడే)**
పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 66 మంది కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులకు 66,07,656 రూపాయల చెక్కులను స్థానిక నాయకులతో కలిసి పంపిణీ చేసిన ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ముందుగా చెక్కుల పంపిణీ కార్యక్రమానికి విచ్చేసిన ప్రభుత్వ విప్ విజయరమణ రావు కి స్థానిక తహసీల్దార్ రాముడు పుష్పగుచ్చతో స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ విజయరమణ రావు మాట్లాడుతూ..గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల కాలంలో పేదలకు ఇళ్లు ఇవ్వకుండా తీవ్రంగా మోసం చేశారని మండిపడ్డారు. ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ సర్కార్ ఒకే సంవత్సరంలో రాష్ట్ర వ్యాప్తంగా 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి పేద ప్రజల సొంతింటి కలను నెరవేరుస్తున్నదని అన్నారు. ఇందులో భాగంగా ప్రతి నియోజకవర్గానికి మొదటి విడతలో 3,500 ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేసిందని జూన్ చివరి నాటికి రెండో విడత కింద అదనంగా 2,000 ఇళ్లను ఇవ్వడానికి ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన వెల్లడించారు. గ్రామాల్లో జనాభాను బట్టి అర్హులైన పేదలను గుర్తించి ఇళ్లు కేటాయిస్తామని హామీ ఇచ్చారు.? మృగశిర కార్తె ప్రారంభమైనందున రైతులు ఆలస్యం చేయకుండా నార్లు పోసుకోవాలని. తక్కువ రోజుల్లో (105 రోజుల్లో) చేతికొచ్చే వరి రకాలను ఎంచుకోవాలని కోరారు. ఆలస్యమైతే దిగుబడి తగ్గే అవకాశం ఉందన్నారు. వరికి ప్రత్యామ్నాయంగా పత్తి, మొక్కజొన్న, కందులు సాగు చేసే రైతులకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని. వీటికి పూర్తి స్థాయిలో మద్దతు ధర కల్పిస్తామని ప్రభుత్వ విప్ విజయరమణ రావు రైతులకు భరోసా ఇచ్చారు. ధాన్యం కొనుగోలు కేంద్ర ప్రభుత్వం మొండి చేయి చూయించిందని రాష్ట్ర ప్రభుత్వానికి భారమైన రైతులకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. ప్రభుత్వం చేస్తున్న పనులను చూసి ప్రతిపక్ష నాయకులు ఓర్వలేక తప్పుడు ప్రచారాలు చేస్తూ పబ్బం గడుపుతున్నారు. అలాంటి వాళ్లకు ప్రజలే తగిన గుణపాఠం చెప్తారన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రాముడు, ఎంపీడీవో దివ్య దర్శన్, మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రన్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు సదయ్య, మాజీ జెడ్పిటిసి లంక సదయ్య, పలు గ్రామాల సర్పంచులు, నాయకులు కార్యకర్తలు మహిళలు అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.ఐ.ఆర్- 2002 ఓటర్ల మ్యాపింగ్‌ను విజయవంతం చేయలీ

**- జిల్లా కలెక్టర్ రాజర్షిషా**



**మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాలాబాద్ జూన్09**
ఓటర్ల మ్యాపింగ్‌లో జిల్లా ప్రజలందరూ భాగస్వాములై విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. మంగళవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో తన ఓటును ఎస్.ఐ.ఆర్ 2002 ఎలక్టోరల్ రోల్‌కు బీఎల్ఓ, ఎంఆర్ఓల సమక్షంలో ఆయన విజయవంతంగా మ్యాపింగ్ చేసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గత 2002 నాటి ఎస్.ఐ.ఆర్ సమయానికి తనకు ఓటు లేనందున, అప్పట్లో బీహార్‌లో ఉన్న తన తండ్రి గారి ఓటు వివరాలను కేంద్ర ఎన్నికల సంఘం వెబ్‌సైట్ ఒశేవతీం.వఙఱ.స్త్రశీఙ.ఱఅ లోని 'సెర్చ్ బై ఇలెక్టర్ నేమ్' ద్వారా కేవలం ఐదు ప్రాథమిక వివరాలు నమోదు చేసి సులభంగా సేకరించానని, అనంతరం బీఎల్ఓ యాప్‌లో మ్యాపింగ్ పూర్తి చేశానని వివరించారు. ఇది అత్యంత సరళమైన ప్రక్రియ అని, ఒకవేళ తెలంగాణ పరిధిలోనే పాత ఓటు ఉండి ఉంటే ceo. telangana. gov.in వెబ్‌సైట్ ద్వారా కూడా పాత ఎస్.ఐ.ఆర్ 2002 వివ రాలను తెలుసుకోవచ్చని సూచిం చారు. ముఖ్యంగా ఆదిలాబాద్ టౌన్, మావల ఓటర్లు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకో వాలన్నారు. మ్యాపింగ్ ప్రక్రియకు జూన్ 24 వరకు గడువు ఉందని, ఆ తర్వాత జూన్ 25 నుండి బీఎల్ఓలు ఇంటింటికీ వచ్చి ఎన్యుమరేషన్ ఫారమ్స్ ఇచ్చే ప్రక్రియ ప్రారం భిస్తారని తెలిపారు. కాబట్టి, కాలపరిమితి గల ఈ ముఖ్యమైన ఓటర్ల మ్యాపింగ్‌లో జిల్లా ప్రజలం దరూ భాగస్వాములై విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ తహసిల్దార్ శ్రీనివాస్, ఆర్ ఐ యజ్ఞేందర్, బిఎల్ఓ నివేదిత, తదితరులు పాల్గొన్నారు.

# గీతంలో 'తల్లి పేరిట మొక్క'

**మొక్కలు నాటిన గీతం ఉన్నతాధికారులు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు**




**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, జూన్ 9 :**
దేశవ్యాప్త 'తల్లి పేరిట ఒక మొక్క' (ఏక్ పేడ్ మా కే నామ్) చొరవలో భాగంగా, హైదరా బాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యా లయం మంగళవారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించిన ఈ ప్రచారం, పర్యావరణ సుస్థిరత, జీవావరణ స్పృహను ప్రోత్సహిస్తూ, తమ తల్లుల గౌరవార్థం ఒక మొక్కను నాటమని పౌరులను ప్రోత్సహిస్తోంది. విశ్వవిద్యాలయ ఉన్నతాధికారులు- (గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఆతిథ్య విభాగం-క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్) వివిధ గీతం స్కూళ్ల అధిపతులు, విభాగాధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని, ప్రాంగణంలో మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణతో పాటు పచ్చని, ఆరోగ్యకరమైన భవిష్యత్తును సృష్టించడం పట్ల గీతం యొక్క నిబద్ధతను ఈ చొరవ పునరుద్ఘాటించింది. వాతావరణ మార్పులను ఎదుర్కోవడంలో, జీవవైవిధ్యాన్ని పెంపొందించడంలో, సుస్థిర జీవనాన్ని ప్రోత్సహించడంలో మొక్కలు నాటడం యొక్క ప్రాముఖ్యతను ఇందులో పాల్గొన్న ఉన్నతాధికారులు నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమం ప్రకృతి పట్ల శ్రద్ధ, పోషణ, బాధ్యత వంటి విలువలను ప్రతిబింబిస్తూ, తల్లులకు ఒక ప్రతీకాత్మక నివాళిగా కూడా నిలిచింది. మొక్కల పెంపకం కార్యక్రమం, సుస్థిరత, సామాజిక బాధ్యతను ప్రోత్సహించడానికి గీతం హైదరాబాదు చేస్తున్న నిరంతర ప్రయత్నాలకు ఒక నిదర్శనంగా నిలుస్తుంది. ఇది పర్యావరణ పరిరక్షణ, దేశ నిర్మాణానికి అర్థవంతంగా తోడ్పడేలా గీతం సిబ్బందిని ప్రేరేపిస్తోంది.

# సామాజిక సేవలకు రాష్ట్ర స్థాయి గుర్తింపు

**- నవ లిమిటెడ్‌కు ప్రతిష్ఠాత్మక పురస్కారం**








**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,జూన్ 09(మీడియా టుడే):**
ఆరోగ్యం, విద్య, జీవనోపాధి, మహిళా సాధికారత, నైపుణ్యాభివృద్ధి తదితర రంగాల్లో విశేష సేవలు అందిస్తున్న నవ లిమిటెడ్ సంస్థకు ప్రతిష్ఠాత్మక ది ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఎఫ్‌టీసీసీఐ) ఎక్సలెన్స్ ఇన్ సిఎస్ఆర్-2026 అవార్డు లభించింది. జూబ్లీహిల్స్‌లోని జేఆర్సీ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు చేతుల మీదుగా నవ లిమిటెడ్ ప్రతినిధులు ఈ అవార్డును అందుకున్నారు. సంస్థ తరపున చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ బత్తుల శ్రీనివాసరావు, కంపెనీ సెక్రటరీ, వైస్ ప్రెసిడెంట్ వి.ఎస్.ఎన్. రాజు, డీజీఎం (రా మెటీరియల్స్) శ్రీహరి రెడ్డి, మేనేజర్ సిఎస్ఆర్ శ్రీనివాసరావు, సోషల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ శ్రీనివాసరావు అవార్డును స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్, యూనిట్ హెడ్ (తెలంగాణ ఆపరేషన్స్) రియర్ అడ్మిరల్ ఎల్.వి. శరత్ బాబు (వి) మాట్లాడుతూ, గత నాలుగు దశాబ్దాలుగా నవ లిమిటెడ్ సమాజాభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని ఆరోగ్యం, విద్య, జీవనోపాధి, గ్రామీణాభివృద్ధి, మహిళా సాధికారత, పర్యావరణ పరిరక్షణ రంగాల్లో అనేక కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తోందన్నారు. సంస్థ చేపడుతున్న సిఎస్ఆర్ కార్యక్రమాల ద్వారా వేలాది కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయని తెలిపారు. ప్రత్యేకంగా మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడం, యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించడం, పాఠశాలల్లో విద్యా సదుపాయాల కల్పన, ఆరోగ్య శిబిరాల నిర్వహణ, తాగునీరు, పారిశుద్ధ్య సదుపాయాల అభివృద్ధి వంటి కార్యక్రమాలను గుర్తించి ఎఫ్‌టీసీసీఐ ఈ అవార్డును ప్రదానం చేయడం సంస్థకు గర్వకారణమని పేర్కొన్నారు. ఈ గుర్తింపు సంస్థకు మరింత బాధ్యతను పెంచిందని, భవిష్యత్తులో కూడా సమాజ సంక్షేమం కోసం మరిన్ని వినూత్న కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. నవ లిమిటెడ్‌కు లభించిన ఈ ప్రతిష్ఠాత్మక అవార్డు పట్ల సంస్థ అధికారులు, ఉద్యోగులు, సిఎస్ఆర్ బృంద సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌టీసీసీఐ అధ్యక్షుడు రవికుమార్, జూనియర్ వైస్ ప్రెసిడెంట్ కె.కె. మహేశ్వరి, వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్,భాస్కర్ రెడ్డి, అనిల్ అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి పై బహిరంగ చర్చలకు సిద్ధమీనా



**కోదాడ, జూన్ 09 (మీడియా టుడే)–:** కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ చేసిన ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవని, రాజకీయ అక్కసుతో చేసిన వ్యాఖ్యలేనని కోదాడ కాంగ్రెస్ పార్టీ నాయకులు రావెల కృష్ణారావు మైలిశెట్టి భాస్కర్ రాయపూడి అనుచరులు తీవ్రంగా ఖండించారు. కోదాడ నియోజకవర్గంలో అభివృద్ధి వేగంగా జరుగుతుండటాన్ని జీర్ణించుకోలేక మాజీ ఎమ్మెల్యే ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు .మాజీ ఎమ్మెల్యే తన మీడియా సమావేశంలో చేసిన ఆరోపణలకు ఆధారాలు ఉంటే బహిరంగంగా నిరూపించాలని సవాల్ విసిరారు. ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి లేదా అధికారులకు ముడుపులు అందుతున్నాయని ఆరోపించడం సులభమేనని, అయితే ఎవరైనా అధికారి ముడుపులు ఇచ్చినట్లు ఆధారాలతో నిరూపించగలరా అని ప్రశ్నించారు. ముడుపులు ఇచ్చిన అధికారి ఎవరో ప్రజల ముందుకు తీసుకురావాలని డిమాండ్ చేశారు."దొంగే దొంగ అన్న చందంగా" మాజీ ఎమ్మెల్యే వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఆయన హయాంలోనే అవినీతి, అక్రమ వసూళ్లు జరిగాయనే ఆరోపణలు అప్పట్లో పత్రికల్లో వచ్చాయని గుర్తు చేశారు. అధికారుల నుంచి అక్రమ వసూళ్లు జరిగాయంటూ అప్పట్లో అనేక కథనాలు వెలువడ్డాయని, వాటిపై ప్రజల్లో తీవ్ర చర్చ జరిగిందని పేర్కొన్నారు.అధికారం కోల్పోయిన తర్వాత ప్రజలు తిరస్కరించిన వాస్తవాన్ని అంగీకరించకుండా ప్రస్తుత ప్రజాప్రతినిధులపై ఆరోపణలు చేయడం సరికాదన్నారు. మాజీ ఎమ్మెల్యే అవినీతిని, నియంతృత్వ ధోరణిని ప్రజలు భరించలేకనే ఎన్నికల్లో చిత్తుగా ఓడించారని వ్యాఖ్యానించారు. గతంలో కోదాడలో ప్రతి వ్యవహారంపై తన ఆధిపత్యం చెలాయించే ప్రయత్నం జరిగేదని, ప్రస్తుతం మాత్రం ప్రజాస్వామ్య వాతావరణంలో ప్రతి ఒక్కరూ తమ పని స్వేచ్ఛగా చేసుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు.ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అందరికీ అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని తెలిపారు. నియోజకవర్గానికి వందల కోట్ల రూపాయల నిధులు తీసుకొచ్చి అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. జరుగుతున్న అభివృద్ధి పనులు ప్రజలకు స్పష్టంగా కనిపిస్తున్నాయని, అయినప్పటికీ వాటిని విస్మరించి రాజకీయ విమర్శలు చేయడం దురదృష్టకరమన్నారు.ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వంటి నాయకులపై ఆధారాలు లేకుండా విమర్శలు చేయడం సూర్యుడిపై ఉమ్మి వేసినట్లేనని వ్యాఖ్యానించారు. కోదాడలో ఒక్క పైసా లంచం తీసుకున్నట్లు నిరూపించగలిగితే ప్రజల ముందుకు రావాలని సవాల్ చేశారు.నిరాధార ఆరోపణలు, వ్యక్తిగత విమర్శలు మానుకుని వాస్తవాల ఆధారంగా మాట్లాడాలని మాజీ ఎమ్మెల్యేకు సూచించారు. ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని, అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నాలు చేస్తూ తప్పుడు ప్రచారం చేస్తే మరోసారి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.కోదాడ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే తమ లక్ష్యమని, రాజకీయ ఆరోపణల కంటే ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రాధాన్యం ఇస్తామని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే చేసిన ఆరోపణలపై అవసరమైతే బహిరంగ చర్చకు సిద్ధమని, కానీ ఆ చర్చ వాస్తవాలు, ఆధారాలపైనే జరగాలని స్పష్టం చేశారు.

# రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సమస్యలు తీర్చేదెన్నడు

### -జిపిఎఫ్ బకాయిలు రాని పెన్షనర్లు -పెన్షనర్లకుఉద్యోగ విరమణ బకాయిలు ఏవి?

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
సమస్యలతో రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లుసతమతమవుతున్నారని, సమస్యలు సత్వరం పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం (ఎస్జీపిఏటి) రాష్ట్ర కార్యదర్శి విమేరిఏసుపాదం, జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.మంగళవారం నాడు కృషిభవన్ లో ఎస్జీపిఏటి జిల్లా అధ్యక్షులు పరిశ పుల్లయ్య అధ్యక్షతన జరిగిన పెన్షనర్ల సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి మేరిఏసుపాదం మాట్లాడారు. వైద్యశాలల ఎంపిక జరగకుండా, ఈహెచ్ఎస్ విదివిధానాలు లేకుండా పెన్షనర్లకు సమాచారం లేకుండా ప్రీమియం మినహాయింపు చేయటం శోచనీయమని, రాష్ట్ర ప్రభుత్వం సత్వరం స్పందించి పెన్షనర్ల మానసిక ఆందోళనకు పరిష్కారం చూపాలని ఎస్జీపిఏటి రాష్ట్ర కార్యదర్శి మేరిఏసుపాదం డిమాండ్ చేసారు.రెండు సంవత్సరాలుగా ఉద్యోగ విరమణ చేస్తున్న పెన్షనర్ల బకాయిలు సత్వరం చెల్లించాలని, వందలాది మంది పెన్షనర్లకు జిపిఎఫ్ బకాయిలు ఇప్పటికి జమకాలేదని, సత్వరమే పెన్షనర్ల జిపిఎఫ్ బకాయిలు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.ఇప్పటివరకు బకాయిపడ్డ ఐదు విడతల కరువుభత్యం మంజూరు చేయాలని, డిఏ బకాయిలు పెన్షనర్లకు ఏకమొత్తంగా చెల్లించాలని,పిఆర్సిని సత్వరం అమలు చేయాలని పరిశపుల్లయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.పెట్రోలు, డీజిల్, వంటగ్యాస్ ధరలు కేంద్ర ప్రభుత్వం దఫదఫాలుగా పెంచుతున్నదని, దీనిఫలితంగా పెన్షనర్లు మధ్య తరగతి ప్రజానీకం, కార్మికులు, కర్షకులు సతమతమవు తున్నారని, అధిక ధరల భారం పట్ల




పెన్షనర్లు ఆందోళన చెందుతు న్నారని ఎస్జిపిఏటి జిల్లా ప్రధాన కార్యదర్శి రాయలరవి కుమార్ తెలిపారు. సమావేశం ముందుగా పెన్షనర్లు ప్రముఖ అధ్యాపకులు బివిరా మారావు, కొసరాజు రామకృష్ణయ్య, కాలం వీరభద్రరావు, చావా శ్రీహరి మరణం తో పాటువిశాఖపట్నం ఉక్కుఫ్యాక్టరీ ప్రమాద మృతులకు, దేశ వ్యాపితంగా వడగాడ్పు మృతులకు,ఢిల్లీ అగ్నిప్రమాదం, పడవ ప్రమాదం లో మరణించిన వారికి మౌనం పాటించి, నివాళులు అర్పించింది.సమావేశంలో సీనియర్ పెన్షనర్లు దుగ్గినేని శ్రీనివాసరావు, చీదిరాల వెంకటేశ్వర్లు, వీరభద్రరావు మాట్లాడుతూ పెన్షనర్ల సమస్యల పట్ల ప్రభుత్వ వైఖరి సరిగాలేదని, పెన్షనర్లు చైతన్యవంతంగా ఉండాలని కోరారు.సమావేశంలో జిల్లా ఆర్థిక కార్యదర్శి గుర్రాల శ్రీనివాసరావు,సంయుక్త అధ్యక్షులు కనపర్తి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు పెదమళ్ళ సత్యనారాయణ మహిళా కార్యదర్శి బోజెడ్ల కృష్ణకుమారి, కార్యదర్శులు ప్రసాదరావు, నాగప్రసాద్, సుధాకర్, రామనాధం, హుస్సేన్, కార్యకర్తలు శివకుమార్, దేవప్రసాద్, ఆదినారాయణ , నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పాడి రైతులకు బిల్లులు వెంటనే చెల్లించాలి

### లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తాం -మదర్ డైరీ యాజమాన్యానికి రైతుల హెచ్చరిక.



**కోదాడ, జూన్ 09 (మీడియా టుడే)–:** మదర్ డైరీ యాజమాన్యం రైతులకు పాల బిల్లులు చెల్లించే విషయంలో జాప్యం చేయడానికి నిరసిస్తూ కోదాడ పట్టణ పరిధిలోని బాలాజీ నగర్ మదర్ డైరీ పాల కేంద్రం వద్ద మంగళవారం రైతులు భారీగా ధర్నా నిర్వహించారు. పాల ఉత్పత్తిదారుల సంఘం కార్మిక నాయకుడు జీవన్ నాయక్, చిలుకూరు పాల ఉత్పత్తిదారుల సంఘం నాయకులు వెంకటయ్య లు మాట్లాడుతూ గత సంవత్సర కాలంగా పాడి రైతులకు సుమారు 17 లక్షల రూపాయలు బాకీ ఉన్నందున రైతులకు వెంటనే బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతులు గేదెలకు బ్యాంకు రుణాలు చెల్లించేందుకు ప్రతినెల పాలను కేంద్రానికి అమ్మి తద్వారా వచ్చిన డబ్బులను బ్యాంకులకు చెల్లించాలి. కానీ మదర్ డైరీ వారు రైతుల నుండి పాలు సేకరించి బిల్లును చెల్లించకపోవడంతో బ్యాంక్ అధికారులు రైతులను ఇబ్బంది పెడుతున్నారని వాపోయారు. మదర్ డైరీ యాజమాన్యం వెంటనే రైతుల బకాయిలను చెల్లించకపోతే రాష్ట్ర వ్యాప్త ఉద్యమానికి శ్రీకారం చుట్ట నున్నట్లు తెలిపారు. మదర్ డైరీ సీఈవో లింగారెడ్డి మాట్లాడుతూ.. బాలాజీ నగర్ లోని మదర్ డైరీ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న రైతులను ఓదార్చి రాగల 20 రోజుల్లో యాజమాన్యంతో మాట్లాడి రైతుల బకాయిలను పూర్తిస్థాయిలో చెల్లించేందుకు కృషి చేస్తానని హామీ ఇవ్వడంతో పాల ఉత్పత్తిదారులు ధర్నాలు నిర్మించారు. ఈ కార్యక్రమంలో నారాయణపురం బాలాజీ నగర్ చిలుకూరు పాల ఉత్పత్తిదారుల సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ రాజుకున్న పోడు వివాదం

**పోడు భూముల్లో దున్నుడుకు వెళ్లిన రైతుల అడ్డగింత**

**అటవీశాఖ - పోడు రైతుల మధ్య తీవ్ర ఉద్రిక్తత**

**పోలీసుల సహాయంతో రైతులను కాగజ్‌నగర్‌కు తరలింపు**

**కాగజ్ నగర్ జూన్ 9 (మీడియా టుడే)**
కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా, చింతలమానేపల్లి మండలం, కర్జెల్లి రేంజ్ పరిధిలోని దిందా గ్రామంలో మంగళవారం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పోడు భూముల్లో వ్యవసాయ పనులు చేపట్టేందుకు వెళ్లిన రైతులను అటవీశాఖ అధికారులు అడ్డుకోవడంతో గ్రామంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. దిందా గ్రామ శివారులోని పోడు భూముల్లో ట్రాక్టర్లతో దున్నుతున్న రైతుల వద్దకు చేరుకున్న అటవీశాఖ అధికారులు వెంటనే పనులు నిలిపివేయాలని ఆదేశించారు. దీంతో "ఏళ్ల తరబడి సాగు చేస్తున్న భూముల్లోనే వ్యవసాయం చేస్తున్నాం" అంటూ రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు రంగంలోకి దిగారు. అటవీశాఖ అధికారులకు మద్దతుగా పోలీసులు భారీగా మోహరించి రైతులను అడ్డుకున్నారు. దీంతో అక్కడ కొంతసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. రైతులు, మహిళలు అధికారుల చర్యలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఆందోళనకు దిగారు. అనంతరం కొందరు పోడు రైతులను పోలీసులు, అటవీశాఖ అధికారులు కలిసి అదుపులోకి తీసుకుని కాగజ్‌నగర్ డీఎఫ్‌ఓ కార్యాలయానికి తరలించారు. రైతులను వాహనాల్లో తరలించే సమయంలో గ్రామంలో ఘర్షణ



వాతావరణం నెలకొంది. రైతుల కుటుంబ సభ్యులు, గ్రామస్తులు అధికారులను నిలదీస్తూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "పోడు భూముల సమస్యను పరిష్కరిస్తామని హామీలు ఇచ్చిన ప్రభుత్వం, ఇప్పుడు సాగు చేసుకుంటున్న రైతులనే అడ్డుకోవడం ఎంతవరకు సమంజసం?" అని రైతులు ప్రశ్నిస్తున్నారు. మరోవైపు అటవీ భూముల పరిరక్షణలో భాగంగానే చర్యలు తీసుకుంటున్నామని అటవీశాఖ వర్గాలు చెబుతున్నాయి. దిందా గ్రామంలో చోటుచేసుకున్న ఈ ఘటనతో పోడు భూముల వివాదం మరోసారి జిల్లాలో హాట్ టాపిక్‌గా మారింది. రైతులను కాగజ్‌నగర్‌కు తరలించిన నేపథ్యంలో గ్రామంలో ఇంకా ఉద్రిక్తత కొనసాగుతున్నట్లు సమాచారం.

## విశ్రాంతి ఉద్యోగులు నా కుటుంబ సభ్యులు

### పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి



రామచంద్రాపురం ప్రతినిధి, మీడియా టుడే, జూన్ 9 :
పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగులు (రిటైర్డ్ ఎంప్లాయిస్) తన కుటుంబ సభ్యులలాంటి వారిని.. వారి సంక్షేమానికి ఎల్లప్పుడూ సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. సోమవారం రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని మయూరి నగర్ కాలనీలో గల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రామచంద్రాపురం శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ దంపతులు హాజరయ్యారు. ఇటీవల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కాశి, అయోధ్య, ఢిల్లీ, బెంగళూరు, మైసూర్, ఊటీ తదితర విహార యాత్రలకు సంపూర్ణ ఆర్థిక సహకారం అందించిన ఎమ్మెల్యే జిఎంఆర్ దంపతులకు ఘనంగా సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. గత 26 సంవత్సరాలుగా విశ్రాంతి ఉద్యోగుల సంఘానికి తనకు ఆత్మీయ అనుబంధం ఉందని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి సలహాలు అందిస్తూ తమ వంతు పాత్ర పోషిస్తున్నారని అభినందించారు. వారి సంక్షేమం కోసం సహకార అందించడంతోపాటు.. సమావేశాలు నిర్వహించేందుకు భవన నిర్మాణానికి సైతం సంపూర్ణ సహకారం అందించామని గుర్తు చేశారు. తాను పదవిలో ఉన్నా లేకున్నా.. పెన్షనర్లకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు.

## అమృత స్కీమ్ లో భాగంగా వాటర్ ట్యాంకులను పరిశీలించిన నల్లగొండ జిల్లా కలెక్టర్

**హాలియా టౌన్: నల్లగొండ జిల్లా మీడియా టుడే**



అమృత్ స్కీం లో భాగంగా నిర్మాణంలో హాలియా మున్సిపాలిటీలో ఉన్న ట్యాంకుల యొక్క నిర్మాణాలను పర్యవేక్షించిన నల్లగొండ జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ గారుపర్యవేక్షణ అనంతరం కలెక్టర్ గారు కాంట్రాక్టర్ ను పిలిపించి అమృత్ స్కీం కింద ఉన్న నాలుగు ట్యాంకుల యొక్క నిర్మాణాలను ఎక్కువమంది లేబర్ పిలిపించి త్వతరిగితిన పూర్తయ్య విధంగా చూడాలని ఆదేశించినారూ.ఇట్టి పర్యవేక్షణలో చైర్మన్ చింతల చంద్రారెడ్డి గారు, మున్సిపల్ కమిషనర్ కె. రవీందర్ రెడ్డి గారు,వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్ యాదవ్ ,2 వ వార్డు కౌన్సిలర్ సలహాదారు నకిరేకంటి సైదులు,4 వ వార్డు కౌన్సిలర్ సలహాదారు కడమంచి శ్రీను,5 వ వార్డు కౌన్సిలర్ సలహాదారు చిట్టిపోలు కరుణాసాగర్,8 వ వార్డు కౌన్సిలర్ సలహాదారు ఎండి . మజార్ మొయినుద్దీన్ 9 వ వార్డు కౌన్సిలర్ చెరుపల్లి ముత్యాలు,10 వ వార్డు కౌన్సిలర్ సలహాదారు పిల్లి ఆంజనేయులు,11 వ వార్డు కౌన్సిలర్ దీపావత్ ప్రసాద్ నాయక్,12 వ వార్డు కౌన్సిలర్ సలహాదారు ఎడవల్లి రంజిత్ గారు, కోఆప్షన్ సభ్యులు వర్కాల శేఖర్ రెడ్డి, ఎండి రషీద్, మరియు ఇతర డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొనడం జరిగింది.

## ఖమ్మం ఘటనపై మాజీ ఎంపీ నామ ఆగ్రహం

### -నిందితుడికి కఠిన శిక్ష విధించాలని డిమాండ్

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**



ఖమ్మంలో 12 ఏళ్ల బాలికపై జరిగిన దారుణ ఘటనపై బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బాలికపై అత్యాచారం చేసి భవనం పై నుంచి తోసేయడం అమానుషమని ఖండించారు. చిన్నారులపై ఇలాంటి పైశాచిక దాడులు సభ్యస మాజం తలదించుకునేలా చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నిందితుడిని వెంటనే అరెస్టు చేసి ఫాస్ట్‌ట్రాక్ కోర్టులో విచారణ జరిపించి అత్యంత కఠినంగా శిక్షించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, పోలీస్ యంత్రాంగాన్ని కోరారు. బాధిత కుటుంబానికి అన్ని విధాలా అండగా నిలిచి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. నేరస్తుల గుండెల్లో భయం పుట్టేలా ప్రభుత్వం ఉక్కుపాదం మోపాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు.

## 16న పర్ణశాల రామాలయం లో షాపుల బహిరంగ వేలం

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
ఖమ్మం నగరం ఇందిరా నగర్ పర్ణశాల శ్రీ సీతా రామచంద్ర స్వామి వారి దేవస్థానం లో షాప్ నెంబర్ 1,11లను బహిరంగ వేలం ద్వారా కిరాయికి ఇచ్చుటకు గాను ఈ నెల 16 మంగళవారం ఉదయం 11గంటలకు బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఈ ఓ తెలిపారు. ప్రతి షాప్ కు టెండర్ షెడ్యూల్ లో చూపిన విధంగా డిపాజిట్ చెల్లించాలన్నారు. ఈ డిపాజిట్ ను డి డి /నగదు రూపంలో చెల్లించి పాటలో పాల్గొనాలన్నారు. బకాయి దా రులు పాటలో పాల్గొనుటకు అనర్హులన్నారు. మిగిలిన షరతుల వివరాలు ఆలయం లో సంప్రదించి తెలుసుకోవచ్చన్నారు. ఈ వేలం పాటను వాయిదా వేయుటకు, రద్దు చేయుటకు లేదా నిలుపుదల చేయుటకు దేవస్థానం వారికి అధికారం ఉందని పేర్కొన్నారు.

## ఉత్తమ్ దంపతుల పై నిరాధారణమైన ఆరోపణలు చేసినందుకు ఫిర్యాదు

### కాంగ్రెస్ నాయకులు రావెళ్ల కృష్ణారావు, పిల్లుట్ల శ్రీనివాస్..



**కోదాడ, జూన్ 09 (మీడియా టుడే)–:** తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులుఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే ఉత్తమ పద్మావతి రెడ్డిలపైనిరాధారమైన ఆరోపణలు చేసినందుకు మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పై కాంగ్రెస్ నాయకులు రావెల్ల కృష్ణారావు, పిల్లుట్ల శ్రీనివాస్, లు స్థానిక డిఎస్పీకి ఫిర్యాదు కి చేశారు. మంగళవారం కోదాడ డిఎస్పి కార్యాలయంలో డి.ఎస్.పి శ్రీనివాస్ రెడ్డికి ఫిర్యాదు చేసి అనంతరం మాట్లాడారు. హుజూర్నగర్, కోదాడ నియోజకవర్గాలలో వేలాదికోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తుంటే, మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ రాజకీయ లబ్ధి కోసం నిరాధారమైన ఆరోపణ చేయటం సరైనది కాదన్నారు. అవినీతి ఆరోపణల పై ఆధారాలు ఉంటే సంబంధిత అవినీతి నిరోధక శాఖలకు ఫిర్యాదు చేయాలి, లేదా ప్రజాక్షేత్రంలో ఆధారాలను బహిర్గతం చేయాలి తప్ప, స్థానిక ఎమ్మెల్యేను, అధికారులను, కించపరిచే విధంగా వారిపై అవినీతి ఆరోపణలు చేయటం మానుకోవాలని హెచ్చరించారు. రాజకీయ లబ్ధి కోసం కోదాడ నియోజకవర్గంలోని ప్రభుత్ అధికారులను, అధికారపక్ష నాయకుల పై నిరాధారమైన ఆరోపణలు చేసి రాజకీయ లబ్ధి చేకూరాలని ప్రయత్నించడం హేమమైన చర్యని అన్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాజకీయ నాయకులు ఆధారాలు లేకుండా ఎవరి పై ఆరోపణలు చేయరాదని, అన్ని రాజకీయ పక్షాలకు విజ్ఞప్తి చేశారు. సరైన ఆధారాలు లేకుండా ఆరోపణలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఫిర్యాదు అందజేసిన వారిలో మైలారి శెట్టి భాస్కర్, పాలడుగు సంజీవ్, షరీఫ్, బాగ్దాద్, కామల్ల ప్రవీణ్, పిడతలు శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

మీడియా టుడే

బుధవారం, జూన్ 10, 2026

# పేదల సంక్షేమం, అభివృద్ధే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

**మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**- రూ.200 కోట్ల యంగ్ ఇండియా పాఠశాలకు శంకుస్థాపన.**

**- గిరిజన ప్రాంతాల్లో గృహప్రవేశాలు.. పేదలకు అండగా ప్రభుత్వం.**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,జూన్ 09(మీడియా టుడే):** రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార ఉ పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ అంకిత్‌తో కలిసి అశ్వారావుపేట నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల గృహప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొని, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు.దమ్మపేట మండలంలోని కట్కూరు, వీరభద్రునిగుంపు, పట్వారిగూడెం, మద్దులగూడెం గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల గృహప్రవేశ కార్యక్రమాలు నిర్వహించగా, పట్వారిగూడెంలో రాజుపల్లి గ్రామానికి చెందిన 38 మంది డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలు అందజేశారు. అనంతరం రూ.2.22 కోట్లతో పట్వారిగూడెం ఆర్‌అండ్‌బీ రోడ్డు నుంచి పాకలగూడెం వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు, రూ.1.93 కోట్లతో మద్దులగూడెం ఆర్‌అండ్‌బీ రోడ్డు నుంచి రెడ్డాలపాడు వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.అలాగే అశ్వారావుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదురుగా కొమరం భీమ్ అర్బన్ ఎకో పార్క్ నిర్మాణ పనులకు, రూ.200 కోట్ల వ్యయంతో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. అనంతరం నిర్వహించిన సభలో మామిళ్లవారిగూడెం డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు.

**ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కల సాకారం చేస్తాం..**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమం, అభివృద్ధిని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తోందన్నారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, సన్నబియ్యం, కొత్త రేషన్ కార్డులు, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని చెప్పారు.కేవలం తొమ్మిది నెలల్లోనే 25 లక్షల మంది రైతులకు రూ.21 వేల కోట్ల వ్యయంతో రూ.2 లక్షల వరకు రైతు రుణమాఫీ అమలు చేసినట్లు తెలిపారు. అశ్వారావుపేట నియోజకవర్గానికి ప్రత్యేకంగా 4,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి, ఒక్కో ఇంటికి రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తున్నామని వెల్లడించారు.కుల, మత, పార్టీ భేదాలకు అతీతంగా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తున్నామని, రెండో విడతలో 2.50 లక్షల ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని, ప్రతి అర్హుడికి ఇల్లు అందే వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

**అభివృద్ధి కార్యక్రమాలకు ఆటంకం లేదు..**

రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు సవాళ్లతో కూడుకున్నప్పటికీ అభివృద్ధి కార్యక్రమాలను ఎక్కడా నిలిపివేయకుండా కొనసాగిస్తున్నామని రాష్ట్ర మంత్రి తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా రూ.200 కోట్ల వ్యయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణాన్ని చేపట్టామని, 99 పాఠశాలల నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయని పేర్కొన్నారు.కొమరం భీమ్ అర్బన్ ఎకో పార్క్ అభివృద్ధికి రూ.3 కోట్లను మంజూరు చేశామని, అవసరమైతే అదనపు నిధులు కూడా కేటాయించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు.మారుమూల గిరిజన ప్రాంతాలైన పూసుకుంటలో నివసిస్తున్న కొండరెడ్లు, గుత్తికోయల కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు నిర్వహించి సొంతింటి కలను సాకారం చేశామని తెలిపారు.అశ్వారావుపేట నియోజకవర్గానికి 100 పడకల ఆసుపత్రి, నర్సింగ్ కళాశాల, ఐటీసీ కళాశాలలను మంజూరు చేసినట్లు వెల్లడించారు. పట్టణంలో స్థల కొరత ఉన్నప్పటికీ ఐదు ఎకరాల్లో గ్రౌండ్ ప్లస్ త్రీ విధానంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణం చేపట్టి, స్థలం లేని పేదలకు అందజేస్తామని చెప్పారు.గత ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేస్తున్నామని తెలిపారు.

**గ్రామీణ విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి విద్య..**

ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ రూ.200 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు గ్రామీణ విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి విద్యను అందించనున్నాయని చెప్పారు. అత్యాధునిక తరగతి గదులు, హాస్టళ్లు, క్రీడా మైదానాలు, లైబ్రరీలు తదితర సౌకర్యాలతో ఈ పాఠశాలలు నిర్మితమవుతున్నాయని తెలిపారు.ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. 129 ఎకరాల్లో కొమరం భీమ్ అర్బన్ ఎకో పార్క్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసినట్లు చెప్పారు. 911 సర్వే నంబర్ పరిధిలో సర్వే పూర్తయిందని, 152 సర్వే నంబర్ పరిధిలో జాయింట్ సర్వే నిర్వహించాలని మంత్రిని కోరినట్లు వెల్లడించారు. దొంతికుంట చెరువు ఆధునికీకరణకు రూ.5.70 కోట్లతో పనులు చేపడుతున్నామని, పూసుకుంట వంటి గిరిజన ప్రాంతాల్లో వంద శాతం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసినట్లు తెలిపారు.విద్యాభివృద్ధికి మైలురాయిగా యంగ్ ఇండియా గురుకులం... జిల్లా కలెక్టర్ అంకిత్..యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు అత్యాధునిక సౌకర్యాలతో నిర్మిస్తున్నామని చెప్పారు. విశాలమైన తరగతి గదులు, ఆధునిక ప్రయోగశాలలు, డిజిటల్ లెర్నింగ్ సదుపాయాలు, హాస్టల్ వసతులు, కిచెన్, డైనింగ్ హాల్, లైబ్రరీ తదితర సౌకర్యాలతో పాఠశాల నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. ఈ ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థ అశ్వారావుపేట నియోజకవర్గ విద్యారంగ అభివృద్ధికి మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు,మున్సిపల్ చైర్‌పర్సన్ జూపల్లి శశికళ, ఆత్మ కమిటీ చైర్మన్, ప్రజాప్రతినిధులు, నిర్మాణ శాఖ పీడీ సావేరామ్, జిల్లా అధికారులు, వివిధ శాఖల అధికారులు, లబ్ధిదారులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రతి పాఠశాలలో 10 శాతం విద్యార్థుల ప్రవేశాల పెరుగుదల సాధించాలి

**జీరో పాఠశాలల్లో విద్యార్థుల నమోదుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలి**

**12 మంది నుంచి 120 మందికి పెరిగిన చిన్నబోయినపల్లి పాఠశాల నమోదు ఆదర్శనీయం**

**పాఠశాలల పునఃప్రారంభానికి ముందే అన్ని సౌకర్యాలు సిద్ధం చేయాలి**

**జిల్లా కలెక్టర్ బోర్డే హేమంత్ సహదేవరావు**



**ములుగు కలెక్టరేట్ జూన్09(మీడియా టుడే)** ప్రతి పాఠశాలలో 10 శాతం విద్యార్థుల ప్రవేశాల పెరుగుదల సాధించాలని,జీరో విద్యార్థుల పాఠశాలల్లో విద్యార్థుల నమోదుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని,12 మంది విద్యార్థుల నుంచి 120 మంది విద్యార్థులకు పెరిగిన చిన్నబోయినపల్లి పాఠశాల నమోదు ఆదర్శనీయమని, పాఠశాలల పునఃప్రారంభానికి ముందే అన్ని సౌకర్యాలు సిద్ధం చేయాలి జిల్లా కలెక్టర్ బోర్డే హేమంత్ సహదేవరావు అధికారులను ఆదేశించారు. 2026-27 విద్యా సంవత్సరంలో విద్యార్థుల నమోదు పెంపు, విద్యా నాణ్యత మెరుగుదల, ఎఫ్ ఎల్ ఎన్ మిషన్, ఎఫ్ ఆర్ ఎస్ హాజరు, బడిబాట కార్యక్రమం నిర్వహణ, పాఠశాలల పునఃప్రారంభ ఏర్పాట్లపై మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ బోర్డే హేమంత్ సహదేవరావు పాఠశాల, ఇంటర్మీడియట్, డిగ్రీ విద్యాశాఖ అధికారులతో సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి పాఠశాలలో 10 శాతం మేర విద్యార్థుల ప్రవేశాలు పెరిగేలా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు.ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, మెరుగైన సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని విద్యార్థుల తల్లిద ండ్రులకు తెలియజేస్తూ బడిబాట కార్యక్ర మాన్ని విస్తృతంగా నిర్వహి చాలని సూచించారు.జిల్లాలోని జీరో పాఠశాలలపై ప్రత్యేక దృష్టి సారించి విద్యార్థుల నమోదుకు కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల వారీగా పాఠశాల వయస్సు పిల్లలను గుర్తించి వారందరినీ పాఠశాలల్లో చేర్పించేందుకు ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.మండలాల వారీగా పాఠశాలల్లో ఉన్న విద్యార్థుల సంఖ్య, కొత్తగా నమోదైన విద్యార్థుల వివరాలు, బడిబాట కార్యక్రమం పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రవేశాల పెంపు కోసం ప్రతి పాఠశాల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలని తెలిపారు.ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను ప్రతి పాఠశాలలో తప్పనిసరిగా అమలు చేయాలని, విద్యా ప్రమాణాల పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ మిషన్‌ను సమర్థవంతంగా అమలు చేసి విద్యార్థుల్లో ప్రాథమిక చదవడం, రాయడం, గణిత నైపుణ్యాలను పెంపొందించాలని సూచించారు.జిల్లాలోని ప్రతి పాఠశాలను విద్యాశాఖ అధికారులు క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని, బోధన, హాజరు, మౌలిక సదుపాయాల పరిస్థితిని సమీక్షించాలని ఆదేశించారు. ఉపాధ్యాయులు విధుల నిర్వహణలో సమయపాలన పాటించాలని, నిర్లక్ష్యం వహించిన వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.పాఠశాలలు పునఃప్రారంభం అయ్యేలోపు తాగునీరు, మరుగుదొడ్లు, పారిశుద్ధ్యం, శానిటేషన్, విద్యుత్, ఫర్నిచర్, పరిశుభ్రత తదితర అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని అధికారులను సూచించారు. విద్యార్థులకు సురక్షితమైన, పరిశుభ్రమైన విద్యా వాతావరణం కల్పించాలని అన్నారు.చిన్నబోయినపల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను 12 మంది నుంచి 120 మందికి పైగా పెంచడంలో విశేష కృషి చేసిన కానిస్టేబుల్ ధూపాటి సతీష్, గ్రామ సర్పంచ్‌ను జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించి సత్కరించారు. ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో విశ్వాసం పెంపొందించి నమోదు సంఖ్యను గణనీయంగా పెంచడం అభినందనీయమని పేర్కొన్నారు. వారి కృషి జిల్లాలోని ఇతర పాఠశాలలకు ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు.విద్యార్థుల నమోదు పెంపు, విద్యా నాణ్యత అభివృద్ధి, పాఠశాలల సమగ్ర అభివృద్ధికి ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా పాఠశాల విద్యాశాఖ అధికారి ఏ సిద్ధార్థ రెడ్డి,ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కొప్పుల మల్లేశం, డి ఎమ్ హెచ్ ఓ గోపాలరావు, మున్సిపల్ కమిషనర్ సంపత్, డిఐఈఓ,అన్ని మండలాల ఎంఈఓ లు, ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల సమావేశం విజయవంతం చేయండి

**మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 9**

రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారుల ను గుర్తించడానికి కే. కేశవరావు ఆధ్వర్యంలో కమిటీని నియమించడం జరిగింది. మెదక్ జిల్లాలో తెలంగాణ ఉద్యమకారులను గుర్తించడం కోసం బుధవారం నాడు సాయంత్రం ఐదు గంటలకు టీఎన్జీవో భవన్ మెదక్ లో సమావేశాన్ని నిర్వహిస్తున్నాం అని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించడంలో 1. తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన వారిని,2 .శారీరక వికలాంగులైన వారిని 3. కేసులు నమోదైన వారిని,4 జైలు నిర్బంధించబడిన వారిని,రాష్ట్ర ప్రభుత్వం గుర్తించడానికి ఏర్పాటు చేసుకున్న ప్రాతిపదిక. కానీ తెలంగాణ మలి దశ ఉద్యమంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు ,కార్మికులు సబ్బండ వర్గాల ప్రజలు పాల్గొని తెలంగాణ సాధించుకున్నారు. మెదక్ జిల్లాలో జరిగిన అన్ని కార్యక్రమాలలో క్రియాశీలకంగా పాల్గొన్న వారందరి ని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలని సమావేశంలో మెదక్ మండలం మరియు పట్టణం హవేలీ



ఘనపురం పాపన్నపేట కొల్చారం వెల్దుర్తి మండలాలలో పనిచేసిన ఉద్యమకారులందరూ 10 తేదీ నాడు సాయంత్రం 5 గంటలకు జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవన్లో జరిగే సమావేశంలో పాల్గొనవలసిందిగా ..మెదక్ జిల్లా ఉద్యమ జేఏసీ సమన్వయ కమిటీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బి,కొండల్ రెడ్డి , సదిమెల యాదగిరి, కంది, శ్రీనివాస్ రెడ్డి ,శంకర్ దయాల్ చారి, బొందుగుల నాగరాజు, పీడీ ఆనందం, భూపాల్ రెడ్డి, కుమార్ మామిడి, బొమ్మల మైసయ్య, ఆకుల పెంటయ్య, సత్యం మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పీఎంఎస్ఎంఏ దశాబ్ది వేడుకలు

**- గర్భిణీల ఆరోగ్య సేవలపై డీఎంహెచ్‌వో సమీక్ష**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,జూన్ 09(మీడియా టుడే):** ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమం 10వ వార్షికోత్సవం సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. తుకారాం రాథోడ్ మంగళవారం గుడిపాడు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి గర్భిణీ స్త్రీలకు అందుతున్న ఆరోగ్య సేవలను పరిశీలించారు.ఈ సందర్భంగా యాంటీనేటల్ కేర్ (ఏఎన్‌సీ) క్లినిక్‌ను సందర్శించిన ఆయన, గర్భిణీల నమోదు, ఆరోగ్య పరీక్షలు, హైరిస్క్ గర్భిణీల గుర్తింపు, రిఫరల్ సేవలు, అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలపై సమీక్ష నిర్వహించారు. అలాగే సంబంధిత రికార్డులు, సిబ్బంది హాజరు వివరాలను పరిశీలించి, సేవల నాణ్యతను మరింత మెరుగుపరచేందుకు అవసరమైన సూచనలు చేశారు.ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో డా. తుకారాం రాథోడ్ మాట్లాడుతూ,గర్భిణీ స్త్రీలకు నాణ్యమైన ప్రసూతి పూర్వ సేవలు అందించడం ద్వారా మాతా–శిశు మరణాలను తగ్గించడమే ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ప్రతి గర్భిణీకి సమయానుకూలంగా వైద్య సేవలు అందేలా ఆరోగ్య సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.అలాగే హైరిస్క్ గర్భిణీలను ముందుగానే గుర్తించి, అవసరమైన వైద్య సేవలు అందించడం ద్వారా తల్లి, శిశువు ఆరోగ్యాన్ని కాపాడవచ్చని పేర్కొన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో గర్భిణీలు ప్రభుత్వ ఆరోగ్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా శిశు ఆరోగ్య, ఇమ్యునైజేషన్ అధికారి డా. ప్రతాప్, డిపిఎంఒ మోహన్‌తో పాటు సంబంధిత ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ కళాశాలలో మౌలిక వసతులపై పరిశీలన

**- కలెక్టర్ ఆదేశాల మేరకు నివేదిక సిద్ధం చేయనున్న ఏపీఓ డేవిడ్ రాజ్.**

**- సాంబాయిగూడెం మత్స్య సహకార సంఘం తనిఖీ.**



**మణుగూరు,జూన్ 09( మీడియా టుడే):** జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశాల మేరకు మణుగూరు పాలిటెక్నిక్ కళాశాలలో అవసరమైన మౌలిక వసతులు, విద్యార్థులకు కల్పించాల్సిన సదుపాయాలపై సమగ్ర పరిశీలన నిర్వహించినట్లు ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ తెలిపారు. మంగళవారం కళాశాలను సందర్శించిన ఆయన, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చేపట్టాల్సిన పనులపై ప్రిన్సిపాల్ నాగప్రసాద్‌తో చర్చించారు.అదనపు తరగతి గదుల నిర్మాణం, ఓపెన్ షెడ్లలో ల్యాబ్ ఏర్పాటు, విద్యుత్ సౌకర్యం, క్రీడా మైదానం, డ్యూయల్ డెస్క్ బెంచీల ఏర్పాటు అవసరమని ప్రిన్సిపాల్ వివరించినట్లు తెలిపారు.బీటీపీఎస్ సంస్థ సిఎస్ఆర్ నిధులతో రూ.1.45 కోట్ల విలువైన ల్యాబ్ పరికరాలు అందించనున్న నేపథ్యంలో, వాటి వినియోగానికి అవసరమైన భవన నిర్మాణంపై ప్రతిపాదనలు సిద్ధం చేసి ఐటీడీఏ కార్యాలయానికి సమర్పించాలని ఏఈ ప్రసాద్‌ను ఆదేశించినట్లు చెప్పారు.అనంతరం సాంబాయిగూడెం గ్రామంలోని మత్స్య సహకార సంఘాన్ని తనిఖీ చేసి, చేపల మార్కెటింగ్‌కు అవసరమైన పరికరాలు, వెయింగ్ మిషన్లు కొనుగోలు చేసి, రికార్డులను సక్రమంగా నిర్వహిస్తూ సభ్యులు లాభదాయకంగా సంఘాన్ని నడిపించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎఫ్‌డీసీ అధికారి ఉదయ్ కుమార్, ప్రిన్సిపాల్ నాగప్రసాద్, ఏఈ ప్రసాద్, ఆర్ఐ రాధా గోపి తదితరులు పాల్గొన్నారు.


# ముంచుకొస్తున్న వర్షాకాలం

## కంప చెట్లు అల్లుకున్న డ్రైనేజీ



**చిలుకూరు జూన్ 9 (మీడియా టుడే) ప్రతినిధి కృష్ణ:-** చిలుకూరు మండలం రామాపురం గ్రామంలో రెండో వార్డ్ లో డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా కంప చెట్లతో అల్లుకు పోయి మురుక్కు నీరు ఆగినది వార్డు ప్రజలు మాట్లాడుతూ వర్షాకాలం సీజన్ ముంచుకొస్తున్న డ్రైనేజీ పూర్తిగా కంపచెట్లతో నిండిపోయినది అధికారులు మాత్రం చూసి చూడనట్టు వదిలేస్తున్నారు పోయినసారి సీజన్లో డ్రైనేజీ తీయకపోవటం వర్షాలు రాగానే డ్రైనేజీలో పోవాల్సిన వాటర్ ఇళ్లల్లోకి వచ్చి చాలా ఇబ్బందులకు గురైనము అయినప్పటికీ గ్రామ పంచాయతీ పాలకవర్గం చూసి చూడనట్టు నిమ్మకు నీరెత్తినట్టు వివరించటం ప్రజలు జీర్ణించుకోలేక పోతున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి డ్రైనేజీ వ్యవస్థను పూర్తిగా మరమ్మత్తులు చేయించి నీళ్లు ఇళ్లలోకి రాకుండా చేయాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు

## ముగిసిన వాలీబాల్ వేసవి శిక్షణ శిబిరం



**ఇల్లంతకుంట మండల రిపోర్టర్ మీడియా టుడే , జూన్ 09**

ఇల్లంతకుంట మండలంలోని గాలిపెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన వాలీబాల్ వేసవి శిక్షణ శిబిరం ఆదివారం రోజున ముగిసింది. జిల్లా యువజన మరియు క్రీడల శాఖ ఆధ్వర్యంలో గత ఏప్రిల్ 28న ప్రారంభమై జూన్ 7వ తేదీన ముగిసింది. వ్యాయామ ఉపాధ్యాయుడు సాన బాబు ఆధ్వర్యంలో 70 మంది బాలబాలికలు ఉదయం సాయంత్రం వేళలో వాలీబాల్ శిక్షణలో పాల్గొన్నారు. శిక్షణ శిబిరంలో పాల్గొన్న విద్యార్థులం దరికీ గ్రామస్తులు సీనియర్ క్రీడాకారులు దాతల సహాయంతో ప్రతిరోజు విద్యార్థులకు స్నాక్స్ అందించడంతోపాటు టీషర్ట్ బాల్స్ అందించిన దాతలందరికీ వ్యాయామ ఉపాధ్యాయుడు సాన బాబు కృతజ్ఞతలు తెలిపారు, ఈ ముగింపు కార్యక్రమంలో ఈ తరం యువజన సంఘం ప్రధాన కార్యదర్శి పిల్లి వేణు, స్పోర్ట్స్ ఇంచార్జ్ కేశవేణి శ్రీనివాస్, మాజీ అధ్యక్ష కార్యదర్శులు గోవికారి నరేష్ ఎండ్ర సాయి గణేష్, సీనియర్ క్రీడాకారుడు ఎండ్ర లక్ష్మి నారాయణ , ఈతరం యువజన సంఘం సభ్యులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## కాంచని బాగమ్మ కు నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

**మునగాల, జూన్ 9 (మీడియా టుడే)-:**



మునగాల మండల కేంద్రంలోని న్యూ ప్రజ్ఞ హైస్కూల్ కరస్పాండెంట్ కాంచాని కృష్ణమూర్తి మాతృమూర్తి కంచాని బాగమ్మ సోమవారం రాత్రి అనారోగ్యంతో మరణించారని తెలిసి మంగళవారంఆమె స్వగ్రామమైన తుంగతుర్తి నియోజక ˇవర్గం, శాలిగౌరారం మండలం, ఇటుకలపాడు గ్రామంలో మృతురాలు కాంచని భాగమ్మ మృతదేహాన్ని కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ సందర్శించి, ఆమెమృతదేహానికిపూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని వ్యక్తం చేశారు,

## కులగణనలో డేటా ఎంట్రీ ఆపరేటర్లుగా విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు వేతనం చెల్లించాలి

**మున్సిపల్ కమిషనర్ కు పి ఆర్ టి యు -టీ స్ సభ్యుల వినతిపత్రం అందజేత**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 9 మీడియా టుడే**



వికారాబాద్ జిల్లా వికారాబాద్ మండల శాఖ ఆధ్వర్యంలో 2024 - కులగణనలో డేటా ఎంట్రీ ఆపరేటర్స్ గా విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు గౌరవ వేతనం చెల్లించాలని పి ఆర్ టి యు - టీఎస్ వికారాబాద్ మండలశాఖ ఆధ్వర్యంలో మున్సిపల్ కమీషనర్ కు మంగళవారం నాడు వినతి పత్రం అందజేశారు. అందుకు కమీషనర్ సానూకూలంగా స్పందించి డేటా ఎంట్రీ ఆపరేటర్స్ గా విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు గౌరవ వేతనం చెల్లించడానికి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు - టీఎస్ వికారాబాద్ మండల అధ్యక్షులు శ్రీనివాస్,అధ్యక్షులు సతీష్ కుమార్, ప్రధాన కార్యదర్శి రాఘవేందర్ , రాష్ట్ర సభ్యులు వేణుగోపాల్ జిల్లా సభ్యులు చంద్రమౌళి, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు

## ధాన్యం అన్ లోడింగ్ వేగవంతం చేయాలి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

**సర్దాపూర్ వ్యవసాయ మార్కెట్ యార్డు**

**గోదాములను సందర్శించిన కలెక్టర్**

**రాజన్న సిరిసిల్ల మండల రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 9**



ధాన్యం అన్ లోడింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలని, హమాలీల సంఖ్యను పెంచి, అన్ లోడింగ్ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. మంగళవారం సిరిసిల్ల మున్సిపల్ పరిధి సర్దాపూర్ లోని వ్యవసాయ మార్కెట్ యార్డులోని గోదాముల్లో ధాన్యం అన్ లోడింగ్ చేస్తున్న తీరును అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. వాహనాల్లోని ధాన్యం హమాలీల సంఖ్యను మరింత పెంచి అన్ లోడింగ్ వేగవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని, అన్ లోడ్ అయిన వాహనాలను ధాన్యం లోడింగ్ కోసం ఇతర కేంద్రాలకు తరలించాలని సూచించారు. వ్యవసాయ మార్కెట్ యార్డులోని గోదాముల్లో ధాన్యం నిల్వ చేస్తున్న తీరు, గోదాముల సామర్థ్యం వివరాలను అధికారులను అడిగి ఆరా తీశారు. కొనుగోలు కేంద్రాల నుండి వాహనాలను జాప్యం చేయకుండా లోడింగ్ చేసి తరలించేలా పర్యవేక్షణ చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సందర్శనలో పౌర సరఫరాల అధికారి బుచ్చిబాబు, మేనేజర్ నరసింహ, సిరిసిల్ల, వేములవాడ తహసీల్దార్లు మహేష్, జయంత్ తదితరులు ఉన్నారు

## మహిళా సాధికారతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే సంజీవరెడ్డి



**నారాయణఖేడ్, జూన్ 9:** మహిళల ఆర్థికాభివృద్ధి, సాధికారత కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. మంగళవారం నారాయణఖేడ్ పట్టణంలో ఇందిర మహిళా శక్తి పథకం ఆధ్వర్యంలో నారాయణఖేడ్ మండల మహిళా సమైక్య సంఘం, కాంగ్టి మండల జననీ మహిళా మండల సమాఖ్యల ఆధ్వర్యంలో మహిళా శక్తి మహాసభకు బయలుదేరిన మహిళల కోసం ఏర్పాటు చేసిన బస్సులను ఎమ్మెల్యే జెండా ఊపి ప్రారంభించారు. హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించనున్న మహిళా శక్తి మహాసభకు నారాయణఖేడ్, కాంగ్టి మండలాల నుంచి సుమారు 100 మంది మహిళా ప్రతినిధులు ఈ బస్సుల్లో పాల్గొనడానికి బయలుదేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహిళలను స్వయం సమృద్ధులుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. ఇందిర మహిళా శక్తి పథకం ద్వారా మహిళలకు ఉపాధి, వ్యాపార అవకాశాలు కల్పిస్తూ ఆర్థికంగా బలోపేతం చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 553 మహిళా శక్తి బస్సులను టీజీఎస్ఆర్టీసీకి అప్పగించే కార్యక్రమం మహిళా సాధికారతలో చారిత్రాత్మక ఘట్టమని పేర్కొన్నారు. భవిష్యత్తులో మహిళా సంఘాలకు మరిన్ని రాయితీలు, ఆర్థిక సహాయం అందజేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మహిళా సంఘాల ప్రతినిధులు, అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు మరియు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# ములుగు మున్సిపాలిటీ బండారుపల్లిలో ఘనంగా స్వచ్ఛ సేవ కార్యక్రమం




**ములుగు మున్సిపాలిటీ బండారుపల్లి జూన్09(మీడియా టుడే)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా ములుగు మున్సిపాలిటీ పరిధిలోని బండారుపల్లి గ్రామం10వ మరియు 11వ వార్డులో స్వచ్ఛ సేవ కార్యక్రమం ముమ్మరంగా సాగింది. వార్డు కౌన్సిలర్ కేసెట్టి నవీన్ గారి ప్రత్యేక చొరవతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వార్డు పరిసరాలను శుభ్రం చేసి, పారిశుధ్యంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రముఖుల భాగస్వామ్యంఈ పారిశుధ్య మరియు సేవా కార్యక్రమంలో ములుగు ప్రాంతానికి చెందిన ప్రముఖులు స్వచ్ఛందంగా పాల్గొన్నారు:సముద్రాల సాలయ్య గారు స్వతంత్ర సమరయోధులు తన అమూల్యమైన మద్దతుతో వార్డు ప్రజల్లో స్ఫూర్తి నింపారు. పౌడాలా కిషోర్ గారు యూత్ సభ్యులు యువత తరఫున చురుకైన పాత్ర పోషిస్తూ శ్రమదానంలో పాల్గొన్నారు. వార్డు కౌన్సిలర్ పిలుపు ఈ సందర్భంగా 11వ వార్డు కౌన్సిలర్ కేసెట్టి నవీన్ గారు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలతో పాటు వార్డు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. పచ్చదనం-పరిశుభ్రతతోనే ఆరోగ్యకరమైన సమాజం సాధ్యమవుతుందని, ఇలాంటి సేవా కార్యక్రమాల్లో యువత, ప్రజలు నిరంతరం భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు ప్రజలు, మున్సిపల్ సిబ్బంది మరియు యువజన సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం

# ప్రతి రైతు భూసార పరీక్షలు చేయించుకోవాలి

**మునగాల జూన్ 9 (మీడియా టుడే)-:**

ప్రతి రైతు తన భూసార పరీక్షలు చేయించుకొని, భూమికి అవసరమైన పోషకాలను, ఎరువులను మాత్రమే వాడాలని కృషి విజ్ఞాన కేంద్రం గడ్డిపల్లి సస్య రక్షణ శాస్త్రవేత్త డి.ఆదర్శ తెలిపారు. మునగాల మండలంలోని నరసింహపురం గ్రామంలో గ్రామ సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో రైతులకు వ్యవసాయ శాఖ తరపున నేల సంరక్షణ, నేల ఆరోగ్యం పై అవగాహన కల్పించారు. కే.వి.కే గడ్డిపల్లి సస్య రక్షణ శాస్త్రవేత్త మంగళవారం నాడు ఖేత్ బచావో అభియాన్ (నేలలను రక్షించు కుందాం) పై అవగాహన కల్పించటం జరిగింది. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం గడ్డిపల్లి సస్య రక్షణ శాస్త్రవేత్త డి.ఆదర్శ మాట్లాడుతూ భూసారాన్ని కాపాడటానికి, రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి సహజ వ్యవసాయాన్ని చేయాలన్నారు. భూసార పరీక్షకు మట్టినమూనా సేకరించే విధానం పై అవగాహన కల్పించారు. అధికంగా రసాయన ఎరువులు వాడటం వల్ల భూసారం తగ్గిపోతోందని, వీటి వాడకాన్ని తగ్గించి, సేంద్రీయ మరియు సహజ వ్యవసాయ పద్ధతులను అవలంబించేలా రైతులకు అవగాహన కల్పించారు. దీని ద్వారా సాగు ఖర్చులు తగ్గుతాయి అని తెలియ జేశారు.



వాతావరణ మార్పులను తట్టుకుం టూ, ఎక్కువ దిగుబడి సాధించే ఆధునిక, పర్యావరణహిత వ్యవ సాయ పద్ధతులపై శిక్షణ ఇచ్చారు. అలాగే రైతులు నానో ఎరువుల వాడకాన్ని అలవాటు చేసుకోవాలని తెలిపారు. మండల వ్యవసాయ అధికారి రాజు మాట్లాడుతూ ఈ వానకాలం రైతులు నీటి వనరు ఆధారంగా మాత్రమే వరి పంట సాగు చేయాలని తెలియజేశారు. నీటి లభ్యత తక్కువగా ఉన్న దగ్గర ఆరు తడి పంటలు సాగు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ పంచాయతీ కార్యదర్శి గంద్ర బాలరాజు, రైతులు బారి లక్ష్మయ్య. వీరబోయిన వెంకన్న. వీరబోయిన వినోద్. బొమ్మ పెద్ద వెంకన్న, కేసగాని వెంకన్న, కారింగుల సైదులు, వీరబోయిన శ్రీను, బారి బొబ్బయ్య, బొమ్మ వెంకటేశ్వర్లు . రేపూరి బాబు.నారయ్య వెంకన్న కొమ్ముల య్య . చుక్కయ్య . నర్సింహారావు. వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

# సాలిడ్ వ్యర్థాల నిర్వహణపై అవగాహన ఉండాలి

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**సిరిసిల్ల మున్సిపాలిటీ డీఆర్సీలో సాలిడ్ వ్యర్థాల నిర్వహణ నిబంధనలు -2026పై అవగాహన కార్యక్రమం**



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 09**

సాలిడ్ వ్యర్థాల నిర్వహణపై అవగాహన ఉండాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు. " ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక " కింద 99 రోజుల కార్యాచరణలో భాగంగా తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో సిరిసిల్ల మున్సిపాలిటీ డీఆర్సీ (డ్రై రిసోర్స్ కలెక్షన్ సెంటర్) కేంద్రంలో సాలిడ్ వ్యర్థాల నిర్వహణ నిబంధనలు --2026 అమలుపై అవగాహన కార్యక్రమం నిర్వహించగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి నోడల్ అధికారి నూతన సాలిడ్ వ్యర్థాల నిర్వహణ నిబంధనల ముఖ్యాంశాలను వివరించారు. అనంతరం డీఆర్సీ కేంద్రంలో జరుగుతున్న వ్యర్థాల నిర్వహణ ప్రక్రియలను అధికారులకు ప్రత్యక్షంగా చూపిస్తూ క్షేత్రస్థాయి అవగాహన కల్పించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. వ్యర్థాల నిర్వహణలో భాగస్వామయ్యే అన్ని శాఖల అధికారులు కంపోస్ట్ షెడ్లను సమర్థవంతంగా వినియోగించుకోవాలని, తడి వ్యర్థాలు, పొడి వ్యర్థాలు, శానిటరీ వ్యర్థాలు, ప్రత్యేక సంరక్షణ వ్యర్థాలు అనే నాలుగు విభాగాలుగా వ్యర్థాల వేరు చేయడాన్ని కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. అలాగే బల్క్ వ్యర్థాల ఉత్పత్తిదారులను గుర్తించి నిబంధనల అమలులో ఎలాంటి నిర్లక్ష్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. నూతన సాలిడ్ వ్యర్థాల నిర్వహణ నిబంధనల అమలులో నిర్లక్ష్యం లేదా ఉల్లంఘనలకు సంబంధించి సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు జరిమానాలు విధించడంతో పాటు అవసరమైతే చట్టపరమైన చర్యలు కూడా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి షర్ఫుద్దీన్, సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, లోకేష్, తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి అసిస్టెంట్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ శ్రావణ్, స్వచ్ఛ భారత్ మిషన్ ఐఈసీ కన్సల్టెంట్, సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీల వార్డు అధికారులు, మండల పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్న చిన్నబోయినపల్లి గ్రంథాలయం

**గ్రంథాలయాన్ని పరిశీలించిన : జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు**

**ములుగు జిల్లా చిన్నబోయినపల్లి జూన్ 09( మీడియా టుడే)**

చిన్నబోయినపల్లి గ్రామ యువతకు పోటీ పరీక్షల సన్నద్ధతలో అండగా నిలుస్తున్న గ్రంథాలయాన్ని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు మంగళవారం పరిశీలించారు. గ్రంథాలయంలో అందుబాటులో ఉన్న పుస్తకాలు, యువత వినియోగం, సాధించిన ఫలితాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. చిన్నబోయినపల్లి గ్రామానికి చెందిన కానిస్టేబుల్ ధూపాటి సతీష్ 2024 సంవత్సరంలో గ్రామీణ యువతకు నాణ్యమైన అధ్యయన వనరులు అందించాలనే లక్ష్యంతో స్వచ్ఛందంగా ఈ గ్రంథాలయాన్ని ఏర్పాటు చేశారు. సుదూర ప్రాంతాలకు వెళ్లి వేలాది రూపాయలు వెచ్చించి కోచింగ్ తీసుకోలేని నిరుద్యోగ యువతకు గ్రామంలోనే పోటీ పరీక్షలకు అవసరమైన పుస్తకాలు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టారు. గ్రంథాలయంలో సుమారు రూ. 1.50 లక్షల విలువైన పోటీ పరీక్షల పుస్తకాలను అందుబాటులో ఉంచారు. గ్రూప్స్, పోలీస్, రైల్వే, బ్యాంకింగ్, ఉపాధ్యాయ నియామకాలు తదితర ప్రభుత్వ ఉద్యోగాలకు సంబంధించిన అధ్యయన సామగ్రిని యువత ఉచితంగా వినియోగించుకుంటున్నారు. ఈ గ్రంథాలయం ద్వారా చదువుకున్న యువతలో ఇద్దరు ఉపాధ్యాయులు, ఇద్దరు పోలీస్ కానిస్టేబుళ్లు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారు. అలాగే చిన్నబోయినపల్లి గ్రామానికి చెందిన హజారుద్దీన్ ఏకంగా నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికై గ్రామ యువతకు ఆదర్శంగా నిలిచారు



. గ్రామీణ ప్రాంత యువత అభివృద్ధికి ధూపాటి సతీష్ చేస్తున్న కృషి అభినందనీయమని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. వ్యక్తిగత చొరవతో విద్య, ఉపాధి అవకాశాల కోసం చేపడుతున్న ఇలాంటి కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని తెలిపారు . యువత తమ లక్ష్యాలను సాధించేం దుకు గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచిం చారు. ఈ సందర్భంగా ధూపాటి సతీష్ గ్రంథాలయ నిర్వహణ, యువతకు అందిస్తున్న సేవల గురించి జిల్లా కలెక్టర్‌కు వివరించారు. జిల్లా కలెక్టర్ ఆయనను అభినందించి, భవిష్యత్తులో మరింత మంది యువతకు ఉపయోగపడే విధంగా గ్రంథాలయాన్ని అభివృద్ధి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్య శాఖ అధికారి సిద్ధార్థ రెడ్డి , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ బస్సులు , ప్రైవేట్ బస్సుల ఫిట్నెస్ తనిఖీలు నిర్వహించాలి

**జిల్లా రవాణా శాఖ అధికారి జేఎన్ శ్రీనివాస్ కి వినతిపత్రం**

**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**



ఖమ్మం జిల్లాలో నడుస్తున్న స్కూల్ బస్సులు, ప్రైవేట్ బస్సులను పూర్తిస్థాయిలో తనిఖీ చేసి ,భద్రతా ప్రమాణాలు పాటిస్తున్న వాహనాలకు మాత్రమే ఫిట్నెస్ సర్టిఫికెట్లు జారీ చేయాలని ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ (ఏఐఆర్ టిడబ్ల్యుఎఫ్ - సీఐటీయూ) ఖమ్మం జిల్లా కమిటీ అధ్యక్షుడు వై విక్రమ్ , కార్యదర్శి జిల్లా ఉపేందర్ లు ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్ ఫెడరేషన్ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆర్టీవో జిల్లా కార్యాలయంలో జిల్లా రవాణా శాఖ అధికారి జేఎన్ శ్రీనివాస్ కి వినతిపత్రం అందజేశారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో విద్యార్థులు, సాధారణ ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని జిల్లాలోని అన్ని స్కూల్ బస్సులు , ప్రైవేట్ బస్సులపై ప్రత్యేక తనిఖీ డ్రైవ్ నిర్వహించాలని కోరారు . వాహనాల బ్రేకులు , టైర్లు , అత్యవసర ద్వారాలు , ఫస్ట్ ఎయిడ్ బాక్స్ , ఫైర్ ఎక్స్టింగ్విషర్ , బీమా పత్రాలు , అనుమతులు మరియు ఇతర భద్రతా ప్రమాణాలను క్షుణ్ణంగా పరిశీలించి అర్హత కలిగిన వాహనాలకు మాత్రమే ఫిట్నెస్ సర్టిఫికెట్లు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు . ప్రమాదాలు జరగకుండా ముందుగానే జాగ్రత్తలు తీసుకోవాలి అని కోరారు . ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జరుపుల ప్రమీల , మధు , టి. రాంబాబు లు పాల్గొన్నారు . అలాగే యూనియన్ నాయకులు ఏఐఆర్ టిడబ్ల్యుఎఫ్ సీఐటీయూ ఖమ్మం జిల్లా ప్రైవేట్ స్కూల్ బస్సు డ్రైవర్ల యూనియన్ జిల్లా నాయకులు శ్రీనివాస్ , నరేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు .

# కల్వకుర్తి డిపో మేనేజర్ గా షాలిని

మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి జూన్ 09




కల్వకుర్తి డిపో మేనేజర్ గా శాలిని బాధ్యతలు స్వీకరించనున్నారు కల్వకుర్తి డిపో మేనేజర్గా పనిచేసిన బి సుభాషిని ఖమ్మం జిల్లా ఇల్లెందు డిపోకు బదిలీ అయ్యారు అయితే ఇటీవల మహబూబ్నగర్ రివిజన్ పరిధిలోని ఎనిమిది మంది డిపో మేనేజర్లను బదిలీ చేసి పోస్టింగ్ ఇవ్వగా కల్వకుర్తి డిపో మేనేజర్ పెండింగ్లో ఉంచారు అయితే మహబూబ్నగర్ రివిజన్ పరిధిలోని ఏడు మంది డిపో మేనేజర్లుగా బాధ్యతలు స్వీకరించగా కల్వకుర్తి డిపో మేనేజర్ పెండింగ్ పెట్టడంతో హైదరాబాదులో ఈడీ కార్యాలయంలో అసిస్టెంట్ డిపో మేనేజర్ గా పనిచేస్తున్న శాలిని పదోన్నతి కల్పించి సోమవారం కల్వకుర్తి డిపో మేనేజర్ గా పోస్టింగ్ ఇచ్చారు డిపో మేనేజర్ల బదిలీలపై మీడియా టుడే మహబూబ్నగర్ రీవిజనల్ మేనేజర్ సంతోష్ ను వివరాలు కోరగా మీడియా టుడే జర్నలిస్టుకు పూర్తి వివరాలు తెలిపారు

# ప్రజా జీవితంలో మనం ఎన్నో పోరాటాలు చేస్తుంటాం:

**కానీ మన తల్లిపై ఎవరైనా దాడి చేస్తే ఆ బాధ చాలా వర్ణనాతీతం**

**-కేంద్ర మంత్రి బండి సంజయ్**



కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 09 :

కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ గత నెల నాకు ఒక విషయాన్ని చాలా లోతుగా అర్థమయ్యేలా చేసింది. రాజకీయ పోరాటాలు, ఒత్తిళ్లు, ద్వేషాలు ఎంత పెరిగినా,చివరికి మన అమ్మ క్షేమంగా,ఆరోగ్యంగా మనతో ఉండటం కన్నా ముఖ్యమైనది మరొకటి లేదని తెలుసుకున్నాను.నా అమ్మకు స్ట్రోక్ రావడం నన్ను లోపల నుంచి తీవ్రంగా కలచివేసింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన ఏక్ పేడ్ మా కే నామ్ పిలుపు మేరకు మా ఇంట్లో ఒక మొక్క నాటుతుండగా, ఆ క్షణాలన్నీ మళ్లీ నా కళ్ల ముందుకు వచ్చాయి.ఇది కేవలం ఒక మొక్క కాదు. నాకు జీవితంలో అన్నీ ఇచ్చిన నా తల్లి పట్ల ఉన్న ప్రేమకు, కృతజ్ఞతకు, ఆమె నాకు ఇచ్చిన ధైర్యానికి నికి ఇది ఒక ప్రతీక.నా తల్లి విలువను మాటల్లో పూర్తిగా చెప్పలేను.ఈ మొక్క కూడా ఆమె ప్రేమ,త్యాగం, ధైర్యం లాగే బలంగా, అందంగా, చిరస్థాయిగా ఎదగాలని నేను ప్రార్థిస్తున్నాను.ఏక్ పేడ్ మా కే నామ్: ఈ కార్యక్రమం వెనుక ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆలోచన ఎంతో అందమైన భావోద్వేగాన్ని కలిగి ఉంది. అది ప్రతి భారతీయుడి హృదయాన్ని తాకుతుంది.నాస్తి మాతృసమం త్రాణం, నాస్తి మాతృసమా ప్రియాతల్లి ఇచ్చే రక్షణకు సాటి లేదు. తల్లి ప్రేమకు సమానం మరెవ్వరూ లేరు.

# రైతులకు మరింత చేరువగా సహకార బ్యాంకింగ్ సేవలు

**-మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**-ఏదులాపురం మునిసిపల్ పరిధిలో జిల్లా కేంద్ర సహకార బ్యాంకు లిమిటెడ్ కరుణగిరి నూతన శాఖ ప్రారంభం**



మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :-



రైతులకు మరింత చేరువగా సహకార బ్యాంకింగ్ సేవలు అందనున్నాయని మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగు లేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఏదులాపురం మునిసిపల్ ప్రాంతంలోని కరుణగిరిలో జిల్లా కేంద్ర సహకార బ్యాంకు లిమిటెడ్ (డీసీసీబీ) నూతన శాఖను రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సంయుక్తంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ రైతులు, స్వయం సహాయక సంఘాలు, చిన్న వ్యాపారులు, సాధారణ ప్రజలకు బ్యాంకింగ్ సేవలు మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావడంలో ఈ నూతన శాఖ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో సహకార బ్యాంకింగ్ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తూ ప్రజలకు నాణ్యమైన ఆర్థిక సేవలు అందించడం ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.సహకార రంగం అభివృద్ధి చెందితే రైతులు ఆర్థికంగా మరింత బలోపేతం అవుతారని, వ్యవసాయ రుణాలు, పొదుపు పథకాలు, ఇతర బ్యాంకింగ్ సేవలు ప్రజలకు సత్వరంగా అందేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రులు వెల్లడించారు. డీసీసీబీ విస్తరణతో స్థానిక ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., సిపి సునీల్ దత్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఖాదర్ బాబా, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, ఏదులాపురం మున్సిపల్ చైర్పర్సన్ అనిత, వైస్ చైర్మన్ నవీన్, డీసీఓ గంగాధర్, ప్రజా ప్రతినిధులు, రైతులు, సంబంధిత అధికారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# గణపురం పోలీస్ స్టేషన్ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ.

**భూపాలపల్లి/గణపురం మీడియా టుడే జూన్ 9**

గణపురం మండల కేంద్రంలో జిల్లాలో పోలీసు సేవలను మరింత మెరుగుపర్చే దిశగా జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ మంగళవారం గణపురం పోలీస్ స్టేషన్ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా స్టేషన్ రికార్డులు, పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతి, సీసీ కెమెరాల పనితీరు, స్టేషన్ పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు. కేసుల దర్యాప్తును వేగవంతం చేయడంతో పాటు ప్రజల ఫిర్యాదులను సత్వరంగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణలో అప్రమత్తంగా వ్యవహరించి, నేరాల నియంత్రణకు సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని, ప్రజలకు నాణ్యమైన పోలీసు సేవలు అందించేలా పనిచేయాలని పోలీస్ సిబ్బందికి ఆదేశించారు.

# అదిలాలాబాద్ నియోజక వర్గంలో పెరిగిన బోరంచు శ్రీకాంత్ రెడ్డి గ్రాఫ్!

**వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పని తిరుపై రైతుల హర్షం**



మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాలాబాద్ జూన్09

రెక్కడుతే కాని డొక్కడని రైతులకు నేనున్నను అంటు బరోసా ఈస్తున్నారు ఆదిలాలాబాద్ వ్యవసాయ మార్కెట్ కామిటీ చైర్మన్ బోరాంచు శ్రీకాంత్ రెడ్డి.ఈటివాలా అదిలాబాద్ నియోజక వర్గంలో అయానా గ్రాఫ్తాజగా భారిగా పెరిగింది అని చెప్పక చెప్పాడంలో ఎలాంటి సంధేహం లెధు. తాజగా జిల్లా రాజకీయాల్లో అయాన ప్రత్యేక స్థానం సంపాదించారు. ప్రస్తుతం జిల్లా కాంగ్రెస్ పార్టీ రాజకీయాల్లో బోరంచు శ్రీ శ్రీకాంత్ రెడ్డి పేరు లేకుండా ఎ ఒక కార్యక్రము ఉండదు అని చెప్పక తప్పదు.అందరివాడుగా బోరంచు శ్రీకాంత్ రెడ్డి పేరు తెచ్చుకున్నారు.రైతు సమస్యల పట్ల ప్రతీ క్షణము అలోచిస్తు రైతులకు నేనునున్నను అంటు బరోసా ఈస్తున్నారు.మార్కెట్ కమిటీ చైర్మన్ గా భాద్యతలు చెపట్టిన తరువత ప్రతి క్షణం... పుర్తిగా రైతుల సంక్షేమం గురించి అలోచిస్తు సంబాధిత అధికారులతో సమీక్ష చెస్తున్నారు.ఈ సందర్భంగా నా జీవిత లక్ష్యం కేవలం రైతులకు సేవా,న్యాయం చేయాడం అన్నారు..ప్రస్తుత రాజకీయాల్లో బోరంచు శ్రీకాంత్ రెడ్డి లాంటి నాయకులు అతి తక్కువ వ్యక్తులు వుంటారు అని రైతులు చెబుతున్నారు. .సమాజిక సేవలో అయన చుపిన బాద్యత మరువరదు అని రైతులు అంటున్నారు. ప్రస్తుత పరిస్థిల్లో బోరంచు శ్రీకాంత్ రెడ్డి చెస్తున్నా పనితిరు పై రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో చాలా మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నా కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు లు ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ గ బోరంచు శ్రీకాకాంత్ రెడ్డి కి భద్యతలు అప్పాగించాడం పొట్ల రైతులు హర్షం వ్యక్తం చెస్తున్నారు.

# అంబేద్కర్తో గోడు చెప్పుకున్న న్యాయవాదులు

**శాంతియుత నిరసనకు అడ్డంకులా -పోలీసు పికెట్ ఎత్తివేయాలని ప్రభుత్వానికి డిమాండ్**

**జోగులాంబ గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి ( జూన్ 9 )**

జోగులాంబ గద్వాల జిల్లా కోర్టు సముదాయం నిర్మాణం కోసం అనంతపురం గుట్టల వద్ద కేటాయించిన స్థలాన్ని వ్యతిరేకిస్తూ గద్వాల బార్ అసోసియేషన్ సభ్యులు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రాన్ని సమర్పించారు.అంతకుముందు న్యాయవాదులు జిల్లా కోర్టు ప్రధాన గేటు వద్ద ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, వెంటనే పోలీసు పికెట్ను ఎత్తివేయాలని ఏకకంఠంతో డిమాండ్ చేశారు.అనంతరం నినాదాలు చేస్తూ అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీగా వెళ్లి వినతిపత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, కావలి నరసింహులు తదితరులు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం పోలీసుల ద్వారా తమ నిరసన శిబిరాన్ని తొలగించి తమ గొంతును నొక్కే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు.దీక్షా శిబిరం ఏర్పాటుకు అనుమతి కోరుతూ సంబంధిత అధికారులను సంప్రదిస్తే ఒకరు మరొకరి వద్దకు పంపిస్తున్నారని విమర్శించారు. ప్రజల సమస్యపై శాంతియుతంగా పోరాడుతున్న న్యాయవా దులకే ఈ పరిస్థితి ఉంటే ఇక గద్వాలలో పౌర హక్కులను కోరే సామాన్యుల పరిస్థితి ఇక ఎలా ఉంటుందో ఊహించవచ్చు అన్నారు.శాంతియుతంగా దీక్షలు చేపట్టదలచిన కోర్టు వద్ద పోలీసు పికెట్ ఏర్పాటు చేయడం అత్యంత దురదృష్టకరమని వారు పేర్కొన్నారు. సాధారణంగా శాంతిభద్రతలకు ముప్పు



ఉన్న ప్రాంతాల్లో పోలీసు పికెట్ ఏర్పాటు చేస్తారని, అలాంటి పరిస్థితులు లేని కోర్టు వద్ద పికెట్ ఏర్పాటు చేయడం ప్రభుత్వానికి సిగ్గుచేటు అన్నారు.ఇలాంటి చర్యలతో ప్రభుత్వం తన ప్రతిష్టను కోల్పోతుందని విమర్శించారు.గద్వాల కోర్టు చరిత్రలో ఇలాంటి పరిస్థితులు ఎన్నడూ ఏర్పడలేదని, తమ గోడును ఎవరికి చెప్పాలో తెలియక చివరకు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ను ఆశ్రయించి వినతిపత్రం సమర్పించామని న్యాయవాదులు తెలిపారు.జిల్లా కోర్టుకు ప్రజలకు అందుబాటులో ఉండే అనువైన స్థలాన్ని కేటాయించాలని, శాంతియుత నిరసనలకు ఆటంకాలు కల్పించకుండా ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించాలని వారు ప్రభుత్వానికి డిమాండ్ చేసారు.ఈ నిరసన కార్యక్రమంలో సీనియర్, జూనియర్ న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పోక్సో కేసులో సంచలన తీర్పు

**నిందితుడుకి 20 సంవత్సరాల జైలు శిక్ష, తో పాటు రు.5000/- జరిమానా..**

**పోలీసు--ప్రాసిక్యూషన్ సమన్వయంతో నిందితులకు వరుస శిక్షలు.**

**నిందుతుడికి శిక్ష పడటంలో కృషి చేసిన అధికారులను , పిపి,సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ.**



రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 9

గంభీరావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలో మైనర్ బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడిన (పోక్సో) కేసులో నిందుతుడికి 20 సంవత్సరాలు జైలు ,5000/- రూపాయల జరిమానా విధిస్తూ సిరిసిల్ల పోక్సో కోర్టు ప్రధాన న్యాయమూర్తి రాధికా జైస్వాల్ మంగళవారం రోజున తీర్పు వెల్లడించినట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు.

**కేసు వివరాలు.. ఇలా ఉన్నాయి**

గంభీరావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక మైనర్ బాలికను గోరింటాల గ్రామానికి చెందిన కోటగిరి శ్రీనివాస్ అనే వ్యక్తి వేధింపులకి గురి చేయగా బాధితురాలి తండ్రి ఫిర్యాదు మెరకు గంభీరావుపేట పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి అప్పటి సిరిసిల్ల డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి దర్యాప్తు అనంతరం నిందితుడిని రిమాండ్ కి తరలించారు.అనంతరం కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయడం జరిగింది.

**కోర్టు తీర్పు..**

కోర్టు విచారణలో భాగంగా అదనపు ఎస్పీ చంద్రయ్య పర్యవేక్షణలో కోర్టు మానిటరింగ్ ఎస్.ఐ రవీందర్ నాయుడు ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ శ్రీనివాస్,ఏఎం కానిస్టేబుళ్ నవీన్, పోక్సో కోర్టు కానిస్టేబుల్ వెన్నెల కోర్టులో 15 మంది సాక్షులను ప్రవేశపెట్టగా ప్రాసిక్యూషన్ తరుపున గత పబ్లిక్ ప్రాసిక్యూటర్ పెంట శ్రీనివాస్ గారు వాదించగా, శాస్త్రీయ ఆధారాలు, సాక్షులను పరిశీలించిన న్యాయమూర్తి నేరము రుజువు కావడంతో నిందితుడైన కోటగిరి శ్రీనివాస్ కి 20 సంవత్సరాలు జైలు శిక్ష , 5000/- జరిమాన విధించారు.సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకోలేరని , శిక్షల ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమని జిల్లా ఎస్పీ తెలిపారు.పోలీసులు మరియు ప్రాసిక్యూషన్ సమన్వయంతో వ్యూహాత్మకంగా న్యాయ విచారణ,న్యాయ నిరూపణ నిర్వహించి నిందితులకు తప్పనిసరిగా శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటారని తెలిపారు. ఈ కేసులో పకడ్బందీగా దర్యాప్తు చేపట్టి నిందితునికి శిక్ష పడటంలో కృషి చేసిన అదనపు ఎస్పీ చంద్రయ్య, అప్పటి డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, ప్రస్తుత డిఎస్పీ నాగేంద్రచారి,పబ్లిక్ ప్రాసిక్యూటర్ పెంట శ్రీనివాస్, గంబిరావుపేట ఎస్ఐ శ్రీకాంత్, కోర్టు మానిటరిశీగ్ ఎస్ఐ రవీందర్ నాయుడు,కోర్టు కానిస్టేబుల్ శ్రీనివాస్, సి ఎం ఎస్ కానిస్టేబుల్ నవీన్,పొక్సో కోర్టు కానిస్టేబుల్ వెన్నెల లను జిల్లా ఎస్పీ అభినందిచారు

# ప్రభుత్వ విద్యారంగంలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని మండల విద్యనాధికారికి వినతి

**ప్రైవేట్ మరియు కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజు దోపిడీని అరికట్టాలి**

**ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మంద అనిల్ కుమార్ డిమాండ్**



**ఇల్లంతకుంట మండల రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 9 :**

విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏ ఐ ఎస్ ఎఫ్ (ఏఐఎస్ఎఫ్) రాజన్న సిరిసిల్ల జిల్లా సమితి ఆధ్వర్యంలో ఇల్లంతకుంట మండల విద్యాధికారి (వీజూా) శ్రీనివాస్ కు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మంద అనిల్ కుమార్ మాట్లాడుతూ... ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయడం, విద్యార్థుల హక్కులను పరిరక్షించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. విద్యను వ్యాపారంగా మార్చే ధోరణిని అరికట్టాలని, విద్యార్థులు మరియు తల్లిదండ్రులపై పెరుగుతున్న ఆర్థిక భారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాలు, ఉపాధ్యాయుల ఖాళీలు, తాగునీరు, మరుగుదొడ్ల తరగతి గదుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు వసూలు చేస్తున్న అధిక ఫీజులను నియంత్రించి ఫీజుల నియంత్రణ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలి. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ పాఠశాలలో యూనిఫాంలు, పుస్తకాలు, స్టేషనరీ వస్తువుల విక్రయాలు నిర్వహిస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి. గుర్తింపు లేని మరియు ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలి. ఏఐఎస్ఎఫ్ జిల్లా వ్యాప్తంగా విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతుందని, సమస్యలు పరిష్కారం కాకపోతే ఆందోళన కార్యక్రమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి సొల్లు సాయి కుమార్ నాయకులు ఏం.రాజశేఖర్, ఏనుగుల అరవింద్ పాల్గొన్నారు

మీడియా టుడే
బుధవారం, జూన్ 10, 2026

## బ్లాక్ బెర్రీ ఐలాండ్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్ బోర్థడే హేమంత్ సహదేవరావు



**ములుగు జిల్లా తాడ్వాయి మండలం జూన్09(మీడియా టుడే)**

ములుగు జిల్లా తాడ్వాయి మండల ంలోని ఏటూరునాగారం హై వే రోడ్డు మార్గంలో ఉన్న బ్లాక్ బెర్రీ ఐలాండ్ ను మంగళవారం జిల్లా కలెక్టర్ బోర్థడే హేమంత్ సహదేవరావు సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బ్లాక్ బెర్రీ ఐలాండ్ పరిసర ప్రాంతాలను, వాచ్ టవర్ ను పర్యాటకులకు అందుబాటులో ఉన్న సౌకర్యాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

## ఖేడ్‌లో భారీ వర్షం

**రైతుల ముఖాల్లో ఆనందం**

**ఫర్టిలైజర్ దుకాణాల్లో విత్తనాల కొనుగోలుకు రైతుల రద్దీ**

**నారాయణఖేడ్, జూన్ 9:**



నారాయణఖేడ్ పట్టణం మరియు పరిసర ప్రాంతాల్లో మంగళవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. మృగశిర కార్తె ప్రారంభమైన నేపథ్యంలో కురిసిన ఈ వర్షంతో రైతుల ముఖాల్లో ఆనందం వెల్లివిరిసింది. కొన్ని రోజులుగా వర్షాల కోసం ఎదురుచూస్తున్న రైతులు వర్షం కురవడంతో వ్యవసాయ పనులపై దృష్టి సారించారు. వర్షం అనంతరం ఫర్టిలైజర్ దుకాణాలు, విత్తనాల విక్రయ కేంద్రాల వద్ద రైతులు పెద్ద సంఖ్యలో కనిపించారు. ఖరీఫ్ సాగుకు అవసరమైన విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసేందుకు రైతులు ఆసక్తి చూపుతున్నారు. ఇదే విధంగా మరిన్ని వర్షాలు కురిస్తే విత్తనాల విత్తకం వేగవంతమవుతుందని, సాగు విస్తీర్ణం పెరిగే అవకాశం ఉందని రైతులు అభిప్రాయపడుతున్నారు. వర్షం కురవడంతో వ్యవసాయ రంగంలో ఆశలు చిగురించాయని పలువురు రైతులు తెలిపారు.

## అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో కవి లక్ష్మణ్ గౌడ్‌కు సన్మానం

**అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు శనిగరపు రాజేందర్**



**భూపాలపల్లి/గణపురం మీడియా టుడే జూన్ 9**

గణపురం మండల కేంద్రానికి చెందిన కవి మాదాసు లక్ష్మణ్ గౌడ్ నీ అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది చైతన్య సరస్వతి పరిషత్ శ్రీశ్రీ కళావేదిక సంయుక్త ఆధ్వర్యంలో జూన్ 6 7 తేదీల్లో నిర్వహించిన ఏడవ ప్రపంచ తెలుగు సాహిత్య మహాసభలు సందర్భంగా గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ, రాజమండ్రిలో జరిగిన కార్యక్రమంలో మండల కేంద్రం చెందిన కవి మాదాసు లక్ష్మణ్ గౌడ్ కు విశిష్ట సాహితీ సేవా పురస్కారం ప్రదానం చేశారు బహుజన బీసీ బిడ్డ మాదాసు లక్ష్మీనారాయణ ఎస్సీ ఎస్టీ బీసీ చైతన్యం కోసం బహుజనులను ఐక్యత చేయడం కోసం వారి కవితలు ఉపయోగపడే విధంగా కవితలు రాయాలని అంబేద్కర్ సంఘం నాయకులు కోరారు ఈ కార్యక్రమంలో కట్ల శంకరయ్య దూడపాక దుర్గయ్య ముప్పిడి శంకర్ గడ్డం సదయ్య దూడపాక శ్రీనివాస్ చిలువేరు ఉదయాకర్ ఊరడి మురళి ఎలుక పెల్లి రఘుపతి బొచ్చు సాంబయ్య కుర్రి అశోక్ అక్కపాక సుధాకర్ జన్నే రాజు ఆనంద్ అక్కపాక సుమన్ పాల్గొన్నారు

## ముందు పాపను కాపాడుకుందాం నేనున్నా!

**- ఖమ్మం ఘోరంపై మంత్రి పొంగులేటి తీవ్ర ఆవేదన**

**- బాధితురాలికి 'నిమ్స్'లో అత్యున్నత వైద్యం.. నిందితుడికి కఠిన శిక్ష తప్పదు**

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**



ఖమ్మం నగరంలో బాలికపై జరిగిన అమానుష దాడి, హత్యాయత్నం ఘటనపై తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి, ఆవేదన వ్యక్తం చేశారు. సమాజం తలదించుకునేలా ప్రవర్తించిన ఆ కఠినాత్ముడిని చట్టపరంగా అత్యంత కఠినంగా శిక్షిస్తామని ఆయన స్పష్టం చేశారు. తల్లంపాడు గ్రామానికి చెందిన రేగళ్ల రమేశ్ కుమార్తెపై జరిగిన ఈ ఘాతుకం తనను తీవ్రంగా కలచివేసిందని, నిందితుడిపై తక్షణమే కఠిన చట్టాల కింద కేసు నమోదు చేయాలని పోలీసులను ఆదేశించారు.

**బాధితులకు పూర్తి అండ..**

విషయం తెలిసిన వెంటనే మంత్రి పొంగులేటి బాధిత బాలిక తండ్రితో, స్థానిక సర్పంచ్‌తో ఫోన్ లో మాట్లాడి పరామర్శించారు. "ముందు మన పాప ప్రాణాలను కాపాడుకుందాం, అధైర్యపడకండి.. నేనున్నా" అని ధైర్యం చెప్పారు. బాలికకు అత్యున్నత వైద్యం అందించడం కోసం తక్షణమే హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రికి తరలించాలని సూచించారు. పాప వైద్య ఖర్చులన్నింటినీ తానే భరిస్తానని, బాధిత కుటుంబానికి పూర్తి న్యాయం జరిగేలా చూస్తానని మంత్రి పొంగులేటి భరోసానిచ్చారు.

## అక్రమ నిర్బంధానికి వ్యతిరేకంగా ములుగు న్యాయవాదుల ఐక్యత

**ములుగు ప్రతినిధి జూన్09(మీడియా టుడే)**



ములుగు: తెలంగాణ అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్-2026 అమలులో ఉన్నప్పటికీ, నిబంధనలకు విరుద్ధంగా హైకోర్టు న్యాయవాది ఎస్.ఆర్.ఆర్. కిరణ్ కుమార్ వర్మను వెంకటాపురం పోలీసులు అక్రమంగా కస్టడీలోకి తీసుకోవడాన్ని ములుగు బార్ అసోసియేషన్ తీవ్రంగా ఖండించింది. కోర్టు ముందస్తు అనుమతి లేకుండా న్యాయవాదిని అరెస్ట్ చేయడం చట్టవిరుద్ధమని ములుగు అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో బార్ అసోసియేషన్ సభ్యులు బలమైన వాదనలు వినిపించారు. న్యాయవాదుల హక్కుల రక్షణకై అందరూ ఏకతాటిపైకి వచ్చి తమ ఐక్యతను చాటారు. ఈ కార్యక్రమంలో ములుగు బార్ అసోసియేషన్ అధ్యక్షులు బాలుగు చంద్రయ్య, ఉప అధ్యక్షులు రంగోజు బిక్షపతి, సీనియర్ న్యాయవాదులు ఎం. వినయ్ కుమార్, బజారు శ్యాంప్రసాద్, కన్నోజు సునీల్ కుమార్ మరియు పలువురు సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు

# ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

**-ట్రాఫిక్ ఏసీపీ యం.సుమన్ కుమార్**




**చిగురుమామిడి మండల రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 09 :**

సిద్దిపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను మంగళవారం ట్రాఫిక్ ఏసీపీ యం. సుమన్ కుమార్ సందర్శించి, సమగ్ర తనిఖీలు నిర్వహించారు. స్టేషన్‌లో అందుబాటులో ఉన్న వసతులు, సిబ్బంది పనితీరు మరియు రికార్డుల నిర్వహణను ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ తనిఖీ సందర్భంగా ఏసీపీ స్టేషన్ పరిసరాలను, సిబ్బంది హాజరును, ప్రస్తుతం పట్టణంలో జరుగుతున్న ట్రాఫిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ కార్యకలాపాలను మరియు ట్రాఫిక్ నిర్వహణ ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. ముఖ్యంగా స్టేషన్‌కు సంబంధించిన కింది అంశాలను ప్రత్యేకంగా తనిఖీ చేశారు. పెండింగ్‌లో ఉన్న ఈ-చలాన్ పరిష్కారాలు, పరిపాలనా రికార్డులను నిశితంగా తనిఖీ చేశారు. స్టేషన్ రికార్డుల నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూనే, స్టేషన్ పరిసరాల పరిశుభ్రతను నిరంతరం కాపాడుకోవాలని సూచించారు. అలాగే అందుబాటులో ఉన్న వివిధ సాంకేతిక పరికరాల పనితీరును పరిశీలించారు. పట్టణంలో ట్రాఫిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌ను మరింత బలోపేతం చేయాలని సిబ్బందిని ఆదేశించారు. రోడ్డు భద్రతా చర్యలు చేపట్టడం ద్వారా ప్రమాదాల నివారణకు కృషి చేయాలని, పెండింగ్‌లో ఉన్న వివిధ పనులను సత్వరం పరిష్కరించాలని ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్ సిబ్బందికి దిశానిర్దేశం చేశారు.

# నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలి

**- ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తుతో బాధితులకు న్యాయం చేయాలి.**

**సి.సి.టి.ఎన్.ఎస్. (2.0)లో ప్రతి కేసును సకాలంలో నమోదు చేసి నిరంతరం అప్డేట్ చేయాలి**

**రోడ్డు ప్రమాదాలు, ఆర్థిక నేరాలు, సైబర్ మోసాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలి.**

**మంత్లీ క్రైమ్ రివ్యూ సమావేశంలో అధికారులకు, స్టేషన్ రైటర్స్, సి.సి.టి.ఎన్. ఎస్., రైటర్స్ కు కీలక సూచనలు చేసిన జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు, ఐపీఎస్.,**

**జోగులాంబ గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి (జూన్ 9)**

గద్వాల జిల్లాలో నేరాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపడుతూ, ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు నిర్వహించి బాధితులకు పూర్తి న్యాయం జరిగేలా చూడాలని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు, ఐపీఎస్. అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన మంత్లీ క్రైమ్ రివ్యూ సమావేశంలో జిల్లా ఎస్పీ జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పనితీరు, పెండింగ్ కేసులు, దర్యాప్తు పురోగతి, నేరాల నియంత్రణ చర్యలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ప్రతి కేసులో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ఉండేలా చర్యలు తీసుకోవాలని, నేరస్తులకు చట్టప్రకారం శిక్ష పడేలా పకడ్బందీగా దర్యాప్తు చేయాలని సూచించారు. బాధితులకు న్యాయం చేయడం పోలీసుల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. అదేవిధంగా సి.సి.టి.ఎన్.ఎస్. (2.0) వ్యవస్థను సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు. ప్రతి కేసును సకాలంలో నమోదు చేసి, సంబంధిత వివరాలను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయడం ద్వారా దర్యాప్తు మరింత వేగవంతం అవుతుందని అన్నారు సి.సి.టి.ఎన్.ఎస్.లో అందుబాటులో ఉన్న అన్ని టూల్స్, ఫీచర్లను పూర్తిస్థాయిలో వినియోగించడం ద్వారా పారదర్శకత, సమాచార సమన్వయం, సేవల నాణ్యత మరింత మెరుగు పడుతుందని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాలు, ఆర్థిక నేరాలు, ఆన్‌లైన్ మోసాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని, ముఖ్యంగా సైబర్ నేరాల నివారణ కోసం గ్రామ స్థాయి వరకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అక్రమ గంజాయి రవాణా, మట్కా, జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో సీసీ కెమెరాల వ్యవస్థను విస్తరించి, అవి నిరంతరం పనిచేసేలా పర్యవేక్షించాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రమాదాలు ఎక్కువగా జరిగే బ్లాక్ స్పాట్స్ ను గుర్తించి సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ తగిన నివారణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ట్రాఫిక్ నిర్వహణను మెరుగుపరుస్తూ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు గ్రామ స్థాయి పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేయాలని, విలేజ్ పోలీస్ అధికారులు గ్రామాల్లో తరచూ పర్యటిస్తూ ప్రజలతో మమేకమై సామాజిక సమస్యలను తెలుసుకుని ముందస్తు సమాచార సేకరణకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ కె. శంకర్ గద్వాల డీఎస్పీ వై. మొగిలయ్య సర్కిల్ ఇన్స్పెక్టర్లు, జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్సైలు ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.



## గాంధీభవన్ లో ఆదివాసి చైర్మన్ శంకర్ నాయక్ అధ్యక్షతన గిరిజన ప్రజా ప్రతినిధుల సమావేశం

**గిరిజన రిజర్వేషన్ అమలు, అభివృద్ధి కోసం చారిత్రాత్మక నిర్ణయాలు**




**మిర్యాలగూడ, జూన్ 9 (మీడియా టుడే):**

హైదరాబాద్‌లోని గాంధీ భవన్ లో ఆదివాసి చైర్మన్ కేతావత్ శంకర్ నాయక్ అధ్యక్షతన గిరిజన ప్రజాప్రతి నిధుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి గిరిజన పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్, శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్, రాందాస్ నాయక్, మాజీ మంత్రివర్యులు రవీంద్ర నాయక్, మాజీ శాసన మండలి సభ్యులు రాముల నాయక్, టిపిసిసి అధికార ప్రతినిధి వెంకన్న నాయక్, రాష్ట్ర ఆదివాసి వైస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు (డీసీసీ అధ్యక్షులు), ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్ తో పాటు కాంగ్రెస్ పార్టీకి చెందిన గిరిజన నాయకులు హాజరయ్యారు. సమావేశం అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆదివాసి చైర్మన్ కేతావత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ గిరిజనుల రిజర్వేషన్ల అమలు, అభివృద్ధి కోసం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాలకు 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సూచనల మేరకు రాష్ట్రవ్యాప్తంగా 50 రోజుల బస్సు యాత్ర నిర్వహించాలని సమావేశంలో నిర్ణయించినట్లు తెలిపారు. ఈ బస్సు యాత్ర ద్వారా గిరిజన రిజర్వేషన్ల ప్రాముఖ్యత, వాటి ద్వారా గిరిజన సమాజానికి కలిగిన ప్రయోజనాలు, కాంగ్రెస్ పార్టీ గిరిజన సంక్షేమానికి చేసిన కృషిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లనున్నట్లు పేర్కొన్నారు. అలాగే రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, నియోజకవర్గాలను కవర్ చేస్తూ ఈ బస్సు యాత్ర కొనసాగుతుందని, యాత్ర ముగింపు సందర్భంగా హైదరాబాద్‌లో భారీ బహిరంగ సభను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సభకు రాష్ట్రవ్యాప్తంగా గిరిజనులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, పెద్ద ఎత్తున ప్రజలు హాజరయ్యేలా కార్యాచరణ రూపొందిస్తున్నట్లు వెల్లడించారు. గిరిజన హక్కుల పరిరక్షణ, రిజర్వేషన్ల అమలు, సంక్షేమ కార్యక్రమాల బలోపేతానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని కేతావత్ శంకర్ నాయక్ తెలిపారు.

# పచ్చిరొట్ట పంటల సాగుతో భూమి సారవంతం

**వ్యవసాయ సంచాలకులు బి. గోపి, ఐఏఎస్**

**మీడియా టుడే హైదరాబాద్, జూన్ 9:**

వ్యవసాయ భూముల్లో సేంద్రియ కర్బన పదార్థం తగ్గిపోవడం, నేల గట్టిపడటం, నీటి నిల్వ సామర్థ్యం క్షీణించడం, రసాయన ఎరువుల వినియోగం పెరగడం వంటి సమస్యలను అధిగమించేందుకు రైతులు పచ్చిరొట్ట పంటల సాగును విస్తృతంగా చేపట్టాలని వ్యవసాయ శాఖ సంచాలకులు బి. గోపి, ఐఏఎస్ సూచించారు. జనుము, జీలుగు, పిల్లిపెసర వంటి పచ్చిరొట్ట పంటలను ప్రధాన పంటలకు ముందు లేదా రెండు పంటల మధ్యకాలంలో సాగు చేసి, పూత దశలో భూమిలో కలియదున్నడం ద్వారా నేలలో సేంద్రియ కర్బన పదార్థం పెరిగి భూమి సారవంతమవుతుందని తెలిపారు. ఈ పంటలను భూమిలో కలపడం వల్ల నేల ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు ఉపయోగకరమైన సూక్ష్మజీవుల సంఖ్య పెరుగుతుందని పేర్కొన్నారు. పచ్చిరొట్ట పంటల వేర్ల వద్ద అభివృద్ధి చెందే సూక్ష్మజీవులు గాలిలోని నత్రజనిని భూమిలో స్థిరపరచి మొక్కలకు సహజ పోషకాలను అందిస్తాయని తెలిపారు. దీంతో రసాయన ఎరువుల అవసరం తగ్గి సాగు ఖర్చులు గణనీయంగా తగ్గే అవకాశం ఉంటుందని వివరించారు. మామిడి, జామ, నిమ్మ, కొబ్బరి, ఆయిల్ పామ్ వంటి పండ్ల తోటల మధ్య పచ్చిరొట్ట పంటలను సాగు చేసి వాటిని కలియదున్నడం లేదా చెట్ల చుట్టూ పరిచి ఉంచడం ద్వారా సహజసిద్ధమైన మల్చింగ్ ఏర్పడుతుందని తెలిపారు. దీనివల్ల భూమిలో తేమ ఎక్కువ కాలం నిల్వ ఉండటంతో పాటు కలుపు మొక్కల పెరుగుదల తగ్గి వేర్ల అభివృద్ధి మెరుగుపడుతుందని చెప్పారు. పచ్చిరొట్ట పంటలను పూత దశకు ముందే భూమిలో కలియదున్నడం ద్వారా భూమి ఆరోగ్యం మెరుగుపడి సుస్థిర వ్యవసాయానికి దోహదపడుతుందని పేర్కొన్నారు. పచ్చిరొట్ట పంటల వల్ల కలిగే ప్రధాన ప్రయోజనాలు: సేంద్రియ కర్బన పదార్థం పెరుగుతుంది భూమిలో తేమ ఎక్కువ కాలం నిల్వ ఉంటుంది ఉపయోగకరమైన సూక్ష్మజీవుల సంఖ్య పెరుగుతుంది సహజ నత్రజని లభిస్తుంది రసాయన ఎరువుల అవసరం తగ్గుతుంది కలుపు మొక్కల నియంత్రణ జరుగుతుంది వేర్ల పెరుగుదల మెరుగుపడుతుంది భూసారం మరియు దిగుబడులు పెరుగుతాయి ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా జిల్లా, మండల స్థాయి వ్యవసాయ అధికారులు మరియు వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులకు పచ్చిరొట్ట పంటల ప్రయోజనాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలని వ్యవసాయ సంచాలకులు ఆదేశించారు. రైతులకు ప్రోత్సాహకంగా పచ్చిరొట్ట విత్తనాలను 50 శాతం సబ్సిడీపై అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఈ సంవత్సరం 1,46,330 క్వింటాళ్ల పచ్చిరొట్ట విత్తనాలను సమకూర్చగా, అవి 11,73,688 ఎకరాలకు సరిపోతాయని పేర్కొన్నారు. ఇందుకోసం రూ. 118.88 కోట్ల సబ్సిడీని అందించేందుకు ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. ఇప్పటికే రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో 98,226 క్వింటాళ్ల పచ్చిరొట్ట విత్తనాలను అందుబాటులో ఉంచగా, రైతులు 53,256 క్వింటాళ్ల విత్తనాలను కొనుగోలు చేసినట్లు వెల్లడించారు. పచ్చిరొట్ట విత్తనాలు అవసరమైన రైతులు సమీప వ్యవసాయ కార్యాలయాన్ని సంప్రదించి పట్టాదారు పాస్‌పుస్తకం, ఆధార్ వివరాలను సమర్పించి ,పర్మిట్ పొంది ,సబ్సిడీపై విత్తనాలను పొందవచ్చని తెలిపారు. రైతులు పచ్చిరొట్ట పంటలను సాగు చేసి పూత దశలో కలియదున్నడం ద్వారా భూసారాన్ని పెంపొందించి, భూమి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని వ్యవసాయ సంచాలకులు బి. గోపి, ఐఏఎస్ పిలుపునిచ్చారు.

## ఇందిరా మహిళా శక్తి విజయోత్సవ సభకు తరలి వెళ్లిన ఆదర్శ మండల సమాఖ్య మహిళలు



**ఇల్లంతకుంట మండల రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 9**

మంగళవారం రోజు సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్లో మండల మహిళా సమాఖ్య లకు బస్సుల పంపిణీ, వడ్డీ రాయితీ చెక్కుల పంపిణీ,వడ్డీ లేని రుణాల పరిమితి ఐదు లక్షల నుండి పది లక్షలకు పెంపు కు సంబంధిత జీవో విడుదల లాంటి కార్యక్రమ నిర్వహణ కు సంబంధించి ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి విజయోత్సవ సభకు ఇల్లంతకుంట మండల సమాఖ్య కి కొనుగోలు చేసిన ఆర్టీసీ బస్సులో ( ఆదర్శ మండల సమాఖ్య బస్సు) మండల సమాఖ్య మరియు గ్రామ సమాఖ్య అధ్యక్షులు వివోఏలు వెళ్లడం జరిగింది.ఈ కార్యక్రమానికి ఏపిఎం కుమారస్వామి, మండల సమాఖ్య అధ్యక్షురాలు సౌమ్య, కార్యదర్శి మమత, కోశాధికారి సరస్వతి, అకౌంటెంట్ మంజుల, ఆశ కార్యకర్తలు, పోలీసు సిబ్బంది, ఆపరేటర్ శ్రీనివాస్, మరియు వివిధ గ్రామాల వివో అధ్యక్షులు, వివోఏలు, సభ్యులు పాల్గొన్నారు.

## భానోతు రాంధాని పార్థీవ దేహానికి నివాళులర్పించిన శాసనసభ్యుడు గండ్ర సత్యనారాయణ రావు



**భూపాలపల్లి/రేగొండ మీడియా టుడే జూన్ 9**

రేగొండ మండలం రామన్నగూడెం తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త భానోతు రాంధాని సోమవారం అర్ధరాత్రి గుండెపో టుతో ఆకస్మికంగా మరణించారు.ఈ విషాదకర వార్త తెలుసుకున్న భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మంగళవారం రామన్నగూడెం తండాకు చేరుకుని భానోతు రాంధాని పార్థీవ దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం రాంధాని కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే జీఎస్సార్, వారి మరణం పార్టీకి గ్రామానికి తీరని లోటని పేర్కొన్నారు.ఈ క్లిష్ట సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని సూచిస్తూ,వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొని భానోతు రాంధాని కి నివాళులర్పించారు.

## బిఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ నియోజక వర్గ ఇంచార్జి కంటారెడ్డి తిరుపతి రెడ్డి జన్మదిన వేడుకలు

**రక్త దాన శిబిరం..ఏర్పాటు**

**ఏడుపాయలలో ప్రత్యేక పూజలు.**



**మెదక్ మెదక్ జిల్లా మీడియా టుడే జోన్ 9**

బుధవారం రోజు బి ఆర్ ఎస్ నేత మెదక్ నియోజక వర్గ ఇంచార్జి కంటారెడ్డి తిరుపతి రెడ్డి జన్మదినం సందర్భంగా బుధవారం మెదక్ జిల్లా పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి భారీ ఎత్తున సంబరాలు నిర్వహిస్తున్నట్లు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కసిరెడ్డి మాణిక్య రెడ్డి తెలిపారు. పార్టీ జిల్లా కార్యాలయంలో రక్త దాన శిబిరం నిర్వహిస్తున్నట్లు చెప్పారు.కేక్ కటింగ్ అనంతరం ఏడుపాయాలలో దుర్గామాత సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు మాణిక్య రెడ్డి తెలిపారు.జిల్లా,నియోజక వర్గ మండల నాయకులు పాల్గొననున్నారు. అయా మండలల్లో మండల నాయకులు తిరుపతి రెడ్డి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయానికి చేరుకుంటారని ,అక్కిడి నుంచి ఏడుపాయల కు పార్టీ నాయకులు కార్యకర్తలతో తిరుపతి రెడ్డి ఏడుపాయల దుర్గామాత సన్నిధి కి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు మాణిక్య రెడ్డి తెలిపారు

## రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన చిన్న కాంట్రాక్టర్లు

### జీవో 17 లో మార్పులు చేసినందుకు గాను

**జగిత్యాల మీడియా టుడే- జూన్ 9**

తెలంగాణ రాష్ట్ర వసతి గృహాలలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెం.17 కారణంగా చిన్న కాంట్రాక్టర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ రంగంపై ప్రత్యక్షంగా సుమారు 15 వేల మంది, పరోక్షంగా 30 వేల మంది జీవనోపాధి పొందుతున్నారని తెలంగాణ రాష్ట్ర గురుకుల కాంట్రాక్టర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొంకటి లింగమూర్తి కోరడంతో ప్రభుత్వం అనుకూలంగా నిర్ణయం తీసుకోవడంతో ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు మంత్రులు శ్రీధర్ బాబుకు పొన్నం ప్రభాకర్ కు సమస్యలను వివరించి వినతిపత్రం అందజేసినట్లు ఓ ప్రకటనలో ఆయన పేర్కొన్నారు. చిన్న కాంట్రాక్టర్ల సమస్యలను సానుకూలంగా పరిగణించిన రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా యూనిట్ ఆధారంగా ఉన్న టెండర్లను వసతి గృహాల వారీగా మార్చడంతో పాటు సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో గతంలో అమలులో ఉన్న విధంగానే ఈఎండీ పై 40 శాతం రాయితీ కల్పించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల చిన్న కాంట్రాక్టర్లకు ఉపశమనం లభించి, వేలాది కుటుంబాలకు ఉపాధి భద్రత కలుగుతుందని ఆయన అన్నారు.

# మన చరిత్రను మనం తెలుసుకుందాం

**బుర్ర సంతోష్ (మెదక్ జిల్లా చరిత్ర పరిశోధకుడు)**

**హైదరాబాద్ మ్యూజియంలో వెయ్యేళ్ల నాటి అల్లాదుర్గం వర్ణచిత్రాలు**



**మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 9**

మెదక్ జిల్లా అల్లాదుర్గం (ప్రాచీన నామం: శ్రీవర్ధన కోట)లో 1967 లో జరిగిన తవ్వకాల సందర్భంగా వెలుగుచూసిన వెయ్యేళ్ల నాటి అరుదైన కుడ్యచిత్రాలు ప్రస్తుతం హైదరాబాద్ రాష్ట్ర పురావస్తు మ్యూజియంలో భద్రపరచబడి ఉన్నాయి. చెరువు ఎదురుగా ఉన్న దిబ్బలలో బయటపడిన చిన్న చాళుక్యకాల దేవాలయం గోడలపై ఈ చిత్రాలు గుర్తించ బడ్డాయి.ఈ చిత్రాలలో లకులీశుడు (శైవాగమ గురువు), ఉమామహేశ్వరుడు, మహేశ్వరుడు ప్రధానంగా కనిపిస్తారు. శాసనాధారాల ప్రకారం ఇవి పశ్చిమ చాళుక్యుల కాలానికి చెందినవిగా, క్రీ.శ. 11వ శతాబ్దం మధ్యకాలంలో రూపొందినవిగా పురావస్తు నిపుణులు నిర్ధారించారు.తవ్వకాలలో చిన్న మట్టిపాత్రలు, చిలుములు, బూడిద అవశేషాలు, ఎరుపు రంగు కుండపెం కులు వంటి పురావస్తువులు కూడా లభించాయి. భారతీయ కుడ్యచిత్ర కళా చరిత్రలో ఎల్లోరా ఫ్రెస్కోల తర్వాత అల్లాదుర్గం చిత్రాల ఆవిష్కరణ ఒక విశిష్ట ఘట్టంగా భావిస్తున్నారు.అల్లాదుర్గం ఒకప్పుడు శ్రీవర్ధనకోటగా ప్రసిద్ధి చెందిన చాళుక్యుల ముఖ్య కేంద్రంగా ఉండేదని అక్కడ లభించిన శాసనాలు తెలియజేస్తున్నాయి. ఈ చారిత్రక సంపదను భావితరాలకు పరిచయం చేసి సంరక్షించాల్సిన అవసరం ఉందని చరిత్రాభిమానులు బుర్ర సంతోష్ మెదక్ చరిత్ర పరిశోధకుడు కోరుతున్నారు.

# ఆవుల పోట్లాటలో సింగరేణి కార్మికుడి తల్లి మృతి

**- పశువుల నియంత్రణకు చర్యలు తీసుకోవాలి - టిబీజీకేఎస్ వినతి.**

**మణుగూరు,జూన్ 09( మీడియా టుడే):**

పీవీ కాలనీలో ఆవుల పోట్లాటలో చిక్కుకుని ప్రకాశం ఖని ఓసీ-2లో ఆపరేటర్‌గా పనిచేస్తున్న చింతల శ్రీనివాస్ తల్లి చింతల ఎల్లమ్మ (80) మృతి చెందారు. మంగళవారం తెల్లవారుజామున బస్‌స్టాప్‌కు వెళ్తుండగా రహదారిపై పోట్లాడుకుంటున్న ఆవులు, ఎద్దులు ఆమెపైకి దూసుకెళ్లడంతో ఈ ఘటన చోటుచేసుకుంది.మృతురాలి పార్థివ దేహాన్ని సందర్శించిన మణుగూరు ఏరియా టిబీజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాలనీల్లో విచ్చలవిడిగా తిరుగుతున్న పశువుల వల్ల కార్మిక కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. గతంలో పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా చర్యలు తీసుకోకపోవడంతో పశువుల సంఖ్య పెరిగి ఈ విషాద ఘటన చోటుచేసుకుందని పేర్కొన్నారు.మరో ప్రమాదం జరగకముందే పశువుల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని ఇన్‌చార్జి ఎంపీడీవో, మండల పంచాయతీ అధికారి టి. వెంకటేశ్వరరావు, కూనవరం పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ రెడ్డిని కోరినట్లు తెలిపారు. బందెల దొడ్డి ఏర్పాటు చేసి కాలనీల్లో తిరుగుతున్న పశువులను తరలించాలని విజ్ఞప్తి చేశారు.టిబీజీకేఎస్ వినతిపై మండల పంచాయతీ అధికారి టి. వెంకటేశ్వరరావు సానుకూలంగా స్పందించి, పశువుల నియంత్రణకు చర్యలు చేపడతామని హామీ ఇచ్చినట్లు నాగెల్లి వెంకటేశ్వర్లు తెలిపారు.



# ఘనపూర్ మండల పరిధిలో విద్యార్థులకు ఘన సన్మానం



**మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 9**

మెదక్ జిల్లా వ్యాప్తంగా 100 శాతం ఉత్తీర్ణత సాధించిన 91 పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు , సన్మానకార్యక్రమం లో భాగంగా మంగళవారం రోజు మెదక్ జిల్లా కలెక్టర్ ఆడిటోరియంలో మెదక్ జిల్లా విద్యాధికారి రాజు అధ్యక్షతన జరిగినఅభినందన కార్యక్రమంలో పీఎం శ్రీ జడ్పీహెచ్ కూచన్ పల్లి పాఠశాల 100% ఉత్తీర్ణత సాధించడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాచారం మధుమోహన్ ను మెదక్ జిల్లా పాలానాదికారి ప్రతిమాసింగ్ ఘనంగా సన్మానించారు.అదే విధముగా గత సంవత్సరం పదవ తరగతి వార్షిక పరీక్షల్లో 560 ఆ పై మార్కులు సాధించిన ఉత్తమ ప్రతిభావంతులైన మండల పరిధిలోని ఇద్దరి విద్యార్థులకు సన్మాన సత్కార ప్రశంసలుభాగంగా హవేలీ ఘనపూర్ మండలం పరిధిలోని పిఎంసి జడ్పీహెచ్ఎస్ కూచన్ పల్లి విద్యార్థి దివ్య మరియు జడ్పిహెచ్ఎస్ ఘనపూర్ విద్యార్థిని తేజస్వినిలను జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ ప్రశంసాపత్రంతో అభినందించారు. పాఠశాల ఉపాధ్యాయులు శివరాజ్ , మల్లారెడ్డి , దేవ్లా వినోద్ పాల్గొన్నారు.

# కుక్క చెవిలో అరుదైన కాన్సర్ గడ్డలు

**- శస్త్ర చికిత్స ద్వారా తొలగించిన వైద్యులు**

**కోదాడ, జూన్ 09 (మీడియా టుడే)-:**

కోదాడ మండలం అడ్లూరు కాలనీకి చెందిన ఒక జంతు ప్రేమికుడి ఇంట్లో పెంచుకుంటున్న కుక్క పొద్దస్తమానం చెవులను కొట్టుకుంటూ కాళ్లతో గీరుతూ రాత్రి నిద్రపోకుండా చిరాకుగా ఉంటుంది. కుక్క అవస్థ గమనించిన యజమాని వైద్యంకోసం కోదాడ ప్రాంతీయ పశువైద్యశాలకు తీసుకు వచ్చారు. కుక్క చెవులను పరీక్షించిన అసిస్టెంట్ డైరెక్టర్ డా పి పెంటయ్య, కుక్కకు మత్తు ఇచ్చి చెవుల్లో పెరిగిన క్యాన్సర్ గడ్డలను తొలగించారు. మత్తు ఇచ్చినప్పటికీ చెవి లోపటి భాగంలో ఆపరేషన్ కావడంతో కుక్క మారి మాటికి మెలకువవస్తూ ఆపరేషన్ కి ఇబ్బంది కలిగించడంతో తొలిసారిగా ప్రజావైద్యంలో వాడే లోకల్ మత్తు స్ప్రే తెప్పించి వాడి విజయవంతంగా శస్త్ర చికిత్స ముగించారు. తిరిగి కాన్సర్ గడ్డలు పెరుగకుండా హోమియోపతి ఔషధాలు వాడకానికి ఇచ్చారు . అసిస్టెంట్ డైరెక్టర్ మాట్లాడుతూ 29 సంవత్సరాల సర్వీసులో ఇలాంటి చెవి కాన్సర్ ఇది తొలి సారి చూడడం అని, అరుదుగా వయస్సుమల్లిన కుక్కల్లో వచ్చే అవకాశం ఉంటుందని, కానీ 4 సంవత్సరాల వయస్సు కుక్కకి రావడం విశేషం అన్నారు.శస్త్ర చికిత్సలో పశువైద్య సహాయ శస్త్ర చికిత్సలు డా సిరిపురం సురేంద్ర, సిబ్బంది చంద్రకళ, సాగర్, రాజేష్ పాల్గొన్నారు.



## పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపీఎస్ తనిఖీలు

**మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 9**

మంగళవారం జిల్లా పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లోని వివిధ విభాగాలను మెదక్ జిల్లా అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, ఐపీఎస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బెల్ ఆఫ్ ఆర్మ్స్, ఆర్ఐ స్టోర్స్, డ్యూటీ ఆఫీసర్ విభాగాలను సందర్శించి అక్కడి పనితీరు, రికార్డుల నిర్వహణ, భద్రతా ప్రమాణాలను పరిశీలించారు.ముందుగా బెల్ ఆఫ్ ఆర్మ్స్‌ను తనిఖీ చేసిన అదనపు ఎస్పీ, ఆయుధాల భద్రత, నిర్వహణ విధానాలు, ఆయుధాల జారీ మరియు స్వీకరణకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ఆయుధాల నిర్వహణలో నిర్దేశిత నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని, ఎలాంటి లోపాలకు తావు లేకుండా చూడాలని సిబ్బందికి సూచించారు.అనంతరం ఆర్ఐ స్టోర్స్‌ను తనిఖీ చేసి పోలీసు శాఖకు సంబంధించిన సామగ్రి నిల్వలు, వాటి సంరక్షణ, పంపిణీ విధానాలను పరిశీలించారు. స్టోర్స్‌లోని వస్తువుల వివరాలను ఎప్పటికప్పుడు నవీకరించాలని, అవసరమైన సామగ్రి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తదుపరి డ్యూటీ ఆఫీసర్ విభాగాన్ని తనిఖీ చేసిన ఆయన, విధుల నిర్వహణ, రిజిస్టర్ల నిర్వహణ, సమాచార నమోదు విధానాలను పరిశీలించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని, అధికారిక రికార్డులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు.ఈ సందర్భంగా పోలీసు శాఖలో క్రమశిక్షణ, పారదర్శకత, బాధ్యతాయుతమైన విధుల నిర్వహణకు ప్రాధాన్యత ఇవ్వాలని అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ తెలిపారు. తనిఖీలలో ఆర్ఐ శైలందర్, ఆర్ఎసై నరేష్, హరీష్ రెడ్డి, మహిపాల్, సిబ్బంది పాల్గొన్నారు.



## రైతులకుమరింతచేరువగా సహకార బ్యాంకింగ్ మంత్రులు పొంగులేటి, తుమ్మల

**నేలకొండపల్లి జూన్ 9 మీడియా టుడే**

కరుణగిరి,చెరువు మాదారం నూతన డీసీసీబీ శాఖల ప్రారంభంరూ.20 వేల కోట్ల రుణమాఫీతో రైతులకు అండగా నిలిచాం.రైతులు, స్వయం సహాయక సంఘాలు, గ్రామీణ ప్రజలకు బ్యాంకింగ్ సేవలను మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం,సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.పాలేరు నియోజకవర్గ పరిధిలోని ఏదులాపురం మున్సిపాలిటీ పరిధి కరుణగిరి డిసిసిబి బ్రాంచిని వరంగల్ క్రాస్ రోడ్డులో, నేలకొండపల్లి మండలం చెరువు మాదారం డిసిసిబి బ్రాంచిని చెరువు మాదారం గ్రామంలో మంత్రులు పొంగులేటి, తుమ్మల, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సీపీ సునీల్ దత్‌లతో కలిసి సంయుక్తంగా ప్రారంభించారు. ?ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ... ప్రైవేట్, కమర్షియల్ బ్యాంకులతో పోటీగా డీసీసీబీ శాఖలు ఆధునిక ఆర్థిక సేవలు అందిస్తున్నాయని హర్షం వ్యక్తం చేశారు. గత ఆర్థికసంవత్సరంలో ఖమ్మం డీసీసీబీ రూ.5 కోట్ల లాభాలను ఆర్జించిందని కలెక్టర్ పేర్కొన్నారు.



## జిల్లా రవాణా శాఖ అధికారిని కలిసిన ప్రైవేట్ ట్రావెల్స్ యజమానులు



**జగిత్యాల మీడియా టుడే జూన్9**

జగిత్యాల జిల్లాకు నూతనంగా వచ్చిన జిల్లా రవాణా శాఖ అధికారిని మరియు వెహికల్ ఇన్స్పెక్టర్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన ప్రైవేట్ ట్రావెల్స్ పాత బస్టాండ్ యూనియన్ సభ్యులు..జిల్లా రవాణా శాఖ అధికారిని కలిసిన వారిలో పాత బస్టాండ్ ప్రైవేట్ ట్రావెల్స్ అధ్యక్షులు సయ్యద్బాల్ భాయ్, రఘుపతి రెడ్డి, చారి, నవీన్, కిషన్, మరియు ప్రైవేట్ ఆర్టీసీ బస్ అసోసియేషన్ అధ్యక్షులు వేణుగోపాల్, జనరల్ సెక్రెటరీ చుక్క వేణుగోపాల్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు

## వర్కింగ్ మెట్ సేవలతో ఉపాధి హామీ కూలీలకు ఇబ్బంది లేకుండా చూడాలి

### బిజెపి మండల అధ్యక్షులు పారెల్లి మహేష్

**చిలుకూరు :-జూన్ 9(మీడియా టుడే )**



చిలుకూరు మండలంలోని అన్ని గ్రామాలలో ఉపాధి హామీ కూలీల హాజరు నమోదు చేసేటప్పుడు ఫోటోలు ఆన్లైన్లో అప్లై చేయడానికి వర్కింగ్ మెట్ సదుపాయంతో కూలీలకు ఇబ్బంది కలగకుండా ఫోటోలు ఆన్లైన్ చేయాలని కొందరు ఫీల్డ్ అసిస్టెంట్లు వర్కింగ్ మెట్లను తరచూ మారుస్తూ ఆన్లైన్ రావట్లేదు అనే సాకుతో కొన్ని గంటలు తరబడి హాజరు నమోదు చేయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని కొందరు కూలీలతో బెరసారాలు కూడా మాట్లాడుకొని వర్కింగ్ మెట్లగా తమ అనుచరులను కొనసాగిస్తున్నారని తమ దృష్టికి ఈ అంశం వచ్చిందని ఇటువంటివి మరలా పునరావృతం అయితే ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి, కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ సెక్రటరీ వరకు తీసుకెళ్తామని భాజపా మండల అధ్యక్షులు పారెల్లి మహేష్ ఒక ప్రకటనలో పాత్రికేయుల ద్వారా అధికారులకు తెలియజేయాలని చెప్పారు ఈ కార్యక్రమంలో భాజపా మండల ప్రధాన కార్యదర్శులు రామినేని నరసింహా వర్మ, కొండ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు తిప్పిరిశెట్టి బసవయ్య, బోడ అనిల్ కుమార్ నాయక్, జిల్లా కార్యవర్గ సభ్యులు కట్ట కోల వెంకటమ్మ, బత్తిని శ్రీనివాస్, రణబోతు వెంకట రెడ్డి, కోడారు సుదర్శన్, మోదుగు శ్రీనివాసరెడ్డి పలు గ్రామాల బూత్ అధ్యక్షులు మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## పెళ్లిరోజు సందర్భంగా అనాధలకు పండ్లు, బ్రెడ్స్ పంచిన డా.సుదర్శన్ దంపతులు

**డాక్టర్ నారపోగు సుదర్శన్ (దంపతులు )**

**జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్.**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

నగరంలోని రోటరీ నగర్ లో బైపాస్ రోడ్డు గల అన్నం ఫౌండేషన్ సేవా సంస్థ అనాధ ఆశ్రమంలో డాక్టర్ నారపోగు సుదర్శన్ దంపతుల 26వ పెళ్లిరోజు సందర్భంగా పండ్లు, బ్రెడ్స్ వితరణ కార్యక్రమం జరిగిన ది. ఆశ్రమ నిర్వాహకులు అన్నం శ్రీనివాసరావుని సంప్రదించగా ఈ కార్యక్రమానికి సంబంధించి కావలసిన అన్ని ఏర్పాట్లు చేసి అన్ని విధాల సహకరించారు. ఈ సందర్భంగా డాక్టర్ సుదర్శన్ దంపతులు అనాధలతో మమేకమై తన స్వహస్తా లతో అనాధలకు పండ్లు పంచారు. ఈ సందర్భంగా అనాధలు ఆశ్రమ నిర్వాహకులు డాక్టర్ నారపోగు సుదర్శన్ దంపతులు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకున్నారు.

## నేరాల నియంత్రణతో పాటు కేసులను త్వరితగతిన ఛేదించాలి

**మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానం అందిపుచ్చుకోవాలి**

**బహిరంగ ప్రదేశాల్లో మద్యపాన సేవనంపై ప్రతి రోజు సాయంత్రం ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలి**

**జిల్లా ఎస్పీ మహేష్ బి. గీత**



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 9** : జిల్లాలో నేరాల నియంత్రణతో పాటు నమోదైన కేసులలో నాణ్యమైన దర్యాప్తుతో నిందితులకు శిక్ష పడేలా చర్యలు చేపట్టి బాధితులకు న్యాయం అందించేలా పనిచేయాలని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే అధికారులకు ఆదేశించారు.జిల్లా పోలీస్ కార్యాలయంలో ఈరోజు సిరిసిల్ల సబ్ డివిజన్ పోలీస్ అధికారులతో నెలవారీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.... జిల్లాలో సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి నేరాల నివారణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించి నేరాల దర్యాప్తు, నేరస్తుల గుర్తింపు, కేసుల నిర్వహణలో వేగం, పారదర్శకత పెంచాలని తెలిపారు.సీసీటీఎన్ఎస్ 2.0 (Crime and Criminal Tracking Network & Systems) మరియు ఈ-సాక్ష్య (e-Sakshya) వ్యవస్థలను పూర్తిస్థాయిలో వినియోగించి డిజిటల్ ఆధారాల సేకరణ, భద్రపరిచే ప్రక్రియను మరింత బలోపేతం చేయాలని అధికారులను ఆదేశించారు. సివిల్,భూ వివాదాలపై అనుసరించాల్సిన ప్రామాణిక విధానాలు (ఎస్ఓపీ) గురించి పోలీస్ అధికారులకు స్పష్టమైన అవగాహన ఉండాలని పేర్కొన్నారు. దొంగతనాల నివారణకు ప్రతి సర్కిల్ పరిధిలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అసాంఘిక కార్యకలాపాలు అయిన గంజాయి,ఇసుక, పిడియాస్ రైస్ అక్రమ రవాణా , గ్యాంబ్లింగ్ పై ఆకస్మిక తనిఖీలు చేపడుతూ కేసులు నమోదు చేయాలని ఆదేశించారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో గంజాయి కేసులలో నిందుతులుగా ఉన్న వారిపై నిఘా ఉంచలని, గంజాయి కిట్ల సహాయంతో యూరిన్ టెస్ట్ లు నిర్వహించి గంజాయి తాగే వారిని, వారికి సరఫరా చేసే వారిని గుర్తించి కేసులు నమోదు చేయాలని అధికారులకు సూచించారు. పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రతి రోజు సాయంత్రం వాహనాల తనిఖీలు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు.బహిరంగ ప్రదేశాల్లో మద్యపాన సేవనాన్ని అరికట్టేందుకు ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతిరోజూ సాయంత్రం ప్రత్యేక తనిఖీలు నిర్వహించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రజలకు రోడ్డు భద్రత, సైబర్ నేరాలు, మాధకద్రవ్యాల వలన కలుగు అనర్థాలపై,మహిళ భద్రత మొదలు అంశాలపై అగహన కల్పించాలన్నారు.ఈసమావేశంలో డిఎస్పీ నాగేంద్రచారి, సిఐ లు శ్రీనివాస్, నాగేశ్వరరావు, వెంకటేష్ , మొగిలి, ఎస్ఐ లు ,ఐటి కోర్ సిబ్బంది, డిసిర్బీ సిబ్బంది పాల్గొన్నారు.

## రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఎస్పీ వార్షిక తనిఖీ

**రికార్డుల నిర్వహణ, పెండింగ్ కేసులపై సమగ్ర సమీక్ష - నాణ్యమైన దర్యాప్తుతో బాధితులకు సత్వర న్యాయం అందించాలి**

**రౌడీషీటర్లు, సస్పెక్ట్‌లపై నిరంతర నిఘా కొనసాగించాలి -ట్రాఫిక్ నిబంధనలు పాటించడంలో పోలీసులే ఆదర్శంగా నిలవాలి.**

**మెదక్ జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు ఐపీఎస్**



**మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 9**

మంగళవారం మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ మెదక్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో వార్షిక తనిఖీలలో భాగంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని పరిపాలన, నేరాల దర్యాప్తు, రికార్డుల నిర్వహణ, సిబ్బంది పనితీరును సమగ్రంగా పరిశీలించారు. ఎఫ్ఐఆర్‌ల నమోదు విధానం, స్టేషన్ డైరీలు, పెండింగ్ కేసుల పురోగతి, రౌడీ షీట్లు, సస్పెక్ట్ షీట్లు, బీట్ బుక్స్, సీజ్ ప్రాపర్టీ రికార్డులు, వారెంట్ల అమలు, సీసీటీఎన్ఎస్ నమోదు విధానం తదితర అంశాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అలాగే పోలీస్ స్టేషన్ సిబ్బందికి కేటాయించిన సామగ్రి, సర్వీస్ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్‌లో ఎలాంటి పెండెన్సీ లేకుండా రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఉండాలని సూచించారు. బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా నాణ్యమైన దర్యాప్తు చేపట్టాలని, ప్రతి దశలో పారదర్శకత, జవాబుదారీతనం పాటించాలని ఆదేశించారు. నిష్పక్షపాత విధుల ద్వారానే ప్రజల విశ్వాసాన్ని పొందవచ్చని పేర్కొన్నారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ వారి సమస్యలను ఓర్పుతో విని చట్టపరమైన సహాయం అందించాలని సిబ్బందికి సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతిరోజూ వాహన తనిఖీలు నిర్వహించాలని, ట్రాఫిక్ నిబంధనల అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిశుభ్రత, రికార్డుల నిర్వహణ, సిబ్బంది క్రమశిక్షణ వంటి అంశాలపై కూడా ఎస్పీ సంతృప్తి వ్యక్తం చేస్తూనే మరింత మెరుగైన పనితీరు కనబర్చాలని సూచించారు. అలాగే రౌడీషీటర్లు, సస్పెక్ట్ షీట్లలో ఉన్న వ్యక్తులపై నిరంతర నిఘా ఉంచాలని, వారి కదలికలు, ప్రవర్తనను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ వారి ప్రస్తుత స్థితిగతులను తెలుసుకోవాలని సిబ్బందికి సూచించారు. నేరాల నియంత్రణలో బీట్ వ్యవస్థను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. అనంతరం స్టేషన్ సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించిన ఎస్పీ, వారి విధుల నిర్వహణకు సంబంధించిన అంశాలతో పాటు వ్యక్తిగత సమస్యలను కూడా అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది సంక్షేమానికి జిల్లా పోలీస్ శాఖ ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొంటూ, వ్యక్తిగత ఇబ్బందులు ఉన్న వారు ప్రతి శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో తనను నేరుగా కలవవచ్చని తెలిపారు. దీంతో సిబ్బంది సమస్యలను స్వేచ్ఛగా తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్, సీఐలు జార్జ్, సందీప్ రెడ్డి, ఎస్ఐ లింగం తదితర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ ఆత్మగౌరవ గీతానికి చిరస్మరణీయ నివాళి

**ఘట్కేసర్‌లో 'అందెశ్రీ స్మృతి వనం' ఏర్పాటు**

**స్మృతి వనం పనులను పరిశీలించిన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా: ఘట్కేసర్ సర్కిల్: జూన్ 09**

తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని తన కలంతో ప్రజల్లో రగిలించిన మహాకవి, ప్రజా గాయకుడు, రాష్ట్ర గేయ రచయిత అందెశ్రీ స్మృతిని చిరస్థాయిగా నిలిపేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోంది. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఘట్కేసర్ సమీపంలోని ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) పక్కన ఏర్పాటు చేయనున్న 'అందెశ్రీ స్మృతి వనం' స్థలాన్ని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మంగళవారం పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమ చరిత్రలో అందెశ్రీది ప్రత్యేక స్థానం అని పేర్కొన్నారు. తన గీతాలు, రచనల ద్వారా తెలంగాణ భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు అందెశ్రీ సేవలకు గుర్తింపుగా ఈ స్మృతి వనాన్ని అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు.ఘట్కేసర్‌లో ప్రభుత్వం ఎకరం 22 గుంటల భూమిని ఇందుకోసం కేటాయించిందని మంత్రి వెల్లడించారు. ఇది కేవలం ఒక ఉద్యానవనం మాత్రమే కాకుండా, తెలంగాణ సాహిత్య, సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకగా నిలిచే స్మారక క్షేత్రంగా రూపుదిద్దుకోనుందని చెప్పారు.అందెశ్రీ జీవిత విశేషాలు, ఉద్యమంలో ఆయన పాత్ర, సాహిత్య సేవలను భావితరాలకు చేరవేసే విధంగా స్మృతి వనాన్ని అభివృద్ధి చేస్తామని మంత్రి పేర్కొన్నారు. తెలంగాణ చరిత్రను, ఉద్యమ స్ఫూర్తిని యువతకు పరిచయం చేసే జ్ఞాపక చిహ్నంగా ఈ ప్రాంగణం నిలవాలన్నదే ప్రభుత్వ సంకల్ప మన్నారు. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును త్వరిత గతిన పూర్తి చేయడం తన బాధ్యతగా భావిస్తున్నట్లు తెలిపారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి మాట్లాడుతూ స్మృతి వనం అభివృద్ధి కోసం ఆర్ అండ్ బి శాఖ ఆధ్వర్యంలో సుమారు రూ.4 కోట్ల అంచనా వ్యయంతో ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. త్వరలోనే టెండర్ల ప్రక్రియ ప్రారంభించి పనులు చేపట్టనున్నట్లు వెల్లడించారు. అభివృద్ధి పనులు పూర్తయిన అనంతరం స్మృతి వనాన్ని నిర్వహణ కోసం హెచ్ఎండీఏకు అప్పగించనున్నట్లు చెప్పారు.స్మృతి వనంలో అందెశ్రీ విగ్రహం, ఆయన జీవిత చరిత్రను ప్రతిబింబించే శిలాఫలకాలు, తెలంగాణ ఉద్యమ గీతాల ప్రదర్శన గ్యాలరీ, సాహిత్య వేదిక, పచ్చదనంతో కూడిన ప్రత్యేక ఉద్యానవనం, సందర్శకులకు అవసరమైన సౌకర్యాలను ఏర్పాటు చేసే దిశగా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు అధికారులు తెలిపారు.తెలంగాణ ఆత్మగౌరవాన్ని గీతంగా మలిచిన మహాకవి అందెశ్రీకి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఈ గౌరవం, తెలంగాణ సాంస్కృతిక చరిత్రలో ఒక మైలురాయిగా నిలవనుంది.

## కాంట్రాక్ట్ నిర్లక్షం వల్ల ప్రజల ప్రాణాలు పోతుంటే అధికారులు పట్టించుకోరా?

**భైంసా జూన్ 09 మీడియా టుడే జిల్లా ప్రతినిధి:**

భైంసా నుండి బోధన్ వరకు నిర్మిస్తున్న జాతీయ రహదారి కాంట్రాక్ట్ నిర్లక్షం వల్ల ప్రజల ప్రాణాలు పోతుంటే అధికారులు చూసి చూడనట్లు ఉంటున్నారని ఈ ఫోటో ద్వారా గమనించవచ్చు స్థానికులు ప్రకారం మంగళవారం అర్ధ రాత్రి సుమారు 2 గంటలకు దేగాం గ్రామంలో ఆర్టీసీ బస్టాండ్ వద్ద మురుగు కాలువ కోసం జాతీయ రహదారి పైన కాంట్రాక్ట్ దారుడు బ్రిడ్జి కోసం జేసీబీ తో భారీ గుంత తవ్వి కొన్ని నెలలు పాటు అలాగే వదలి పెట్టారు, ఎందుకంటే అదే గ్రామానికి చెందిన ఒక వ్యక్తి నా ఇల్లు ముందర నుంచి మురుగు కాలువ నిర్మించవద్దు వద్దు తెలంగాణ గ్రామీణ బ్యాంక్ వద్ద మురుగు కాలువ బ్రిడ్జి సుమారు 50 సంవత్సరాలు నుంచి అక్కడ ఉండడంతో రహదారి నిర్మాణం కొరకుకాంట్రాక్ట్ దారుడు మూసివేసి ఆర్టీసీ బస్టాండ్ వద్ద మురుకు కాలువ నిర్మాణం చేస్తున్నాడు, గ్రామీణ బ్యాంక్ వద్ద ఉన్న మురుగు కాలువ నిర్మించి నా ఇల్లు దగ్గర మురుగు కాలువ బ్రిడ్జి నిర్మాణం చేయండి అని కాంట్రాక్ట్ దారుడు కు చెప్పిన గానీ వినడం లేదు అని కాంట్రాక్ట్ దారుడు జాతీయ రహదారి పైన భారీ గుంత తవ్వి అలాగే వదలడంతో గుంత వద్ద కాంట్రాక్ట్ దారుడు ఎలాంటి సూచికలు బోర్డు లు పెట్టుకోవడంతో మంగళవారం భైంసా నుంచి ఏర్టిక వాహనం లో కుటుంబం సభ్యులు కలసి నిజామాబాద్ వైపు బయలు దేరారు దేగాం గ్రామం వద్ద రహదారి నిదానం రోడ్డు ఉందని డ్రైవర్ గమనించక పోవడంతో ఒకే సారి మురుగు కాలువ లో దూసుకుపోయింది, దీంతో కారు లో ప్రయాణం చేస్తున్న వారికి స్వల్ప గాయాలు కావడంతో అక్కడ ఉన్న స్థానికులు వాళ్ళను బయటికి తీసి అంబులెన్స్ లో ఆసుపత్రికి పంపించారు. దేగాం బ్రిడ్జి నిర్మాణం చేసేటప్పుడు ఎలాంటి సూచికలు బోర్డు లేక పోవడంతో తండ్రి కూతురు కలసి ద్విచక్రం వాహనం తీసుకొని బాసర కు వస్తున్న క్రమంలో బ్రిడ్జి కింద పడి తండ్రి అక్కడక్కడే మృతి చెందాడు, కూతురు కు స్వల్ప గాయాలు అయ్యాయి అని స్థానికులు చెబుతున్నారు,తెలంగాణ గ్రామీణ బ్యాంక్ వద్ద బ్రిడ్జి నిర్మాణం చేసి ఆర్టీసీ బస్టాండ్ వద్ద బ్రిడ్జి నిర్మాణం చేయండి అని గ్రామ సర్పంచ్ సీరం సుష్మా రెడ్డి ఆధ్వర్యంలో ప్రజలా సమక్షంలో తీర్మానం రాసి కాంట్రాక్ట్ దారుడు కి ఇచ్చిన గానీ మార్పు రాలేదని గ్రామ ప్రజలు తెలిపారు, అతి త్వరగా జాతీయ రహదారి పైన బ్రిడ్జి నిర్మాణం చేసి ఎలాంటి సంఘటనలు జరగకుండా చూడాల్సి బాధ్యత కాంట్రాక్ట్ దారుడు ది అని గ్రామ ప్రజలు అన్నారు.



## నవనాథపురం నూతన కార్యవర్గాన్ని సన్మానించిన ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి



**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూన్ 9 :**
ఆర్మూర్ పట్టణ పరిధిలోని అంకాపూర్ గ్రామంలో ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి నివాసంలో నవనాథపురం నూతన కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్యే నివాసంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నవనాథపురం నూతన ప్రెస్ క్లబ్ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆర్మూర్ నియోజకవర్గంలో ఉన్న జర్నలిస్ట్ సోదరులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని అదేవిధంగా ప్రజలకు ఏ సమస్య వచ్చినా మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా నేరుగా వచ్చి ఎటువంటి సమస్యలు ఉన్న తన వంతు సమస్యను పరిష్కరించే ప్రయత్నం చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో నవనాథపురం నూతన కార్యవర్గ సభ్యులు అధ్యక్షులు సుంకరి మోహన్, ఉపాధ్యక్షులు షికారి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మేకల దినేష్, కోశాధికారి తొగర్ల రాజేందర్, గౌరవ అధ్యక్షులు సత్పుతే శ్రీనివాస్, సలహాదారులు బారడ్ గణేష్, సభ్యులు వినోద్, లిక్కి శ్రవణ్, సామా సురేష్, బొడ్డు శ్రావణ్, మరియాల వెంకటేష్, వారణాసి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## గౌరవ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి పై మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య చేసిన వాక్యాలు వెనక్కి తీసుకోవాలి

**నడిగూడెం, జూన్ 09(మీడియా టుడే)-:**



కోదాడ అభివృద్ధి ప్రదాత రాష్ట్రంలోనే కోదాడని అగ్రగామిగా నిలబెట్టాలని పోరాడుతున్న ఎమ్మెల్యే పద్మావతి గారిపై సత్యదూరం అయినటువంటి ఆరోపణ చేసిన బొల్లం మల్లయ్య వ్యాఖ్యలను కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు కాసాని శివ కృష్ణ తీవ్రంగా ఖండించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో మట్టి ,ఇసుక దంద నడిచిందని అలాగే ముడుపుల వసూళ్లకు పాల్పడ్డారని అభివృద్ధిని కుంటుపడేసారని కాంగ్రెస్ గవర్నమెంట్ వచ్చిన తర్వాత పద్మావతి సారథ్యంలో సుమారు 1500 కోట్ల రూపాయలతో కోదాడ అభివృద్ధి వైపు పరుగులు పెడుతుందని దాన్ని చూసి ఓర్వలేక వారికి వచ్చే మంచి పేరును సహించలేక ఈ విధంగా మల్లయ్య అసత్యమైన ఆరోపణలు చేయడం తగదని హితవు పలికారు. తక్షణమే వారు చేసిన వాక్యాలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు

## గణపేశ్వర ఆలయంలోఎస్ఐ సాంబమూర్తి ప్రత్యేక పూజలు

**భూపాలపల్లి/గణపురం మీడియా టుడే జూన్ 9**



భూపాలపల్లి ఎస్ఐ గా పనిచేస్తూ మహాదేవపూర్ ఎస్ హెచ్ ఓ గా బదిలీపై వెళ్తున్న మచ్చ సాంబమూర్తి మంగళవారం ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు నాగరాజు కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.

## పిల్లలకు పౌష్టికాహారం అందించాలి



**రాయికల్-మీడియా టుడే-జూన్ 9:**
పిల్లలకు సమతుల్యమైన పౌష్టికాహారం అందించాలని కౌన్సిలర్ పుర్రె శ్రీధర్ అన్నారు. రాయికల్ పట్టణంలోని మూడో సెంటర్ లో మంగళవారం కౌన్సిలర్ పుర్రె శ్రీధర్ ఆధ్వర్యంలో టిహెచ్ఆర్ పంపిణీ కార్యక్రమం...కొత్త గర్భిణీ నమోదు కార్యక్రమం నిర్వహించారు. గర్భిణీలకు, బాలింతలకు మూడు నుండి ఆరు సంవత్సరంలో పిల్లలకు కోడిగుడ్లు, బాలామృతం పంపిణీ చేశారు. పిల్లల ఎత్తును బరువులు ఎంయు ఏసీలు నమోదు చేసి వారి పోషణ స్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ పిల్లలతో తక్కువ బరువు మరియు పోషకాహార లోపం లేకుండా ప్రతి తల్లి తన బిడ్డకు సమతుల్యమైన పౌష్టికాహారంతో కూడిన ఆహారం అందించాలని, అలాగే గర్భిణీ బాలింతలకు కూడా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పద్మావతి, అంగన్వాడి టీచర్ బైరి వనీత, ఆయా భూమమ్మ, గర్భవతులు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల గోడౌన్లు, విక్రయ కేంద్రాలు తనిఖీ

**ప్రతి స్టాక్ పాయింట్ లో యూరియా నిల్వలు అందుబాటులో ఉండేలా పర్యవేక్షణ**

**రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా బుకింగ్ యాప్ ద్వారా ప్రణాళికాబద్ధంగా పంపిణీ**

**కలెక్టర్ ఇలా త్రిపాఠి వెల్లడి - నానో యూరియా వినియోగాన్ని ప్రయోగాత్మకంగా పరిశీలించండి**

**రైతులకు అవగాహన కల్పించిన జిల్లా పాలనాధికారి**



**నిజామాబాదు జూన్ 9 (మీడియా టుడే ప్రతినిధి):**
జిల్లాలోని అన్ని సహకార సంఘాల గోడౌన్లలో, సేల్ పాయింట్లలో యూరియా నిల్వలు అందుబాటులో ఉండేలా ప్రణాళికాబద్ధంగా పర్యవేక్షణ చేస్తున్నామని కలెక్టర్ ఇలా త్రిపాఠి వెల్లడించారు. వానాకాలం సీజన్ పంటల సాగుకు అవసరమైన మేరకు పూర్తి స్థాయిలో ఎరువుల నిల్వలు జిల్లాలో అందుబాటులో ఉన్నాయని, రైతులు ఆందోళనకు గురి కావద్దని సూచించారు. ఎడపల్లి మండలంలోని జానకంపేట్, ఎడపల్లి లో గల ఎరువుల గిడ్డంగులు, విక్రయ కేంద్రాలను కలెక్టర్ మంగళవారం తనిఖీ చేశారు. గోడౌన్లలో నిల్వ ఉన్న యూరియా, ఇతర ఎరువులను పరిశీలించి, స్టాక్ వివరాల రిజిస్టర్ లో పొందుపరచిన వాటికి అనుగుణంగా నిల్వలు అందుబాటులో ఉన్నాయా లేదా అని తనిఖీ చేశారు. ఇప్పటివరకు ఎన్ని ఎరువుల బస్తాలు వచ్చాయి, ఎన్ని పంపిణీ చేశారు, ఇంకనూ ఎంత పరిమాణంలో నిల్వలు రావాల్సి ఉంది తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. యూరియా బుకింగ్ యాప్ పనితీరును కలెక్టర్ స్వయంగా పరిశీలన జరిపి, యాప్ వల్ల సమకూరే ప్రయోజనాల గురించి రైతులకు వివరించారు. మన రాష్ట్రంలో అమలు అవుతున్న బుకింగ్ యాప్ విధానాన్ని ఇతర రాష్ట్రాలు కూడా ఎరువుల పంపిణీ కోసం అమలు చేస్తున్నాయని అన్నారు. ఈ యాప్ వల్ల ఎలాంటి నష్టం లేదని, గత రబీ సీజన్లో కూడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా అమలు చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఎరువులు పక్కదారి పట్టకుండా, పారదర్శకంగా, ప్రణాళికాబద్ధంగా యూరియా పంపిణీకి బుకింగ్ యాప్ దోహదపడు తుందని, దీని విషయంలో రైతులు అపోహలకు గురి కావద్దని సూచించారు. నానో యూరియా వాడకం వల్ల కలిగే లాభాలపై రైతులకు అవగాహన కల్పించారు. ప్రయోగాత్మకంగా కొంత పరిమాణంలో నానో యూరియాను వినియోగించి ఫలితాలను స్వయంగా పరిశీలించాలని రైతులకు హితవు పలికారు. అయితే రైతులను నానో యూరియా కొనాలని బలవంతం చేయవద్దని, వారు కోరిన ఎరువులు మాత్రమే అందించాలని, ఇతర ఉత్పత్తులు కొనుగోలు చేయాలని ఒత్తిడి చేస్తే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని, డీలర్ల లైసెన్సులు రద్దు చేసేందుకు కూడా వెనుకాడబోమని కలెక్టర్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.జిల్లా రైతుల అవసరాలకు సరిపడా ప్రస్తుతం 27 వేల మెట్రిక్ టన్నుల పైచిలుకు యూరియా ఎరువులు అందుబాటులో ఉన్నాయని, ఎక్కడ కూడా కొరత ఏర్పడకుండా రైతుల అవసరాలకు అనుగుణంగా అన్ని ప్రాంతాలకు నిల్వలను చేరవేస్తున్నామని తెలిపారు. పలు సొసైటీలు డిఫాల్ట్ లో ఉండగా, వాటి పరిధిలోని రైతులకు సైతం ఇబ్బందులు తలెత్తకూడదని, స్థానికంగానే వారికి ఎరువులు అందుబాటులో ఉంచాలనే ఉద్దేశ్యంతో డీ.సీ.ఎం.ఎస్ ద్వారా ఎరువుల పంపిణీ జరిపిస్తున్నామని అన్నారు. ఒకింత ముందుగానే పంటలు విత్తుకునే బోధన్, బాన్సువాడ నియోజకవర్గాల పరిధిలో ఇప్పటికే రైతులకు ఎరువుల పంపిణీ ప్రక్రియను ప్రారంభించడం జరిగిందని, తదుపరి నిజామాబాద్, ఆర్మూర్, బాల్కొండ నియోజకవర్గాలలో కూడా పక్కాగా పంపిణీ జరిగేలా చర్యలు తీసుకున్నామని, స్టాక్ పాయింట్లకు ఎరువుల నిల్వలు చేరవేశామని కలెక్టర్ వివరించారు. మోతాదుకు మించి ఎరువులు, క్రిమిసంహారక మందులు వినియోగించకుండా, వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తల సూచనలు పాటించాలని రైతులకు సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి వీరస్వామి, జిల్లా సహకార శాఖ అధికారి శ్రీనివాస్, తహసీల్దార్ దత్తాద్రి, జానకంపేట్ సర్పంచ్ అనురాధ, సొసైటీ చైర్మన్ నరేందర్, స్థానిక అధికారులు పాల్గొన్నారు.

# మణుగూరు-కూనవరం రహదారికి కొత్త రూపు

**శరవేగంగా విస్తరణ పనులు - దశాబ్దాల నిరీక్షణకు తెర.. ప్రజల కలను నిజం చేసిన ఎమ్మెల్యే పాయం.**



**మణుగూరు,జూన్ 09( మీడియా టుడే):**
ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రత్యేక చొరవతో మణుగూరు బస్ డిపో సమీపం నుంచి కూనవరం వరకు చేపట్టిన రహదారి విస్తరణ, ఆధునిక సెంట్రల్ లైటింగ్ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతూ అభివృద్ధిని కార్యరూపంలో చూపిస్తున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కృషి ఫలితంగా ఈ ప్రాంత ప్రజల దశాబ్దాల కల సాకారమవుతోందని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పిరినాకి నవీన్, సమితి సింగారం సర్పంచ్ కలబోయిన మాధవరావు పేర్కొన్నారు.రోడ్డు విస్తరణ, సెంట్రల్ లైటింగ్ పనులు కేవలం రహదారి నిర్మాణానికే పరిమితం కాకుండా భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని చేపడుతున్న సమగ్ర అభివృద్ధి కార్యక్రమాలని వారు తెలిపారు. ఈ పనులు పూర్తయితే పరిసర గ్రామాల ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి రావడంతో పాటు వ్యాపార, వాణిజ్య రంగాలకు కూడా కొత్త ఊపు లభిస్తుందని అన్నారు. గత అనేక సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ప్రధాన సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు గ్రామస్తులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు కొనసాగుతున్న అభివృద్ధి పనులను మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పిరినాకి నవీన్, జిల్లా ముఖ్య నాయకులు, సమితి సింగారం సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉపసర్పంచ్ గాండ్ల సురేష్, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనుల పురోగతిని సమీక్షిస్తూ నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకుండా ప్రజలకు దీర్ఘకాల ప్రయోజనం చేకూరే విధంగా అత్యుత్తమ ప్రమాణాలతో పనులు పూర్తి చేయాలని సూచించారు.గ్రామీణ ప్రాంతాలకు పట్టణ స్థాయి సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల మన్ననలు పొందుతున్నాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మాదాడి రాజేష్, రహీం పాషా, కోలపిన్ని మానస, కృష్ణవేణి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గణేష్ రెడ్డి, యాకుబ్ అలీ, కొమరం రామ్మూర్తి, సాంబశివరావు, కుమార్, చలపతిరావు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, స్థానికులు పాల్గొన్నారు.

# మహిళలకు ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

**సర్పంచ్ దున్నా శ్రీనివాస్**

**నడిగూడెం, జూన్ 09(మీడియా టుడే)-:**
తెలంగాణ రాష్ట్రంలో మహిళలు ఆర్థికంగా బలోపేతం చేసేందుకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని సర్పంచ్ దున్నా శ్రీనివాస్ అన్నారు.మంగళవారం నడిగూడెం మండల కేంద్రం నుండి హైదరాబాదు పరేడు గ్రౌండ్ లో జరిగే సీఎం సభకు మహిళా సమైక్య సభ్యులతో బయలు దేరుతున్న బస్సును ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళా సమాఖ్య సభ్యులకు రాష్ట్రంలో 533 బస్సులను పంపిణీ చేస్తుందని అన్నారు. మహిళా సంఘాలకు పెట్రోల్ బంకులను కేటాయించడం ద్వారా వారిని వ్యాపారంగలో రాణించాలని మహిళలను శక్తిమంతులుగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఒక మహిళగా నియోజకవర్గంలో మహిళల సమస్యల పట్ల వెంటనే స్పందిస్తూ వారి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ తీసుకుం టున్నారని తెలిపారు. సభకు తరలిన వారిలో ఏపీఎం దుర్గాప్రసాద్,సిసీ శ్రీనివాసరావు, వివోలు,మహిళా సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు..



# వలిగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా బత్తిని సహదేవ్ గౌడ్

**భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన : సహదేవ్ గౌడ్**



**మీడియా టుడే యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ జూన్ : 09**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా బత్తిని సహదేవ్ గౌడ్ ను నియామకం చేసిన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ప్రభుత్వ చీఫ్ విఫ్ అలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆదేశాలతో మండల పార్టీ అధ్యక్షునిగా నియమితులైన బత్తిని సహదేవ్ గౌడ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 25 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా కాంగ్రెస్ పార్టీపై మక్కువతో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కీ.శే. రమణారెడ్డి సర్పంచ్ గా ఉన్న సమయంలో ఉపసర్పంచ్ గా వలిగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి విధేయుడిగా మంచి నాయకునిగా మండలంలోని ప్రతి కాంగ్రెస్ పార్టీ నాయకుల్ని కార్యకర్తలని కలుపుకొని పోయే వ్యక్తిగా నాపై నమ్మకంతో వలిగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా నియామకం చేసిన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వలిగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా మండలంలోని సీనియర్ నాయకులను కార్యకర్తలను అందరినీ సహాయ సహకారంతో రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి తన వంతు బాధ్యతగా పనిచేస్తానని నాపైన నమ్మకంతో మండల పార్టీ అధ్యక్షులుగా నియామకం చేసినందులకుగాను కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ మీ అందరి సహాయ సహాకారంతో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తానని రాబోయే ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికలలో మండలంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు అధిక సంఖ్యలో గెలిపించి వలిగొండ మండలంలో కాంగ్రెస్ పార్టీకి ఉన్న ఆదరణను మండల ప్రజలలోకి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి తన వంతు బాధ్యతగా నాకు అప్పజెప్పిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పదవికి మంచి పేరు తెచ్చే విధంగా నాపై నమ్మకంతో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా నియామకం చేసిన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి విదేయునిగా ఉంటూ మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యూత్ నాయకులకు మైనార్టీ నాయకులకు కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపారు.

## నిల్వ నీటితో పొంచి ఉన్న ప్రమాదం



**రాయికల్-మీడియా టుడే-జూన్ 9:**
రాయికల్ పట్టణంలోని శివాలయం ప్రక్కన నీరు నిలిచి మురుగు ఏర్పడి ప్రమాదకరంగా మారింది....దేవాలయాలకు వచ్చే భక్తులు అనారోగ్యం బారిన పడే అవకాశం ఉంది. స్తంభానికి సపోర్ట్ గా ఉన్న ఎర్థింగ్ వైరు మురుగు నీటిలో ఉండటం వల్ల భక్తులు ప్రమాదాల ఏర్పడే అవకాశం ఉంది. దీనికి తోడు రోజుల తరబడి నీరు నిలిచి ఉండటం వల్ల శివాలయం, అయ్యప్ప దేవాలయాలకు వచ్చే భక్తులకు దుర్వసన వచ్చి ఇబ్బందులు పడుతున్నారు. ట్రాన్స్ కో...మున్సిపల్ అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలని భక్తులు కోరుతున్నారు.

## మండల పద్మశాలి ప్రతిభా పురస్కారాలు

**రాయికల్-మీడియా టుడే-జూన్ 9:**
రాయికల్ మండల వ్యాప్తంగా అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన పద్మశాలి విద్యార్థిని విద్యార్థులకు బుధవారం మార్కండేయ దేవాలయంలో ప్రతిభ పురస్కారాల కార్యక్రమం నిర్వహించనున్నట్లు పోపా అధ్యక్షులు దాసరి రామస్వామి తెలిపారు. 10వ తరగతిలో 500 పైగా మార్కులు సాధించిన విద్యార్థులకు, ఇంటర్ మొదటి సంవత్సరంలో 400 పైగా, రెండవ సంవత్సరంలో 900 పైగా మార్కులు సాధించినవారికి, గత సంవత్సరం మెడిసిన్ లో సీటు సాధించిన వారికి, ఈ సంవత్సరంలో ఇంజనీరింగ్ 10000 లోపు ర్యాంకు సాధించిన వారికి, 2005-06లో ప్రభుత్వ ఉద్యోగం సాధించిన వారికి ప్రతిభ పురస్కారాలు అందజేయనున్నట్లు తెలిపారు.

## ఆన్ లైన్ లో ప్రభుత్వ సేవల వినియోగానికి ప్రత్యేక యాప్

**రూరల్ అన్న క్యాంటీన్లనూ సమర్థవంతంగా నిర్వహించాలి**

**ప్రతిరోజూ తాగునీటి శాంపిళ్లు తీయాలి**

**ఆర్టీజీఎస్ సమీక్షలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు**



అమరావతి, జూన్ 09
మన మిత్ర ద్వారా ప్రభుత్వ సేవలన్నింటినీ ఆన్ లైన్ లో వినియోగించుకునేలా ఏర్పాట్లు చేశామని.. దీంతో పాటు ప్రత్యేకంగా ఓ యాప్ రూపొందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. మంగళవారం క్యాంప్ కార్యాలయంలో ఆర్టీజీఎస్, క్షేత్ర స్థాయిలో వివిధ శాఖల పనితీరుపై ముఖ్యమంత్రి సమీక్షించారు. ప్రజలకు అందించే ప్రభుత్వ సేవల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ..."ప్రభుత్వం అందించే అన్ని సేవలను ఆన్ లైన్ చేశాం. మన మిత్ర వాట్సాప్ ద్వారా ఆన్ లైన్లో ప్రభుత్వ సేవలను వినియోగించుకునేందుకు ప్రజల్లో అవగాహన పెంచాలి. ఇదే సందర్భంలో ఆన్ లైన్లో ప్రభుత్వ సేవలను వినియోగించుకునేలా యాప్ రూపొందించాలి. రాష్ట్రంలోని అన్న క్యాంటీన్లను పూర్తి స్థాయిలో సమర్థవంతంగా నిర్వహించాలి. అర్బన్ ప్రాంతాల్లో అన్న క్యాంటీన్ల సేవలను ఏ విధంగా అందిస్తున్నారో... రూరల్ ప్రాంతాల్లోని అన్న క్యాంటీన్లల్లోనూ అదే స్థాయిలో సేవలు అందించాలి. ప్రజలకు అందే తాగునీటి విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. తాగునీటి కాలుష్యం అనేది ఉండకూడదు. తాగునీటిలో ఎలాంటి మలినాలు కలవకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రతి రోజూ తాగునీటి శాంపిళ్లు తీయాలి. తాగునీటి సరఫరా విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం చూపొద్దు. పరిసరాల పరిశుభ్రత విషయంలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచాలి. ప్రజల్లో అవగాహన వస్తేనే క్లీన్ అండ్ గ్రీన్ తరహా కార్యక్రమాలను విజయవంతం చేయగలం. ప్రకృతి పట్ల, పరిసరాల శుభ్రత పట్ల ప్రజల్లో అవగాహన పెంచేలా వినూత్న కార్యక్రమాలు చేపట్టాలి. జలధార కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నాం. ఆ కార్యక్రమం ఫలితాలు కన్పించాలి. చెరువులను సిద్ధం చేసుకోవాలి. వర్షాకాలంలో చెరువులన్నీ నిండేలా చూడాలి. వర్షపు నీటిని ఒడిసి పట్టాలి. ప్రతి కుంటనూ, ప్రతి చెరువునూ ఆన్ లైన్లో పెట్టేలా చర్యలు తీసుకోవాలి. రాష్ట్రంలోని ప్రభుత్వ భూములకు రక్షణ కల్పించేలా ఎప్పటికప్పుడు వాటిని పర్యవేక్షించుకునేలా ఓ వ్యవస్థను ఏర్పాటు చేయాలి. దీని కోసం టెక్నాలజీని వినియోగించాలి. ఈ మేరకు అనంతపురం జిల్లాలో అమలు చేస్తున్న పైలెట్ ప్రాజెక్టును పరిశీలించాలి. గంజాయిని అరికట్టేందుకు మూలాల్లోకి వెళ్లాలి. గంజాయి సాగు, రవాణ, అమ్మకం, వినియోగం అనేది ఎక్కడా కన్పించకూడదు. మహిళలపై నేరాలను అరికట్టేలా చర్యలు తీసుకోవాలి... వివిధ నేరాలకు పాల్పడితే ఎలాంటి శిక్షలు పడతాయి... శిక్షలు పడిన వారికి సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు ప్రచారం చేయాలి. మహిళలపై నేరాలు చేయాలంటే భయపడేలా ప్రచారం చేపట్టాలి. ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగాలి. పరిపాలనలో నూతన విధానాల అమలుపై కేంద్రం ఆసక్తి చూపిస్తోంది. సుపరిపాలన లో భాగంగా రాష్ట్రంలో కొత్త విధానాలను ప్రవేశపెట్టాం. అధికారులు, ఉద్యోగులకు పనితీరును మెరుగు పరిచేలా ఓరియేంటేషన్ ఇస్తున్నాం. టెక్నాలజీని వినియోగించుకుని పరిపాలనలో కొత్త పద్ధతులను అమలు చేస్తున్నాం. టెక్నాలజీ డ్రివెన్ నిర్ణయాలు తీసుకుంటున్నాం. ఆర్టీజీఎస్, అవేర్ వంటి వ్యవస్థలతో పరిపాలనలో కొత్త విధానాలను ఎస్టాబ్లిష్ చేస్తున్నాం. కేంద్రం ఈ తరహా పద్ధతులను అమలు చేసేందుకు ఆసక్తిగా ఉంది. వీటిని ఢిల్లీలో జరగబోయే నీతి ఆయోగ్ సమావేశంలో ప్రజెంట్ చేద్దాం." అని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ సమీక్షలో మంత్రి కొలుసు పార్థసారథి, సీఎస్ సాయి ప్రసాద్ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ప్రీ ప్రైమరీ స్కూల్ ఉద్యోగాలకు మొత్తం దరఖాస్తులు 246

**దరఖాస్తుల పరిశీలన అనంతరం నియామకాలు**

**మండల విద్యాశాఖ అధికారి బి చలపతిరావు**

**నేలకొండపల్లి జూన్9 మీడియా టుడే**
ప్రభుత్వం నేలకొండపల్లి మండలానికి నూతనంగా మంజూరు చేసిన 5 ప్రీ ప్రైమరీ పాఠశాలలలో ఇన్స్టక్టర్, ఆయా ఉద్యోగాల నియామకానికి మండల వ్యాప్తంగా అర్హులైన అభ్యర్థుల నుండి మొత్తం 246 దరఖాస్తులు స్వీకరించినట్లు మండల విద్యాశాఖ అధికారి బి చలపతిరావు తెలిపారు. మంగళవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. రాయగూడెం ప్రీ ప్రైమరీ పాఠశాలలో ఇన్స్టక్టర్ ఉద్యోగానికి 19 దరఖాస్తులు, ఆయా పోస్టుకు 12 మంది అభ్యర్థులు, చెరువుమాదారంలో ఇన్స్ట్రక్టర్కు 28, ఆయాకు 11, పైనంపల్లిలో ఇన్స్టక్చర్కు 22, ఆయాకు 10, సింగారెడ్డిపాలెంలో ఇన్స్టక్చర్కు 64, ఆయాకు 27, భైరవునిపల్లిలో ఇన్స్ట్రక్టర్కు 15, ఆయాకు 5, నాచేపల్లిలో ఇన్స్టక్టర్ కు 19, ఆయాకు 14 దరఖాస్తులు వచ్చాయన్నారు. ప్రీ ప్రైమరీ పాఠశాలలలో ఇన్స్టక్టర్, ఆయాల నియామకానికి ఈనెల ఆరవ తేదీన తాత్కాలిక ప్రాతిపదికన ఎంపిక చేసేందుకు ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు. అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించేందుకు 8, 9 తేదీలను కేటాయించగా మండల వ్యాప్తంగా మంజూరైన రాయిగూడెం, చెరువుమాదారం, పైనంపల్లి భైరవునిపల్లి నాచేపల్లి సింగారెడ్డి పాలెం పాఠశాలలకు ఇన్స్ట్రక్టర్ ఉద్యోగాలకు 167 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, ఆయా పోస్టులకు 79 మంది అభ్యర్థుల నుండి దరఖాస్తులు వచ్చినట్లు చెప్పారు. ఈనెల 10న మండల ఎంపిక కమిటీ ఎంపీడీవో, తహసిల్దార్, ఎంఈఓ ఆధ్వర్యంలో దరఖాస్తుల పరిశీలన ఉంటుందన్నారు. 11వ తేదీన ఆర్డిఓ లేదా సబ్ కలెక్టర్ ఎంపిక కమిటీ ద్వారా దరఖాస్తుల పరిశీలన అనంతరం అదే రోజు ఎంపిక జాబితాను జిల్లా విద్యాశాఖ అధికారి సమగ్ర శిక్ష ఖమ్మం వారికి అందజేస్తారన్నారు. ఈ నియామకాలు పూర్తిగా తాత్కాలిక ప్రాతిపదిక మాత్రమే నిర్వహించబడతాయని తెలిపారు.

## ఆర్టీసీ కార్మిక వర్గాన్ని ఐక్యంగా నిలపడం కోసం నిరంతర కృషి చేస్తాం

-ఆర్టీసీని ప్రభుత్వంలో విలీన ప్రక్రియ ప్రారంభించాలి
-విలీనం కంటే ముందే పరిష్కరించాల్సిన సమస్యలను వెంటనే పరిష్కరించాలి
-ఆర్టీసీ రెగ్యులేషన్స్ సమూలంగా ఎత్తివేయాలి
-ఉద్యోగులకు సంపూర్ణ ఉద్యోగ భద్రత కల్పించాలి
-అలవెన్స్ ల పెంపుదల సర్కులర్ ను వెంటనే విడుదల చేయాలి
-ఖమ్మంలో జరగనున్న రాష్ట్ర స్థాయి మహిళా సదస్సు, మెకానికల్ సదస్సు,వరంగల్ లో జరగనున్న డ్రైవర్ల రాష్ట్ర సదస్సులను జయప్రదం చేయండి
-ఎస్ డబ్ల్యూ ఎఫ్ ఖమ్మం జనరల్ బాడీ లో వీరాంజనేయులు,విఎస్ రావుల పిలుపు






**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
ఆర్టీసీ కార్మిక వర్గాన్ని ఐక్యంగా నిలపడం కోసం నిరంతరం కృషి చేస్తామని,ఆర్టీసీ ఉద్యోగులకు నష్టం కలిగించే విధానాలను ఎస్ డబ్ల్యూ ఎఫ్ ఎట్టి పరిస్థితుల్లోనూ సమర్థించబోదని స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్(సిఐటియు అనుబంధం) రాష్ట్ర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు వీరాంజనేయులు,విఎస్ రావు లు ప్రకటించారు. మంగళవారం ఉదయం ఖమ్మంలోని మంచికంటి హాల్ లో గుండు మాధవరావు అధ్యక్షతన ఏర్పాటైన స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఖమ్మం రీజియన్ విస్తృతస్థాయి సమావేశంలో వీరాంజనేయులు,వజ్రాల శ్రీనివాసరావు లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఖమ్మం డిపో కార్యదర్శి గుగ్గిళ్ల రోశయ్య స్వాగత వచనాలు పలుకగా రీజియన్ సహాయ కార్యదర్శి కుడుదుల వెంకన్న సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు.హాజరైన ప్రతినిధులందరూ మౌనం పాటించి నివాళులర్పించారు. వీరాంజనేయులు, విఎస్ రావు లు ప్రసంగిస్తూ,ఆర్టీసీ ని ప్రభుత్వంలో విలీనం చేసే అంశం పట్ల కార్మిక సంఘాల వైఖరులను గమనించాలన్నారు. 2013 వేతన సవరణ తర్వాత ఆర్టీసీ ఉద్యోగుల అలవెన్సుల పెంపుదల జరగలేదని,మూడు రోజుల సమ్మె తర్వాత యాజమాన్యంతో జరిగిన చర్చల్లో 80 శాతం అలవెన్సుల పెంపుదలకు అంగీకరించిన యజమాన్యం అందుకు సంబంధించిన సర్క్యులర్ వెంటనే విడుదల చేసి కార్మికులకు నష్టం జరగకుండా చూడాలన్నారు.ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జీతాలు సాధించకుండా,ఆర్టీసీలో రెగ్యులేషన్స్ లో లేనటువంటి డిపోస్ఫేర్ విధానాన్ని ఎత్తివేయాలని కోరకుండా ఆర్టీసీ కార్మిక సంఘాలు కార్మికుల్ని మభ్య పెట్టడం సరికాదన్నారు.ఆర్టీసీ కార్మిక సంఘాలకు చిత్తశుద్ధి ఉంటే ఇన్ని సంవత్సరాల కాలంలో ఉద్యోగ భద్రత ఎందుకు సాధించలేకపోయారో ఉద్యోగులు గమనించాలన్నారు.ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే కంటే ముందే పరిష్కరించాల్సిన అంశాలను వెంటనే పరిష్కరించాలని,సిసిఎస్,ప్రావిడెంట్ ఫండ్ సంస్థలకు ఆర్టీసీ యాజమాన్యం చెల్లించాల్సిన డబ్బులను వెంటనే చెల్లించాలని,ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులు మానసిక క్షోభకు గురవుతున్నారని వారి డబ్బులు వారు తీసుకునే అవకాశం లేనందున వెంటనే విశ్రాంత ఉద్యోగుల బకాయిలను చెల్లించాలని,వేతన సవరణ అరియర్స్ ను ఆర్టీసీ ఉద్యోగులందరికీ వెంటనే చెల్లించాలని వారు ఆర్టీసీ యాజమాన్యానికి విజ్ఞప్తి చేశారు. జూన్ 15న మెకానిక్ ల సదస్సు,జూన్ 18న మహిళా సదస్సులను జయప్రదం చేయండి కేటగిరీల వారీగా ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను సేకరించేందుకుగాను జూన్ 15న ఖమ్మంలో జరగనున్న రాష్ట్ర మెకానికల్ సదస్సు,జూన్ 18న ఖమ్మంలో జరగనున్న రాష్ట్ర మహిళా సదస్సులను మరియు జూన్ 22న వరంగల్లు లో జరగనున్న రాష్ట్రస్థాయి డ్రైవర్ల సదస్సులను యూనియన్ల కు అతీతంగా ఆర్టీసీ కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి గడ్డం లింగమూర్తి పిలుపునిచ్చారు.రీజియన్ లోని మణుగూరు, కొత్తగూడెం,ఖమ్మం డిపోలలో ఎంప్లాయిస్ యూనియన్,తెలంగాణ మజ్దూర్ యూనియన్ ల నుండి ఎస్ డబ్ల్యూ ఎఫ్ విధానాల పట్ల ఆకర్షితులై యూనియన్ లో చేరిన వారికి సమావేశం హర్షధ్వనాలతో స్వాగతం పలికింది రీజియన్లో ని పని పరిస్థితులపై రీజియన్ కార్యదర్శి పిట్టల సుధాకర్ నివేదిక ప్రవేశపెట్టగా కొత్తగూడెం డిపో నుండి బత్తుల నాగేశ్వరరావు, భద్రాచలం డిపో నుండి భూక్య బాలకృష్ణ,సత్తుపల్లి డిపో నుండి చింతలచెరువు వెంకట కృష్ణారెడ్డి,మధిర డిపో నుండి కుడుదుల వెంకన్న,ఖమ్మం డిపో నుండి గుగ్గిళ్ల రోశయ్య,ఇల్లందు డిపో నుండి జిల్లేపల్లి ఉపేంద్రా చారి,మణుగూరు డిపో నుండి తాటి సుధాకర్,కెవి రామారావు చర్చలలో పాల్గొన్నారు. ఖమ్మం రీజియన్ అధ్యక్ష,కార్యదర్శులు గుండు మాధవరావు,పిట్టల సుధాకర్ లు మాట్లాడుతూ రీజియన్ వ్యాప్తంగా ఉన్న స్థానిక కార్మిక సమస్యలు పరిష్కరించాలని రీజనల్ మేనేజర్ కు సమస్యలతో కూడిన మెమోరాండం అందించామని,సమస్యల పట్ల రీజినల్ మేనేజర్ సానుకూలంగా స్పందించారని వెంటనే సమస్యలను పరిష్కరించాలని వారు రీజినల్ మేనేజర్ ను కోరారు.రీజనల్ జనరల్ బాడీ జయప్రదం కై కృషి చేసిన అన్ని కమిటీలకు అభినందనలు తెలిపారు.జనరల్ బాడీ స్ఫూర్తితో యూనియన్ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని,రాష్ట్ర కమిటీ కర్తవ్యాలను జయప్రదం చేయాలని కోరారు.

**ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ గా సెలెక్ట్ అయిన రోశయ్యకు చిరు సత్కారం**
ఖమ్మం డిపోలో కండక్టర్ గా పనిచేస్తూ, యూనియన్ డిపో కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తూ డిపార్ట్ మెంటల్ టెస్ట్ రాసి ఆర్టీసీలో డిప్యూటీ సూపరింటెండెంట్ (ట్రాఫిక్) గా నియామకం పొందిన గుగ్గిళ్ల రోశయ్యకు రీజియన్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. రీజయన్ కమిటీ కోశాధికారి పగిళ్లపల్లి నరసింహారావు వందన సమర్పణ తో ముగిసిన ఈ కార్యక్రమంలో సిఐటియు ఖమ్మం జిల్లా అధ్యక్షులు కళ్యాణం వెంకటేశ్వరరావు,స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఉప ప్రధాన కార్యదర్శి గడ్డం లింగమూర్తి, రాష్ట్ర ఉపాధ్యక్షులు బాణాల రాంబాబు,ప్రచార కార్యదర్శి పోరెడ్డి రవీందర్ రెడ్డి,రాష్ట్ర కార్యదర్శి జే. పద్మావతి,ఖమ్మం రీజియన్ ప్రచార కార్యదర్శి తోకల బాబు,నాయకులు హెచ్చు బసవయ్య,రీజియన్ మహిళా కన్వీనర్ డి.సరిత,నాయకులు కురవటి ప్రతాప్,యాసా నాగేశ్వరరావు,వి.రమేష్,మద్దెల బాబు, చెరుకూరి రామకృష్ణ(ఆర్కే నాయుడు)మల్లికాంబ, పద్మ,విజయలక్ష్మి, కళ్యాణి,శాంత కుమారి,రూపవతి,సోడే లక్ష్మి,జీ.బాబు,ఆర్ఇవి కుమార్,బిఏఎన్ స్వామి,గుర్రం రామారావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఢిల్లీకి ముఖ్యమంత్రి చంద్రబాబు

**10,11 తేదీల్లో ఢిల్లీలోనే ఉండనున్న ముఖ్యమంత్రి**

**ఎన్డీఎ, నీతి ఆయోగ్ సమావేశాల్లో పాల్గొననున్న సీఎం**

**అమరావతి, జూన్ 9**
ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు రెండు రోజుల పర్యటనకు ఢిల్లీ వెళుతున్నారు. జూన్ 10, 11వ తేదీల్లో సీఎం ఢిల్లీలో ఉండనున్నారు. 10వ తేదీ బుధవారం ఉదయం 11.30 గంటలకు గన్నవరం ఎయిర్పోర్ట్ నుంచి ఢిల్లీ బయలుదేరి వెళతారు. ఢిల్లీలోని భారత్ మండపంలో జరిగే ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల సమావేశానికి సీఎం చంద్రబాబు హాజరవుతారు. మధ్యాహ్నం 3.00 గంటల నుంచి రాత్రి 9.00 గంటల వరకు జరిగే ఈ సమావేశంలో సీఎం చంద్రబాబు పాల్గొంటారు. 11వ తేదీ గురువారం రాష్ట్రపతి భవన్‌లో నిర్వహించే నీతి ఆయోగ్ 11వ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశంలో ముఖ్యమంత్రి పాల్గొంటారు. ఉదయం 9.15 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు సీఎం కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం ఢిల్లీ నుంచి బయలుదేరి రాత్రి 9.00 గంటలకు అమరావతి చేరుకుంటారు.